ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 176 పేజీలు: 12 వెల: 6.50

ఎమ్మెస్పీని చట్టబద్ధం చేయాలి: రైతుల డిమాండ్ 9లో

కమలాహ్యారిస్‌కు పెరుగుతున్న మద్దతు


## ఎక్సైజ్‌లో భారీ అక్రమాలు
## రూ. 18 వేల కోట్ల నష్టం



### తప్పుచేసిన వారిని వదలం: డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ, జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఎక్సైజ్‌శాఖలో గుర్తింపులోకి రాని అక్రమాలు ఎక్కువగానే జరిగాయని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. సిఎం చంద్రబాబు విడుదల చేసిన శ్వేత పత్రంపై అసెంబ్లీలో మాట్లాడుతూ సిఎం తెలిపినట్లు రాష్ట్ర ఖజానాకు ఎక్సైజ్ శాఖ వల్ల రూ.18వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు.మద్యం కుంభకోణం కారకాలను కచ్చితంగా శిక్షించాలన్నారు.
తప్పుచేసిన వారిని వదిలేస్తే ప్రజాప్రతినిధులకు మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదన్నారు.అమరావతికి రూ.15వేల కోట్లు కేంద్రం కేటాయిస్తే ఎంతో సంబరపడ్డామన్నారు. అదే ఎక్సైజ్‌శాఖ నుంచి ఖజానాకు రావాల్సిన రూ.18వేల కోట్లు వచ్చుంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది.రూ.20వేలు లంచం తీసుకున్న ఓ సాధారణ ఉద్యోగిని శిక్షించగలుగుతున్నామన్నారు. ఇంత భారీ మొత్తంలో దోపిడికి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదన్నారు.రాజకీయ నేతలు తప్పుచేస్తే శిక్షలు ఉండవా? అనే ఆలోచన సామాన్యుడికి కలుగకుండా చేయాలన్నారు.మద్యం వ్యసనం తగ్గించేలా డీ- అడిక్షన్ సెంటర్లుకు బడ్జెట్ కేటాయించాలన్నారు.
ఎక్సైజ్‌పై శ్వేత పత్రంపై సభలో ఉండి ఎంఎల్‌ఎ రఘురామకృష్ణ రాజు, ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్,ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి,ఎమ్మెల్యే కూన రవికుమార్, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుల మాట్లా డుతూ గత ప్రభుత్వం అమ్మిన లిక్కరుతాగి ఎందరో మరణించారని, కొందరికి కిడ్నీలు దెబ్బతిన్నాయని,ఇందుకు బాధ్యులపైన చర్యలు కఠినంగా ఉండాలన్నారు.

## 'లిక్కర్ అరాచకం'పై సిఐడి
# విచారణ జరిపిస్తా



- గత ప్రభుత్వ మద్యం పాలసీలో ఎన్నో అక్రమాలు
- శ్వేతపత్రం విడుదల చేసిన సిఎం చంద్రబాబు
- అక్రమ అమ్మకాలద్వారా రూ. 3వేల కోట్లు పైగా నష్టం
- దీనిపై అవసరమైతే ఇడికికూడా సిఫారసు చేస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో గత ప్రభుత్వ అరాచక, దోపిడి విధానాలకు పరాకాష్ట ఆనాటి మద్యం పాలసీ అని సిఎం చంద్రబాబు నాయుడు ఆరోపించారు.శుక్రవారం మధ్యాహ్నం తరువాత ఎక్సైజ్‌శాఖపై సిఎం చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చేసారు.ఆయా అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్దున్నవాడేవ్వడు గత ప్రభుత్వం మాదిరిగా మద్యం పాలసీని అమలు చేయరన్నారు. ఎంతగా మద్యం మాటున గత ప్రభుత్వం దోచుకుందో,ఎందరి ప్రాణాలను చవకబారు బ్రాండులతో తీసిందో అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో జరిగిన మద్యం అక్రమాలపై సిఐడితో విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.ఈ అంశంలో లోతైన విచారణ తరువాత అవసరమైతే ఇడికి సిఫార్సు చేస్తామని స్పష్టం చేసారు.
నేరస్తులు రాజకీయాల్లో ఉంటే జరిగే అనర్థం ఎక్కువన్నారు. రాజకీయాలే నేరాలమయంగా మారుతాయన్నారు. నేరస్తుడే రాజకీయనేత, సిఎంగా ఉంటే ఎంతటి ప్రమాదకర పరిస్థితులుంటాయో గత అయిదేళ్లలో స్వయంగా చూసామన్నారు, గత ప్రభుత్వ దుర్మార్గపు విధానాలపై మేము మొత్తం ఏడు శ్వేత పత్రాలు విడుదల చేయాలనుకున్నామని పునరుద్ఘాటించారు,వీటిలో ఇప్పటికి నాలుగు విడుదల చేసామన్నారు.నేడు అసెంబ్లీలో విడుదల చేస్తున్న మద్యంపై శ్వేత పత్రంలో అన్ని నిజాలను పొందుపరిచామన్నారు. మద్యపాన నిషేదం,లిక్కర్ ఔట్‌లెట్స్ తగ్గింపు అని చెప్పి అన్నింటిని మరిచారన్నారు. ప్రజలకు హామీ ఇచ్చామంటే అమలు చేసేదిగా ఉండాలన్నారు. మద్యం ధరలు పెంచుకుంటూ పోతే తాగేవాళ్లు తగ్గుతారని చెప్పారన్నారు.పొరుగు రాష్ట్రాలతో పోల్చిస్తే ధరలు విపరీతంగా పెంచారన్నారు.అయినప్పటికి మద్యం వినియోగం అమాంతం పెరిగిపోయిందన్నారు. ఎందుకు ఎపిలో భారీ ధరలు పెంచినా,వినియోగం పెరిగినా మద్యంపై ఆదాయం తగ్గిందో అర్థం చేసుకోవాలన్నారు.ఎందుకని ఆలోచిస్తే పెరిగిన ఆదాయం వైకాంగ్రెస్‌పార్టీనేతల జేబుల్లోకి వెళ్లిందన్నారు. దేశంలో ఎక్కడైనా దొరికే లిక్కరు ఎపిలో లభ్యం కాలేదు.అయిదు టాప్ బ్రాండ్లు తరిమేసారు.చెల్లింపులో ఆలస్యం చేయడం,ఆర్డర్‌లు ఇవ్వకపోవడం వంటి చర్యలతో ఆ కంపెనీలను వేదించుకు తిన్నారు.లోకల్ బ్రాండ్లు తీసుకుని వచ్చి షాపుల్లో విక్రయించారు. ఏవీ అమ్మితే అవే తాగి పరిస్థితికి మద్యం తాగేవారిని తీసుకుని వచ్చారు.
మద్యం అనేది ఒక వ్యసనం,పేదవాడు శారీరకంగా కష్టపడి బాధలు మర్చిపోయేందుకు తాగుతారు. వారి అలవాటును బలహీనంగా మార్చి జగన్ దోచుకున్నాడన్నారు.ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో డబ్బును తీసుకొచ్చి ఎక్సైజ్ శాఖలో పెట్టుబడి పెట్టించారు. దాంతో ఆయా శాఖలను >>2

## మత్స్యకారుల కోసం జీవో 217 రద్దు
### -మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, జులై 24, ప్రభాత వార్త ప్రతినిధి:** మత్స్యకారులకు ఉరి తాడులా మారిన జీవో 217 ను రద్దు చేస్తున్న నిర్ణయం తీసుకున్నట్లు అసెంబ్లీలో ప్రకటించిన రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో భాగంగా శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వర రావు అడిగిన ప్రశ్నలకు మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధాన మిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కుల వృత్తులపై ఆధార పడి జీవిస్తున్న అనేక మందిలో మత్స్యకారులు ప్రధానమని, అటువంటి మత్స్యకారులను గత వైఎస్సార్సీ ప్రభుత్వం దుర్మార్గపు నిర్ణయాలతో ఇబ్బందులు పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల మెడకు ఉరి తాడు వేసిన జగన్ రెడ్డి తెచ్చిన జీవో 217ని రద్దుచేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. శాసన సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ గత ప్రభుత్వంలో మత్స్యకారులను ఏ విధంగా ఇబ్బందులు పెట్టారో వివరించి మంత్రి అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేసారు.

## ఎపి రైల్వేలకు
# రూ. 9151 కోట్లు

### రాష్ట్రంలో 100 శాతం విద్యుదీకరణ పూర్తి: రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**గుంతకల్లు రైల్వే, జులై 24 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి కోసం 2024-25 వార్షిక బడ్జెట్‌లో గరిష్ట స్థాయిలో రూ.9,151 కోట్ల రూపాయలను కేటాయించినట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. స్థానిక డిఆర్‌ఎం కార్యాలయంలోని మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన వర్చువల్ మీడియా సమావేశంలో న్యూ ఢిల్లీ నుంచి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, సికింద్రాబాద్ నుంచి జీఎం అరుణ్ కుమార్ జైన్‌లతోపాటు డిఆర్‌ఎం విజయకుమార్, అదనపు డిఆర్‌ఎం సుధాకర్, సీనియర్ డిసిఎం మనోజ్‌లు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యు దీకరణ పనులు వందశాతం పూర్తి అయ్యాయన్నారు.రాష్ట్రంలో నూతన రైలు మార్గాల నిర్మాణానికి రూ.73,743 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. భద్రతా చర్యలలోభాగంగా 743ఆర్‌ఓబి, ఆర్‌యుబి వంతెనలను పూర్తి చేశామన్నారు. అమృత్ భారత్ స్టేషన్‌లో భాగంగా.. ఆంధ్రప్రదేశ్‌లో ఆదోని, అనకాపల్లి, అనంతపురం, అనపర్తి, అరకు, బాపట్ల, భీమవరం, బొబ్బిలి, చీపురుపల్లి, చీరాల, చిత్తూరు, కడప, కంభం, ధర్మవరం, డోన్, దొనకొండ, దువ్వాడ, యలమంచిలి, ఏలూరు, గిద్దలూరు,



గుత్తి, గుడివాడ,గూడూరు, గుణదల, గుంటూరు, హిందూపురం, ఇచ్ఛాపురం, కదిరి, కాకినాడ, కొత్తవలస, కుప్పం, కర్నూలు, మాచెర్ల, మచిలీపట్నం, మదనపల్లె, మంగళగిరి, మంత్రాలయం, మార్కాపురం,నడికూడి, నంద్యాల,నర్సాపూర్, నరసారావుపేట, నౌసాడా, నెల్లూరు, నిడదవోలు, ఒంగోలు, పాకాల,పలస, పార్వతీపురం, పిడుగురాళ్ల, పీలేరు, రాజమండ్రి, రాజంపేట, రాయనపాడు, రేణిగుంట, రేపల్లె సామర్లకోట, సత్తెనపల్లి, సత్యసాయి ప్రశాంతి నిలయం, సింహాచలం, సింగరాయకొండ, శ్రీకాళహస్తి, శ్రీకాకుళం, సుల్లూరు పేట, తాడేపల్లిగూడం, తాడిపత్రి,తెనాలి,తిరుపతి, తుని, విజయవాడ, వినుకొండ, విశాఖపట్నం, విజయనగరం రైల్వే స్టేషన్‌లను అత్యాధునిక సదుపాయాలతో పునర్ నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు.

## జగన్ చరిత్ర ప్రజలకు తెలుసు
### -హోంమంత్రి అనిత



**విజయవాడ,జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** అరాచక పాలనతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన మాజీ సిఎం జగన్ తమ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఆయన చరిత్ర జనం మరిచిపోలేదన్నారు. అందుకే అధికారం నుంచి దించేసారన్నారు.ఢిల్లీలో మాజీ సిఎం వైఎస్ జగన్ ధర్నాపై ఆమె స్పందించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర అనిత మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు సిద్ధాంతాలు ఉంటాయన్నారు. ఎటువంటి సిద్ధాంతాలు వైఎస్సార్సీకి లేవన్నారు. వైఎస్సార్సీ అబద్ధపు, ప్రచారాలు నంగనాచి కబుర్లు చెప్పడమే వచ్చునన్నారు.అదే తమ సిద్ధాంతమని ఆ పార్టీ భావనన్నారు. వై నాట్ 175 అని కబుర్లు చెప్పి 11 సీట్లకు పరిమితమైంది వైఎస్సార్సీ అని ఆరోపించారు. రాష్ట్రంలో మొహం చెల్లడం లేదు. ప్రతిపక్షాలకు గౌరవం ఇవ్వకుండా మిడిసి పడ్డారు. రాజకీయాలకు సంబంధం లేని వినుకొండ హత్యను రాజకీయం చేస్తున్నారు. ఢిల్లీలో >>2



బుధవారం ఢిల్లీలో జగన్ ధర్నాకు మద్దతు ప్రకటిస్తూ ప్రసంగిస్తున్న అఖిలేష్ యాదవ్

### రాష్ట్రంలో హింసాత్మక పరిస్థితిపై
## ఢిల్లీలో జగన్ ధర్నా
### కేంద్రం విచారణ జరిపించాలని డిమాండ్
#### మద్దతు పలికిన అఖిలేష్ యాదవ్, శివసేన, అన్నా డిఎంకె పార్టీలు

**విజయవాడ.మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రపదేశ్‌లో దాడులు,హింసాత్మక ఘటనలపై ఢిలీలో జంతర్‌మంతర్ దగ్గర ఎపి మాజీ సిఎం జగన్, ఆయన పార్టీ ఎంఎల్‌ఎలు,ఎంఎల్‌సిలు, ఎంపిలు,మాజీ మంత్రులు,మాజీ ప్రజాప్రతినిధులు, ధర్నా చేపట్టారు.ఈ ధర్నాకు సమాజ్‌వాదిపార్టీ,. శివసేన, ఎఐడిఎంకే పార్టీల ఎంపీలు మద్దతును ఇచ్చారు. వైఎస్సార్సీ నేతలు,కార్యకర్తలపై దాడులు, పలువురి హత్యచేసిన అంశాలు,వేధింపులపై కేంద్ర హోంశాఖ ప్రత్యేక బృందం పర్యటించి విచారణ చేయాలని ఈసందర్భంగా జగన్ డిమాండ్ చేసారు. వైఎస్సార్సీ ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లపై >>2



బుధవారం కఠ్మాండు విమానాశ్రయంలో కూలిపోయిన విమానం దృశ్యం


## టేకాఫ్ అవుతుండగా కూలిన విమానం
### 18 మంది దుర్మరణం, పైలట్‌కు తీవ్ర గాయాలు
#### నేపాల్ ఎయిర్‌పోర్టులో ఘటన

**కఠ్మాండు, జులై24:** నేపాల్‌లో ఓ విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో నేపాల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది.శౌర్య ఎయిర్‌లైన్స్ కుచెందిన విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో ప్రమాద వశాత్తు కూలిపోయింది. రాజధాని నగరం కఠ్మాండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. కఠ్మాండు నుంచి బల్దేరిన బోంబార్డియార్ సిఆర్ జే 200 విమానం టేకాఫ్ అయిన క్షణాల్లోనే కూలిపోయింది. దీంతో మంటలు చెలరేగి విమానం దగ్ధమైంది. ప్రమాద సమయంలో విమానం సిబ్బందితో సహా 19 మంది ఉన్నారు. ఈ ఘటనలో 18 మంది మృతి చెందగా పైలట్ తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే సహాయక సిబ్బంది రంగంలోకి దిగారు. గాయపడిన పైలట్‌ను విమానంనుంచి బయటకి తీసి ఆసుపత్రికి తరలించారు. రన్‌వే నుంచి విమానం కూలుతున్న దృశ్యాలు ప్రస్తుతం సామజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.హిమాలయ పర్వతాల మధ్య ప్రకృతి అందాల్లో ఉండే నేపాల్‌లో తరచూ విమాన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా కఠ్మాండులోని త్రిభువన్ >>2

## లాండ్ టైట్లింగ్ చట్టం రద్దు,
# ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ
### బిల్లులు ఆమోదించిన అసెంబ్లీ

**విజయవాడ, జులై24,ప్రభాతవార్తప్రతినిధి:** లాండ్‌టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం ద్వారా పౌరుల ఆస్తిమొత్తం దోచుకునే ప్రయత్నాన్ని అడ్డుకున్నామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.శాసన సభలో లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ లాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ బిల్లులను ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించింది. లాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్, హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు బిల్లుపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చర్చను ప్రారంభించారు. గత ప్రభుత్వ విధానాలపై విమర్శలు గుప్పించారు.గోర్లంట్ల బుచ్చయ్య చౌదరి,ప్రశాంతిరెడ్డి,ఏలూరి సాంబశివరావు,గద్దెరామ్మోహనరావు తదితర శాసన సభ్యులు మాట్లాడిన అనంతరం రెండు బిల్లులు సభ ఆమోదం పొందినట్లు స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రకటించారు.అంతకు ముందు సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు కోసం రెవెన్యూ మంత్రి బిల్లు ప్రవేశపెట్టారు. ఈ చట్టాన్ని చూస్తే చాలా భయంకరమైన చట్టం. ఏమాత్రంకూడా ఆలోచించకుండా ఈ చట్టాన్ని తీసుకురావడం >>2

## సామాన్యులకూ 'సంతోష దర్శనం'!
### మెరుగైన సౌకర్యాలతో తిరుమలలో ప్రత్యేక ఏర్పాట్లు
### ఆఫ్‌లైన్‌లో మరింతగా ఉచిత దర్శనం టోకెన్లు
### సమస్యను పరిష్కరించే ప్రక్షాళనలో ఇఓ శ్యామలరావు



**పి.పద్మనాభమ్ / తిరుమల**

"ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణా గోవిందా...గోవింద" అంటూ ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఇష్టదైవం వడ్డీకాసులవాని క్షణకాలదర్శనం కోసం తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులు మరింత సంతోషంగా స్వామివారిని చూసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం అడుగులు వేస్తోంది. ఆ దిశగా టిటిడి ఇఒ. జె.శ్యామలరావు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతిరోజూ ఆఫ్‌లైన్‌లో జారీచేస్తున్న ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లను మరిన్ని జారీచేసేలా టిటిడి కసరత్తు మొదలైంది. ప్రస్తుతం వారంలో ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు 1.05లక్షలు జారీ చేస్తుండగా,ఈ సంఖ్యను పెంచి 1.47లక్షల టోకెన్లు జారీ చేస్తున్నారు. రానున్న రోజుల్లో అవసరమైతే ఈ టైమ్‌స్లాట్ టోకెన్లు పెంచేందుకు యోచిస్తున్నారు. కాలినడకన తిరుమలకు చేరుకునే వారికి దివ్యదర్శనం టోకెన్లు రోజుకు 15వేల వరకుజారీ అవుతున్నాయి. సామాన్యభక్తులకు మెరుగైన సౌకర్యాలు, సంతోషకర దర్శనం చేయించడంలో ఇఒగా నెలరోజుల అనుభవంతో శ్యామలరావు >>2

## మరో 5 రోజులు భారీ వర్షాలు

**న్యూఢిల్లీ,జులై 24:** తూర్పుమధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో అల్పపీడన ప్రాంతం పెరుగుతుండటంతో వాతావరణంలో శరవేగంగా మార్పులు నెలకొంటున్నాయి. దక్షిణ గుజరాత్; కేరళ కోస్తా ప్రాంతాల్లో కూడా వతావరణంలో మార్పుల కారణంగా ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనాలున్నాయి. ఉరుములు మెరుపులతోకూడిన వర్షాలు పశ్చిమ, మధ్య, దక్షిణ భారత్‌ప్రాంతంలో వచ్చే ఐదురోజులపాటు కురుస్తాయని వాతావరణశాఖప్రకటించింది. ఇక గుజరాత్‌తోపాటు కొంకణ్‌గోవా, మధ్యప్రదేశ్‌లలో 24వ తేదీ వర్షాలు విస్తారంగా కురిసాయని తెలిపింది. జులై 25,26 తేదీల్లో మధ్యప్రదేశ్, గుజరాత్‌రాష్ట్రాల్లో భారీ వర్షాలుంటాయి. 25నుంచి 28 తేదీ వరకూ మధ్యప్రదేశ్,ఛత్తీస్‌గఢ్‌లలోను, కేరళ మాహే ప్రాంతాల్లో భారీ వర్షాలు ఉంటాయని వెల్లడించింది. ఇక హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, తూర్పురాజస్థాన్, హర్యానా ఛండీఘర్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌రాష్ట్రాల్లో ఒకమోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనావేసింది. అలాగే జమ్ముకాశ్మీర్, లడక్, గిల్గిట్ బాల్టిస్తాన్, ముజఫరాబాద్, పశ్చిమ రాజస్థాన్‌లలో వచ్చే ఐదురోజులపాటు భారీ వర్షాలుంటాయని వెల్లడించింది.
వాతావరణ ప్రతికూల ఫలితాలప్రభావంగా ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, తూర్పురాజస్థాన్‌లలో బుధవారం భారీ వర్షాలు కురిసాయి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్; రాజస్థాన్‌లలో ఈనెల 24 నుంచి 28 తేదీవరకూ పశ్చిమ ఉత్తరప్రదేశ్, జమ్ములోకూడా భారీ వర్షాలుంటాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే రానున్న 24 గంటల్లో పంజాబ్, హర్యానా, ఛండీఘర్, ఢిల్లీల్లో కూడా వర్షాలు ఎక్కువ కురిసే అవకాశం ఉంది.



కేంద్ర బడ్జెట్‌లో వివక్ష పట్ల నిరసనగా పార్లమెంటు భవనం వద్ద ప్రదర్శన జరిపిన సోనియా, రాహుల్ తదితరులు

# మంత్రులను మాయ చేసేలా అధికారుల సమాచారం

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసంతృప్తి!

**విజయవాడ,జులై 24,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారుల తీరు మీద రాష్ట్ర అసెంబ్లీ లాబీల్లో చర్చ కొనసాగింది. మంత్రులను మాయ చేసేలా సమాచారం ఇస్తున్నారని అధికారులపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వానికి సంబంధించి సభ్యులు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వడం లేదని మంత్రులు వాపోతున్నారు. ఇక గ్రామ పంచాయతీల నిధుల మళ్లింపుపై అధికారులు ఇచ్చిన సమాధానంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్ళకుండా అవును కాదు అనే రీతిలో అధికారులు సమాధానమివ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. పొడి పొడిగానే సమాధానాలు చెప్పాలనే నిబంధన ఏమైనా ఉందా అని అధికారులను ఉప ముఖ్యమంత్రి అడిగారు. ఇక, అనుబంధ ప్రశ్నల్లో కూడా సభ్యులకు ఇచ్చే సమాధానాలలోనే వివరాలు ఉండేలా చూడాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల మళ్లింపు పైనా అధికారుల సమాధానంపై అధికార పక్షం ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. గత ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎంత మాత్రం మళ్లించలేదని సదరు అధికారులు సమాధానమిచ్చారు. అధికారుల సమాధానానికి భిన్నంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి సభలో సమాధానం ఇచ్చారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల మళ్లింపు విషయంలో పూర్తి స్థాయి సమాచారం లేదని మంత్రి డోలా పేర్కొన్నారు. సబ్ ప్లాన్ నిధుల మళ్లింపుపై పూర్తి సమాచారం ఇవ్వాలని అధికారులకు మంత్రి డోలా ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిస్థితిపై సమగ్రంగా చర్చించి చర్యలు తీసుకోవాలనే రీతిలో ఆయన వ్యాఖ్యానించారు. ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలకు అధికారులు సమాచారం సేకరించి, మంత్రుల దృష్టిలో పెట్టి వివరణ ఇవ్వాల్సి ఉంటుందని అభిప్రాయం పలువురు మంత్రులు వ్యక్తం చేశారు.

# ప్రజలకు తెలుసు

>> జంతర్ మంతర్ దగ్గర తుగ్లక్ రెడ్డి ధర్నా చేస్తున్నా అని విమర్శించారు. జగన్ నిర్వాకంతో కూడా రెడ్‌బుక్‌ను తలుచుకుంటున్నారు. జగనుకు పెట్టుబడులు తీసుకురావడం చేత కాలేదు అని హోంమంత్రి అనిత అన్నారు. ఇక పులివెందుల ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కాలు పెట్టడానికి జగనుకు మొహం చెల్లడంలేదు అని మంత్రి అనిత తెలిపారు. సిఎం చంద్రబాబు పెట్టుబడులు తెస్తుంటే అడ్డుకోవడానికి జగన్ ఢిల్లీలో ధర్నాలు చేస్తున్నాడు జగన్ ఢిల్లీలో పెట్టిన ఎగ్జిబిషన్‌లో బాబాయ్ హత్య కేసు, తోటా చంద్రయ్య హత్య కేసుల ఫోటోలు కూడా పెట్టాలి అని డిమాండ్ చేశారు.

# సిఐడి విచారణ

>> దాదాపు రూ.250 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు.ఎక్సైజ్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలన్నారు.సరైన పాలసీలు తీసుకొచ్చి పేదలకు అందుబాటులో మద్యం లభించే విధంగా చూడటంతో పాటు డీఅడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ఏ విధంగా ప్రక్షాళన చేయాలో శాసనసభ్యులు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు.తప్పుచేసిన వాళ్లను కఠినంగా శిక్షిస్తేనే మళ్లీ తప్పుకుండా ఉంటుందన్నారు. మంత్రులు అంతా వారి శాఖల్లోని అవకతవకల్ని బయటకు తీయాలని చంద్రబాబు సూచించారు. మద్యం అమ్మకాల్లో ఇల్లీగల్ కలెక్షన్ల ద్వారానే మొత్తం రూ.3వేల కోట్లకుపైగా నష్టం జరిగిందన్నారు. రూ.లక్ష కోట్ల మద్యం అమ్మకాలు జరిగితే కేవలం రూ.630కోట్లు మాత్రమే డిజిటల్ అమ్మకాలు జరిగాయన్నారు.నాసిరకం మద్యం ద్వారా కిడ్నీ వ్యాధులు 54శాతం, లివర్ వ్యాధులు 52శాతం పెరిగాయన్నారు.మద్యం నిషేదిస్తామన్నారు. మద్యం ఆదాయం తాకట్టు పెట్టారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద మద్యం కుంభకోణం ఎక్కడా జరుగలేదన్నారు.

# 'సంతోష దర్శనం'!

>> తిరుమలలో పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడంలో సఫలీకృతులయ్యారు. నామమాత్రంగా అందించే అన్నప్రసాదాల నాణ్యతను పూర్తిగా మార్చివేశారు. భక్తులు సంతోషంగా, తృప్తిగా అన్నప్రసాదాలు స్వీకరించేలా తయారీ విధానంలో నాణ్యతకు ప్రాధాన్యతనిచ్చారు. నూతన ఒరవడితో తీసుకువచ్చిన మార్పులతో నాణ్యతతో ఉన్న అన్నప్రసాదాలు అందేలా ఆయన తొలి అడుగు విజయవంతం కావడంతో,ప్రస్తుతం స్వామివారి దర్శనాలు సామాన్యభక్తులకు వీలైనంత సులభంగా, సంతోషంగా చేసుకునేలా చూడాలని యాక్షన్‌ప్లాన్ రూపొందించారు. ధార్మికసంస్థ, ప్రసిద్ధ హిందూ దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానంలో నెలరోజుల అనుభవం ఉన్న టిటిడి ఇఒ శ్యామలరావుకు జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్‌ఒ డ్యాక్టర్ తలారి రవి, పిఆర్‌ఒ నీలిమ, సీనియర్ అధికారులు అన్ని విధాల సహకారం అందించడంతో ఆయన మదిలో ఉన్న సామాన్యభక్తుల సంతోష దర్శనం నిజమయ్యే రోజులు కూడా దగ్గరలోనే ఉన్నాయనేది అటు భక్తుల్లో ఇటు టిటిడి ఉద్యోగ వర్గాల్లో వ్యక్తమవుతున్న విశ్వాసం. తననెలరోజుల పాలనపై తిరుమలలో మీడియాప్రతినిధులతో ఇష్టాగోష్టిగా సమావేశం నిర్వహించారు. ఆయన చేపట్టిన నూతన కార్యాచరణ వెల్లడించడమేకాక మీడియా ప్రతినిధుల నుండి అభిప్రాయాలు,సూచనలు తీసుకున్నారు. రాష్ట్రప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు, సూచనలతో తిరుమలలో ప్రక్షాళన చేపట్టినట్లు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కిలోమీటర్లు దూరం విస్తరించిన క్యూలైన్లలో సామాన్యభక్తులకు కనీస సౌకర్యాలు మెరుగుపరచి, క్యూలైన్లలో నిరంతరాయంగా నాణ్యతతో కూడిన అన్నప్రసాదాలు, పాలు, టీ, తాగునీరు అందించేలా చూస్తున్నారు. క్యూలైన్లలో పారిశుధ్య నిర్వహణ,భక్తుల సమస్యలు తెలుసుకునేందుకు ముగ్గురు ఎఇఒ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. లక్షమందికిపైగా భక్తులు తిరుమలకు వస్తున్నా రోజుకు సరాసరి 75వేలమంది వరకు భక్తులకు మాత్రమే దర్శనం చేయించగలుగుతున్నారు. అయితే ఈ సంఖ్యను పెంచేందుకు వీలుగా పలురకాలుగా తిరుమలకు వచ్చేసామాన్యభక్తుల క్యూలైన్లో వేచిఉండే సమయం తగ్గించేందుకు శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆఫ్‌లైన్‌లో రోజువారీగా జారీచేసే అపరిమిత బ్రేక్ టిక్కెట్లను రోజుకు వెయ్యి టిక్కెట్లకు పరిమితం చేశారు. ఇందులో 100 టిక్కెట్లు రేణిగుంట విమానాశ్రయంలో, తిరుమలలోని జెఇఒ కార్యాలయంలోని కౌంటర్లలో 900 టిక్కెట్లు ముందువచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన మంజూరు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇంకా సామాన్యభక్తులకు మరింత త్వరగా దర్శనం కల్పించేందుకు ముందు ముందు ప్రణాళికలు మరింతగా రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా వేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ దేశం నలుమూలల రాష్ట్రాల నుండి వచ్చే స్వామివారి సేవకులకు ఏమేరకు సంతోష దర్శనమ్ చేయించగలుగుతామనే దిశగా ఆయన ఆలోచన చేస్తున్నారు. భక్తుల్లో తాను సేవకుడిగా పనిచేస్తానని ఆయనపనితీరు మారింది. సామాన్యభక్తులకు స్వామివారి దర్శనం మరింత సంతృప్తికరంగా చేయించడానికే ప్రాధాన్యతనిస్తానని ఆయన చేస్తున్న మార్పుల్లో ఒక భాగం. జూన్ 16వతేదీ బాధ్యతలు చేపట్టిన శ్యామలరావు నెలరోజుల వ్యవధిలో ఎంతవరకు స్వామివారిని దర్శించుకున్నామనేది ముఖ్యంకాదని, క్షణకాలం పాటు మనల్ని భగవంతుడు చూస్తున్నాడనేది భక్తులు తెలుసుకునేలా ఆలయంలోపల విధానం అమలుచేస్తున్నానన్నారు. తిరుమలలో ప్రక్షాళనతో బాటు సామాన్యభక్తులకు ఏ ఇబ్బంది లేకుండా సులభతరంగా దర్శనం కల్పించగలమనేది ఇఒగా ఆయన మదిలో ఉన్న అంశం. రోజువారీగా సరాసరి 90వేలమంది భక్తులకు దర్శనమ్ చేయించాలనుకోవడం, అందుకు తగ్గట్లు శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు పరిమితం చేయడం కోసం శ్రీకారం చుట్టారు. రానున్న రోజుల్లో సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాల జోలికెళ్ళేందుకు కూడా ఆలోచన చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు స్వయంగా వస్తుండటం, ఎన్ని లేఖలు నెలవారీగా పంపుతున్నారనే దానిపై అధ్యయనం చేయనున్నారనేది విశ్వసనీయ సమాచారం.


బుధవారం కురిసిన భారీ వర్షానికి ఢిల్లీ జలమయమైన దృశ్యం

# ఒకరాష్ట్రం పేరు చెప్పకపోతే వివక్ష చూపినట్లేనా?

## విపక్షాల నిరసనలపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,జులై 24:** విపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాలపై కేంద్రం వివక్షచూపించిందన్న ఇండియా కూటమి తీవ్ర విమర్శలపైఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ఎన్డీయే ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పార్లమెంటు లోపలా వెలుపల కూడా ఇండియా కూటమి వ్యక్తంచేసిన నిరసనలపై ఆమె స్పందిస్తూ బడ్జెట్‌ప్రసంగంలోనే అన్ని రాష్ట్రాలపేర్లను చెప్పలేమన్నారు. కేంద్రం ప్రవేశపెట్టే ప్రతి బడ్జెట్‌లో దేశంలోనిఅన్ని రాష్ట్రాల పేర్లనుప్రస్తావించే అవకాశం రాదని, మహారాష్ట్రలోని వందవన్‌లో పోర్టు ఏర్పాటుచేయాలని కేబినెట్ నిర్ణయించిందని కానీ నిన్నటి బడ్జెట్‌లో మహారాష్ట్ర పేరు చెప్పలేదని, అలాగని తమను విస్మరించారని ఆరాష్ట్రం భావిస్తోందా అని ప్రశ్నించారు. బడ్జెట్ ప్రసంగంలో ఒకరాష్ట్రం పేరు ప్రస్తావించనంతమాత్రాన కేంద్రంనుంచి వారికి నిధులు వెళ్లవన్నది అసత్యమన్నారు. విపక్షాలది దారుణమైన ఆరోపణ అని తమ రాష్ట్రాలకు ఏమీ ఇవ్వలేదన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కల్పించాలని ప్రతిపక్షాలు ఉద్దేశ్యపూర్వకంగా ఇలాంటి కుట్రలుచేస్తున్నాయని నిర్మలసీతారామన్ దుయ్యబట్టారు. ఆమె సమాధానంపై విపక్షాలు సభలో అసంతృప్తి వ్యక్తంచేసాయి. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలుచేస్తూ సభనుంచి వాకౌట్‌చేసాయి.

ఈ సందర్భంగా రాజ్యసభలోప్రతిపక్ష నేత మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ బడ్జెట్‌లో రాష్ట్రాల మధ్య సమతుల్యత లేకపోతే అభివృద్ధి ఎలా సాధ్యపడుతుందని దీన్ని మేం తీవ్రగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దీనిపై నిరసన తెలియజేస్తామని అన్నారు. ఇక సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్‌ప్రాంగణంలో ఇండియా కూటమి నేతలు బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు ఎంపి అఖిలేష్‌యాదవ్ మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతుధరపై చట్టబద్ధత కల్పించాలని ఎంతోకాలంగా డిమాండ్‌చేస్తున్నామని కానీ ఈ బడ్జెట్‌లో కేంద్రం తమ మిత్రపక్షాలకు మాత్రమే మద్దతు ధర ఇచ్చిందంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ

>> చాలా సమస్యలకు దోహదం చేసింది. ఎన్నో రోజులుగా లాయర్స్ అయితే ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ఎక్కడికక్కడ ఆందోళనలు చేశారు. ఈ చట్టం కనుక వచ్చి ఉంటే పౌరుల ఆస్తి హక్కును మొత్తం మింగేసే పరిస్థితి వస్తుంది. ఇప్పటికీ అధ్యక్షా..రాష్ట్రంలో ఎప్పుడూ లేనంత ఈ భూవివాదాలు పెరిగిపోయాయి. నా కుప్పం నియోజకవర్గంలో నేచేస్తే ఎప్పుడూ నాకొక్క కంప్లైంట్ కూడా రాలేదు. 40 ఏళ్ల నుంచి నేను అక్కడ ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చిన్న చిన్న మీటింగ్‌లు పెట్టి మాట్లాడేటప్పుడు ఏదైతే 22ఎ ఎవరికైనా భూమి ఉంటే దాని పక్కన 22ఎ అని వేసేస్తే అది ప్రభుత్వ భూమి అయిపోతుంది. అక్కడ నుంచి ఎవరైతే సెటిల్ మెంట్ చేసుకోవాలని అనుకుంటారో వీళ్లందరూ రావడం నెగోసియేషన్స్ మొదలుపెడతారు. లేకపోతే ఇది గవర్నమెంట్ భూమి అవుతుంది. మనం కనుక ఒప్పుకుంటే వాళ్లు ఒప్పుకుంటే దాన్ని ఆటోమేటిక్‌గా మళ్లీ ప్రైవేట్ భూమి కింద సెటిల్ మెంట్ చేసుకునే పరిస్థితికి వచ్చారు.అధ్యక్షా టెక్నాలజీ కూడా చాలా ప్రమాదం, నేరస్తుల దగ్గర టెక్నాలజీ ఉంటే మొత్తం, రికార్డులు మార్చేయడం చాలా ఈజీగా అయిపోయే పరిస్థితి వస్తుంది. ఇప్పుడు దానికి తోడు మీరు చేస్తే అధ్యక్షా ఇటీవల కాలంలో ఇవన్నీ తరతరాలుగా వారసత్వ ప్రకారం వస్తుంది. మా తాత, మా ముత్తాత ఇచ్చిన భూములు ఇప్పుడు కూడా మాకు కుటుంబం నుంచి వస్తుంటాయి. అలాంటి భూమిలో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం ఆనవాయితీగా పెట్టుకుంటాం. రాజముద్ర వేస్తాం అంటే ప్రభుత్వ ముద్ర వేసి ఇస్తాం. అలాంటిది ముఖ్యమంత్రి ఫోటో వేసుకుని పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం అంటే సెంటిమెంట్స్‌తో ఆడుకోవడం. అయితే ఇటీవల భూసర్వే అని కూడా అన్నారు. ఈ భూసర్వే కూడా మొత్తం సెటిల్‌మెంట్ చేస్తామనే ఉద్దేశంతో చేసి డబ్బులైతే ఖర్చుపెట్టి ఎక్కడికక్కడ వివాదాలు పెంచారు. కానీ ఎక్కడా వివాదాలు తగ్గించే పరిస్థితి లేదు. దానిపైన కూడా చాలా స్పష్టంగా చెప్పాను. హోల్డ్ చేశాం, స్టే చేశాం ఇవనీన క్షుణ్ణంగా స్టడీ చేసిన తర్వాతనే చేస్తామని చాలా స్పష్టంగా హామీ ఇచ్చాం. ఈ చట్టంవల్ల పౌరుల ఆస్తి మొత్తం లాగేసే పరిస్థితి వస్తుంది. ప్రజల ఆస్తులను కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# టేకాఫ్ అవుతుండగా కూలిన విమానం

>> అంతర్జాతీయ విమానాశ్రయంలో టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకు విమాన కుప్పకూలి, 18 మంది మృతిచెందారు. గత ఏడాది యతి ఎయిర్‌లైన్స్ విమానం పొఖారా విమానాశ్రయం వద్ద కుప్పకూలీ 72 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదం నేపాల్ చరిత్రలోనే మూడో అతి పెద్ద దుర్ఘటన. ఇక్కడ విమాన ప్రమాదాలకు భౌగోళిక, ఆర్థిక కారణాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కఠినమైన రన్‌వేలు నేపాల్‌లో ఉన్నాయి. ప్రమాదకరమైన రన్‌వేలపై విమానాల దింపడం నిపుణులైన పైలట్లకు కూడా చాలా కష్టం. మౌంట్ ఎవరెస్టుకు వెళ్లేవారికి ఈ ఎయిర్‌పోర్టే చాలా కీలకం. సముద్రమట్టానికి చాలా ఎత్తులో పర్వతాల మధ్యలో ఈ ఎయిర్‌పోర్టు వుంటుంది. ఇక్కడ రన్‌వే చాలా చిన్నది. దీని పొడవు కేవలం 527 మీటర్లు మాత్రమే. ప్రపంచంలోనే 14 అత్యంత కఠిన పర్వతాల్లో 8 నేపాల్ లోనే ఉన్నాయి. వీటిల్లో ఎవరెస్ట్ కూడా ఒకటి. నేపాల్ పర్వత ప్రాంతం కావడంతో ఇక్కడ వాతావరణం చాలా వేగవతంగా మారిపోతుంది. దీనికి తోడు ఎయిర్‌పోర్టులు పర్వతాలపై సముద్రమట్టానికి ఎత్తుగా ఉంటాయి. ఇక్కడ గాలి సాంద్రత తక్కువ వుంటుంది. దీంతో విమానాల ఇంజిన్ల సామర్థ్యం తగ్గిపోతుంది. హఠాత్తుగా వాతావరణం మారితే మార్గం కనిపించడం కష్టమైపోతుంది. దీనికి గాలి సాంద్రత తేడాలు కూడా తోడవడంతో ప్రయాణాన్ని కఠినంగా మార్చేస్తాయి. ఇక్కడ వాడే చాలా పాత విమానాల్లో వీటిని తట్టుకునే టెక్నాలజీలు లేవు. బ్రిటన్ వంటి దేశాలు దౌత్య కార్యాలయాలు నేపాల్ ప్రయాణించే తమ దేశస్తులకు ముందుస్తు సూచనలు కూడా జారీ చేస్తుంటారు. ఇక్కడ వాతావణం దెబ్బకు చిన్న విమానాలు తరచూ ప్రమాదాలకు గురవుతుంటాయి.

# ఢిల్లీలో జగన్ ధర్నా

>> దాడులు చేస్తున్నారని ఆరోపించారు., రాష్ట్రంలో వైఎస్సార్సీ ఎంపీ, ఎంఎల్ఏలుగా పోటీచేసిన అభ్యర్థులకు భద్రత కరువైందని రాశారు. 40-45 రోజులుగా రాష్ట్రంలో రెడ్ బుక్ ఆధారంగా పాలన సాగుతోంది అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎపిలో 31 హత్యలు, 300 హత్యాయత్నాలు, 35 ఆత్మహత్యలు జరిగాయనీ తెలిపారు.ఆఖరికి తమ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు.27 ఐఏఎస్, 24 ఐపీఎస్‌లకు పోస్టింగులు ఇవ్వకుండా దూరం పెట్టారని జగన్ తన లేఖలో తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల తర్వాత ఘటనలపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు జరిపించాలని జగన్ కోరారు. రాష్ట్రంలో హింసని వివరించడానికి ప్రధాని మోదీ అపాయింట్మెంట్ ఇవ్వాలని జగన్ కోరారు. 560 వ్యక్తిగత ఆస్తులు,490 ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసారన్నారు.2700మంది ప్రజలను బలవంతంగా వారి స్వగ్రామాల నుంచి వెళ్లిపోవాలని తీవ్రస్థాయిలో వత్తిడి తెచ్చారన్నారని వివరించారు. అదనంగా మరో 1050 హింసాత్మక ఘటనలు, దాడులు జరిగాయన్నారు. రాష్ట్ర అంతరంగిక శాఖ అనుసరిస్తున్న విధానంతో లా అండ్ ఆర్డర్ సరిగా లేదన్నారు.వినుకొండలో రషీద్ హత్య అత్యంత దారుణమన్నారు.రాష్ట్రంలో గత 45 రోజుల వ్యవధిలో ప్రభుత్వ రాజ్యాంగ నిర్దేశిత అంశాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందన్నారు.లా అండ్ ఆర్డర్ అనేది లేదని, ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం జరుపుతున్న అరాచకాలపై కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా విచారణ జరిపించాలన్నారు. రాష్ట్ర ప్రజాస్వామిక వ్యవస్థ లేదని,ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందన్నారు.చట్ట వ్యతిరేకంగా ప్రభుత్వం రాజకీయం చేస్తుందని ఆరోపించారురాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని ఆరోపించారు.ఈ అంశంపై ప్రధానికి లేఖ రాసినట్లు ప్రకటించారు.ఎవరైతే దాడులకు పాల్పడుతున్నారో వారిపై చర్యలు తీసుకోవద్దని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు అని తెలిపారు. నారా లోకేష్ రెడ్ బుక్ చూపిస్తున్నారు. ఇవాళ వారు అధికారంలోకి వచ్చారు మొన్న మేము అధికారంలో ఉన్నాము. రేపు మళ్లీ మేం అధికారంలోకి వస్తామన్నారు. మేము ఎప్పుడు దాడులను ప్రోత్సహించలేదు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల ధ్వంసాన్ని మేము ప్రోత్సహించలేదని ఆయన చెప్పుకొచ్చారు. ఎపిలో తమ పార్టీ నేతలు కార్యకర్తలపై జరిగిన దాడులు,ఇతర ఘటనలను ధర్నా శిబిరం వద్ద వైకాంగ్రెస్ పార్టీ ప్రదర్శించింది.జగన్ ధర్నా ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరిగింది.

## వారం - వర్జ్యం

తేది : 25-07-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
పంచమి రా.1.59, పూర్వాభాద్ర సా.4.16
వర్జ్యం రా.1.09-2.38
దు.ఉ.10.12-11.04, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.7.45-8.20
సా.4.30-5.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** శ్రమ ఫలిస్తుంది. కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మిథునం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. ఎంత శ్రమపడ్డా ఫలితం కష్టమే.

**కర్కాటకం :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలు విస్తరిస్తారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు తొలుగుతాయి.ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

**తుల :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. ప్రయాణాలు రద్దు చేసుకొంటారు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** నూతన వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**మకరం:** రుణ బాధల నుండి బయటపడతారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**కుంభం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**మీనం :** ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND
Results of 24/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 593832
2nd Prize Rs.7000/- 71814
3rd Prize Rs.3500/-
05765 09917 17816 29397 33010
57654 61991 75257 79726 96551
4th Prize Rs.200/-
0877 2414 3873 3976 4706
5061 5097 5464 8522 9136
5th Prize Rs.100/-
0446 4067 4457 4766 5393
7378 8750 9161 9507 9547
6th Prize Rs.50/-
0050 2685 4183 5597 7070 8822
0179 2893 4213 5725 7147 8838
0221 2913 4280 5769 7355 8870
0758 2961 4366 5838 7422 8943
0914 2966 4460 5931 7569 9003
1107 3101 4711 5966 7570 9097
1123 3133 4767 5994 7639 9192
1481 3209 4789 6037 7650 9265
1549 3230 4799 6157 7800 9269
1737 3375 4831 6199 8005 9277
1936 3412 4999 6299 8057 9386
1989 3513 5051 6456 8279 9586
2005 3621 5115 6564 8342 9754
2236 3665 5279 6573 8411 9756
2309 3779 5412 6609 8449 9967
2544 3931 5449 6707 8685
2614 4055 5476 6967 8688

KUIL SERIES Dr No:4
1st Prize Rs.100000/- 005171
2nd Prize Rs.7000/- 66468
3rd Prize Rs.3500/-
17938 22656 26522 29241 39187
52069 66551 84573 88970 92123
4th Prize Rs.200/-
1260 2116 2396 3359 3409
6458 7183 8121 9109 9462
5th Prize Rs.100/-
1968 3160 3644 4070 6471
7609 7726 8155 9213 9936
6th Prize Rs.50/-
0049 1606 2950 4673 5971 7962
0055 1651 3005 4908 6014 8380
0069 1753 3036 4947 6064 8414
0176 1768 3206 4976 6194 8530
0206 1793 3244 4989 6417 8543
0383 1908 3718 4992 6454 8775
0403 1982 3766 5088 6523 8840
0435 2045 3843 5129 6541 9106
0778 2293 3882 5168 6579 9159
0844 2323 3945 5199 6740 9252
0848 2328 3991 5334 6829 9336
0850 2419 4266 5392 7122 9445
0918 2480 4469 5428 7135 9635
1123 2507 4551 5431 7572 9667
1315 2586 4561 5464 7659 9686
1355 2618 4657 5547 7867
1357 2628 4665 5932 7933

ROSA SERIES Dr No:4
1st Prize Rs.100000/- 513541
2nd Prize Rs.7000/- 26299
3rd Prize Rs.3500/-
03549 09560 12980 20851 27958
36577 63971 75896 94294 98209
4th Prize Rs.200/-
3047 3557 4579 4961 6388
7216 7259 8909 8956 9788
5th Prize Rs.100/-
0094 0256 1135 1404 3326
6072 7175 8384 9208 9550
6th Prize Rs.50/-
0088 1280 2376 3887 5714 8355
0280 1415 2559 3900 5895 8366
0291 1504 2699 4201 6121 8439
0311 1608 2724 4202 6158 8623
0354 1631 2852 4256 6227 8907
0509 1723 2885 4390 6457 8925
0526 1766 3033 4419 6546 8928
0589 1793 3142 4552 6724 9148
0627 1867 3170 4863 7105 9521
0765 1886 3196 4914 7334 9569
0900 1897 3223 5038 7515 9585
1012 2105 3264 5097 7558 9714
1042 2181 3538 5312 7714 9870
1089 2264 3603 5476 7742 9886
1099 2266 3682 5499 7764 9914
1244 2345 3732 5588 7918
1255 2352 3744 5659 8009

DEAR SERIES Dr No:4
1st Prize Rs.100000/- 376819
2nd Prize Rs.7000/- 53394
3rd Prize Rs.3500/-
02825 36115 37744 38039 41701
54064 59107 62170 72880 94318
4th Prize Rs.200/-
1043 1735 3523 4707 6872
8389 9225 9246 9407 9777
5th Prize Rs.100/-
0296 1393 4715 4940 5584
6171 6782 6997 9435 9691
6th Prize Rs.50/-
0033 1023 2727 4449 6525 8374
0175 1085 2781 4550 6613 8492
0248 1101 2893 4841 6633 8561
0276 1117 2900 4913 6758 8655
0295 1148 2902 5364 6827 8804
0333 1260 2991 5435 7051 8985
0507 1373 3070 5605 7060 9417
0550 1423 3236 5745 7065 9440
0561 1476 3298 5956 7183 9453
0671 1521 3513 5982 7394 9507
0757 1541 3669 6037 7454 9525
0794 1791 3952 6065 7596 9593
0811 1994 4190 6162 7599 9820
0872 2077 4286 6214 8037 9848
0881 2503 4325 6362 8038 9986
0946 2536 4404 6435 8158
1009 2647 4443 6472 8284

THANGAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 185815
2nd Prize Rs.7000/- 74530
3rd Prize Rs.3500/-
01563 03540 12609 12847 26005
57936 66992 69593 81086 90389
4th Prize Rs.200/-
1456 1916 3441 4668 6275
7586 8104 9283 9558 9803
5th Prize Rs.100/-
0670 3173 3454 5654 5782
7674 8095 8685 9016 9732
6th Prize Rs.50/-
0164 2135 3827 5313 7174 9019
0239 2138 3975 5604 7427 9091
0432 2156 4025 5873 7590 9155
0466 2311 4081 5990 7721 9353
0478 2387 4296 5995 7725 9379
0482 2627 4373 6101 8007 9396
0646 2675 4390 6153 8031 9426
0877 2694 4633 6195 8071 9529
0997 2780 4783 6539 8075 9598
1106 2795 4827 6636 8193 9763
1136 2849 4835 6645 8451 9883
1580 2912 4842 6665 8459 9933
1660 2944 4875 6745 8503 9939
1671 3291 4915 6781 8519 9955
1837 3300 5200 6786 8768 9962
1884 3359 5223 6848 8835
1946 3600 5240 7010 8987

NALLANERAM SERIES Dr No:4
1st Prize Rs.100000/- 588233
2nd Prize Rs.7000/- 58435
3rd Prize Rs.3500/-
03101 22437 23445 43969 67769
72985 78117 78235 79632 85099
4th Prize Rs.200/-
0595 3002 4370 5318 5610
6782 8574 8823 9540 9687
5th Prize Rs.100/-
0676 0825 2013 2487 2497
2835 3414 5874 6655 8980
6th Prize Rs.50/-
0104 1896 3859 5274 6399 8385
0167 1941 3903 5368 6613 8484
0200 1961 3950 5423 6647 8655
0252 2078 3968 5444 6804 8717
0493 2079 3972 5490 6886 8976
0522 2105 3997 5524 6915 9065
0713 2148 3998 5653 7024 9183
0750 2212 4309 5796 7051 9272
0762 2239 4402 5866 7131 9363
0766 2285 4716 5899 7310 9545
1126 2343 4837 6061 7424 9570
1146 2620 4889 6121 7758 9571
1269 2643 4953 6173 7860 9881
1403 2645 5038 6179 8057 9978
1442 3739 5090 6180 8089 9993
1688 3814 5155 6236 8303
1714 3851 5157 6383 8362

## THE GOVERNMENT OF BODOLAND
Results of 24/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:4
1st Prize Rs.100000/- 643912
2nd Prize Rs.7000/- 36659
3rd Prize Rs.3500/-
01066 04685 16708 24789 38573
64103 66676 66996 71046 88525
4th Prize Rs.200/-
0093 2343 4670 5917 6212
6627 7000 7735 8461 9173
5th Prize Rs.100/-
0657 1011 1578 2678 2830
3299 6420 7102 7893 8682
6th Prize Rs.50/-
0448 2134 4323 6110 8090 9209
0643 2194 4374 6247 8141 9271
0716 2206 4427 6253 8199 9272
0932 3264 4454 6271 8205 9295
1147 3344 4482 6291 8217 9297
1293 3427 4495 6554 8327 9333
1341 3482 4586 6878 8373 9343
1372 3773 4846 7045 8427 9353
1388 3802 5063 7053 8646 9378
1728 3825 5262 7347 8888 9456
1733 3905 5321 7430 8949 9561
1765 3918 5580 7467 8968 9686
1776 3938 5590 7505 9000 9755
1804 4029 5634 7559 9019 9831
1905 4118 5641 7599 9040 9962
1930 4163 5975 7756 9189
1931 4252 6014 7868 9204

VISHNU SERIES Dr No:4
1st Prize Rs.100000/- 756429
2nd Prize Rs.7000/- 46718
3rd Prize Rs.3500/-
06688 19826 28240 29420 36078
42602 68947 84822 86956 93355
4th Prize Rs.200/-
0165 2766 5688 6206 6354
7156 7343 8913 9355 9680
5th Prize Rs.100/-
1617 1771 2861 3302 3390
4731 6077 8588 9002 9626
6th Prize Rs.50/-
0309 1443 3083 5102 6645 8392
0343 1629 3106 5299 6704 8473
0389 1698 3168 5472 6744 8546
0410 1740 3512 5483 6912 8667
0481 1935 3516 5536 6955 8678
0572 2018 3580 5561 6980 8750
0666 2290 3638 5669 7200 8852
0756 2362 4157 5709 7285 9086
0769 2708 4194 5713 7591 9143
0891 2735 4209 5892 7607 9294
1006 2768 4238 5929 7718 9506
1071 2827 4343 5995 7722 9583
1137 2842 4356 5998 7819 9707
1168 2847 4364 6014 7829 9711
1271 2862 4531 6147 7849 9894
1286 2904 4705 6528 7863
1442 2946 5034 6640 8153

SWARNALAXMI SERIES Dr No:4
1st Prize Rs.100000/- 187708
2nd Prize Rs.7000/- 32563
3rd Prize Rs.3500/-
19191 19434 21150 21415 43354
43841 54727 65452 76736 98194
4th Prize Rs.200/-
0421 0564 1770 2005 2653
4351 6257 6733 8986 9878
5th Prize Rs.100/-
0871 1912 2584 4169 5242
7512 7633 8222 9266 9793
6th Prize Rs.50/-
0078 1533 3079 4954 6824 8645
0143 1719 3319 5175 6883 8688
0149 1859 3323 5245 6887 8927
0157 1958 3394 5405 7012 8930
0209 2059 3540 5586 7038 9103
0526 2254 3571 5588 7064 9184
0640 2335 3678 5748 7071 9267
0662 2360 3711 5898 7078 9307
0678 2366 3712 5921 7226 9309
0681 2461 3724 5998 7254 9397
0759 2577 4160 6093 7365 9418
0938 2684 4281 6116 7563 9433
0947 2808 4420 6279 7914 9724
1134 2887 4477 6334 8052 9730
1160 2896 4706 6479 8196 9823
1322 2926 4799 6721 8273
1425 2957 4931 6745 8324

LION SERIES Dr No:4
1st Prize Rs.100000/- 929995
2nd Prize Rs.7000/- 53238
3rd Prize Rs.3500/-
18258 18682 29265 31309 42343
53799 75241 75573 86115 97221
4th Prize Rs.200/-
0062 2533 4396 4720 5004
5586 6570 8260 9305 9684
5th Prize Rs.100/-
1636 2666 2800 2968 3332
3900 6760 8138 8989 9588
6th Prize Rs.50/-
0090 1460 2739 3979 6380 8061
0112 1530 2879 4171 6507 8114
0158 1566 3033 4228 6529 8154
0465 1877 3055 4364 6714 8296
0595 1929 3067 4691 6785 8362
0826 2173 3070 4717 6829 8619
0849 2268 3158 4823 6902 8702
1003 2274 3312 4923 6926 8974
1008 2321 3317 5055 6936 9211
1047 2363 3345 5098 7160 9236
1083 2539 3488 5261 7357 9297
1093 2586 3643 5346 7517 9441
1104 2592 3673 5389 7635 9520
1122 2634 3760 5488 7653 9754
1143 2654 3797 5580 7778 9850
1247 2672 3804 5991 7779
1317 2717 3890 6369 7990

## THE GOVERNMENT OF BODOLAND
Results of 24/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:24/07/24

NAGARAJA SERIES Dr No:4
1st Prize Rs.5000/- N 558209
2nd Prize Rs.1000000/- 813104
3rd Prize Rs.7000/- 21377
4th Prize Rs.3500/-
01077 15599 25358 26669 41941
44526 46454 91223 91615 98502
5th Prize Rs.200/-
1234 2282 4473 5072 6336
6503 6943 7028 9511 9905
6th Prize Rs.100/-
1072 1099 1677 3800 4659
5084 5928 7936 8166 9014
7th Prize Rs.50/-
049 132 246 380 412
554 667 701 873 942
8st Prize Rs.100000/- 558209
9st Prize Rs. 50000/- 58209
10st Prize Rs. 30000/- 8209
11st Prize Rs. 1000/- 209
12st Prize Rs. 100/- 09
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:4
1st Prize Rs.5000/- F 912169
2nd Prize Rs.1000000/- 455717
3rd Prize Rs.7000/- 88019
4th Prize Rs.3500/-
17480 18778 25684 26739 32903
52608 54550 56596 56804 65560
5th Prize Rs.200/-
0920 2200 3362 5063 5122
6446 8214 9363 9497 9850
6th Prize Rs.100/-
0112 1686 4671 5171 5246
6565 6877 7601 8040 8946
7th Prize Rs.50/-
042 167 237 350 429
505 603 765 892 961
8st Prize Rs.100000/- 912169
9st Prize Rs. 50000/- 12169
10st Prize Rs. 30000/- 2169
11st Prize Rs. 1000/- 169
12st Prize Rs. 100/- 69
13st Prize Rs. 10/- 9

25-7Pg3exHMNWJQE.qxd:25-7Pg3exHMNWJQE.qxd 01/01/01 6:20 AM Page 1



# ఉచిత గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం అందించడం లేదు

## అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించిన మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ,జూలై 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉచిత గ్యాస్ సిలిండర్లను రాష్ట్ర ప్రభుత్వం అందించడం లేదు అని తేల్చి చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఎంఎల్ఏలు ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, డాక్టర్ దాసరి సుధ, రేగం మత్యలింగంలు అడిగిన ప్రశ్నలకు మంత్రి నాదెండ్ల లిఖిత పూర్వకంగా బదులిచ్చారు. 2016 నుంచి 24 వరకు ప్రధాన మంత్రి ఉజ్వల యువజనం పథకం కింద కొంత మందికి ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎంయూఐ పథకం కింద మొదటి ఉచితి ఎల్పీజీ కనెక్షన్, సిలిండర్ ఇవ్వడం జరుగుతున్నది అని చెప్పుకొచ్చారు. ఎన్డీఏ కూటమిలో భాగంగా మా మ్యానిఫెస్టోలో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ గురించి త్వరలో నిర్ణయం తీసుకొని వివిధ శాఖలతో చర్చించి సభా ముఖంగా మరోసారి వివరాలు తెలియజేస్తాం అని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఇక రాష్ట్రంలో త్వరలోనే 674 కోట్ల రూపాయల ధాన్యం బకాయిలు రైతులకు అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు అసెంబ్లీలో మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గతంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలను రైతు సహాయకేంద్రాలుగా మార్చుతున్నాం. తూర్పుగోదావరి, కాకినాడలో రైతులకు హామీ ఇచ్చాము టార్పాలిన్ లను కార్పోరేషన్ నుంచి ఉచితంగా అందిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. ప్రతి ఒక్క రైతుకు ఈ ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు.

# పెద్దిరెడ్డి ఆస్తులపై హైకోర్టులో మరో పిటిషన్

## - మదనపల్లి రికార్డుల దగ్ధం..ఈ కేసుకు లింకు - నిజానిజాలు తేలితే అనర్హత వేటు

**పుంగనూరు, జూలై 24 ప్రభాతవార్త :** మాజీ మంత్రి, వైసీపి కీలక నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై హైకోర్టులో మరో పిటిషన్ దాఖలై బుధవారం విచారణ జరిగింది. వివరాలా ఉన్నాయి. ఇటీవల జరిగిన శాసనసభా ఎన్నికలలో పుంగనూరు నియోజకవర్గం నుంచి వైకాపా అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎన్నికయ్యారు. అయితే, ఈఎన్నికలలో పుంగనూరు నుంచి పోటీచేసిన భారతచైతన్య యువజన పార్టీ అధినేత, ఆపార్టీ పుంగనూరు అభ్యర్థిగా బోడే రామచంద్రయాదవ్ పోటీచేసి ఓటమి పొందారు. ఓడిపోయిన తరువాత ఆయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అఫిడవిట్‌పై దృష్టికేంద్రీకరించారు. పెద్దిరెడ్డి తన ఎన్నికల అఫిడవిట్‌లో చూపించని తన సతీమణి పేరిట ఉన్న 142 ఆస్తుల వివరాలను పకడ్బందీగా సేకరించారు. ఈమేరకు హైకోర్టులో బోడే రామచంద్రయాదవ్ తరఫున సీనియర్ న్యాయవాది ఉమేష్‌చంద్ర ఈనెల 4న పిటిషన్‌దాఖలు చేశారు. ఈనెల 18న ఈ పిటీషన్ రిజిస్ట్రేషన్ కాగా బుధవారం విచారణకు వచ్చింది. హైకోర్టు ప్రిన్సిపల్ బెంచ్ న్యాయమూర్తి శ్రీనివాస్ బుధవారం ఈకేసు విచారణ చేపట్టారు. ఈవిచారణకు ఇరుపక్షాల న్యాయవాదులతో పాటూ పుంగనూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి కూడా హాజరయ్యారు. బోడే రామచంద్రయాదవ్ పిటీషన్ తీవ్రతను గమనించి హైకోర్టు విచారణకు స్వీకరించింది. ఈ పిటీషన్ పరిశీలించిన తరువాత న్యాయమూర్తి, పెద్దిరెడ్డి తప్పుడు అఫిడవిట్ సమర్పించినట్లుగా వచ్చిన ఫిర్యాదుపై విచారణలో పెద్దిరెడ్డిపై ఓటమిపొందిన తెలుగుదేశం అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డిని కూడా భాగస్వామి చేస్తూ విచారణ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటి వరకు మదనపల్లి ఆర్‌డివో కార్యాలయంలో ఫైళ్ళ దగ్ధం విషయంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఎన్నికల అఫిడవిట్ మరో విఘాతం కావచ్చు. గతంలో ఆయన 2019లో ఎన్నికయినపుడు కూడా అఫిడవిట్‌లో సంతకాలు చేయలేదని పేర్కొంటూ అప్పటి దేశం అభ్యర్థి ఎం. వెంకటరమణరాజు హైకోర్టులో పోరాడారు. చివరకు ఆయన రాజీ పడాల్సి వచ్చింది. కాగా మొన్నటి ఎన్నికలలో పెద్దిరెడ్డి తన సతీమణి పేరిట ఉన్న,అఫిడవిట్‌లో చూపని 142 కీలక ఆస్తుల వివరాలను పూర్తి ఆధారాలతో, భూరికార్డులతో బోడే రామచంద్రయాదవ్ హైకోర్టుకు సమర్పించారు. అందరూ అనుకున్నట్లుగా పుంగనూరు పరిధిలోని 942ఎకరాల విషయంలోనే మదనపల్లి ఆర్‌డిఓ కార్యాలయంలో రికార్డులు దహనమయ్యాయని భావించడం కొంత వరకు నిజమే అయినా, అసలు విషయం ఇక్కడే ఉంది. బోడే రామచంద్రయాదవ్ హైకోర్టులో వేసిన పిటీషన్‌లోని 142 ఆస్తుల వివరాల మదనపల్లి సబ్‌కలెక్టరేట్ పరిధిలోనే ఉన్నాయని తెలిసింది. ఎన్నికల అఫిడవిట్‌కు సంబంధించి ఈనెల 18న నమోదైన కేసు తీవ్రత కారణంగానే మదనపల్లి రికార్డులు దగ్ధమయ్యాయని బోడే రామచంద్రయాదవ్ పేర్కొన్నారు.

# ప్రజలను పక్కదోవ పట్టించడానికి జగన్ ఢిల్లీ డ్రామాలు

## - ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు

**చిత్తూరు, జులై 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలను ప్రక్కదోవ పట్టించడానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీలో డ్రామాలు చేస్తూ నాటకాలకు తెర తీశారని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు విమర్శించారు. మాజీ సిఎం వైఎస్ జగన్ ఢిల్లీలో చేస్తున్న డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, రాష్ట్రంలో శాంతిభద్రతలు నశించాయని దేశ రాజధాని ఢిల్లీలో మాజీ సిఎం వైఎస్ జగన్ చేసిన ధర్నాను ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తప్పుపట్టారు. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు విలేకరులతో మాట్లాడుతూ మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రాజ్యాంగంతో పాటు ప్రజాస్వామ్య విలువలపై గౌరవం లేదని ఎంపీ విమర్శించారు. రాష్ట్రానికి ఐదేళ్ళ పాటు ముఖ్యమంత్రిగా విధులు నిర్వర్తించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాలంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేదన్న విషయంను గుర్తించాలన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్ నియంతృత్వ పోకడలతో నిరుపేద ప్రజలు ఐదేళ్ళ పాటు అష్టకష్టాలు పడ్డారన్నారు. ప్రస్తుతం ఢిల్లీకి వచ్చి రాష్ట్రంలో శాంతి భద్రతలు లేదని ఆరోపించడం విడ్డూరంగా వుందన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సిఎం హోదాలో రాష్ట్రాభివృద్ధి కోసం ఢిల్లీలో ధర్నా చేసి వుంటే బాగుండేదన్నారు. రాష్ట్రంలో డాక్టర్ సుధాకర్ విషాదకర రీతిలో మృతి చెందినపుడు, డ్రైవర్ సుబ్రమణ్యంను డోర్ డెలవరీ చేసినపుడు అప్పటి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎక్కడ వున్నారని ఆయన నిలదీశారు.

# ప్రజాప్రభుత్వంతో స్వాతంత్ర్యం తెచ్చుకున్న రాష్ట్ర ప్రజలు

## - కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి.. చంద్రబాబు హామీలిచ్చి కన్పించకుండాపోయే వ్యక్తి కాదు!! - కుప్పంలో రెండో రోజు పర్యటనలో నారా భువనేశ్వరి



కుప్పం మండలంపైపాళ్యం గ్రామంలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

**కుప్పం, జూలై 24 ప్రభాతవార్త** ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో కష్టాలు పడిన రాష్ట్ర ప్రజలు ఓట్లేసి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి స్వాతంత్ర్యం తెచ్చుకున్నారని సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా బుధవారం కుప్పం మండలం ఎన్. కొత్తపల్లి, నడిమూరు, పైపాళ్యం, ఉర్ల ఓబనపల్లి, గుడ్లనాయనపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. గత ఎన్నికల్లో తెదేపాకు అత్యధిక మెజార్టీ వచ్చిన పైపాళ ్యం గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు హామీలిచ్చి కన్పించకుండాపోయే వ్యక్తి కాదన్నారు. చంద్రబాబు తమ కుటుంబం కోసం ఆలోచించరని ఆయన ప్రజల మనిషి అని చివరి వరకు ప్రజల కోసమే కష్టపడతారని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంతో పాటు యువతకు ఇరవై లక్షల ఉద్యోగాలు సైతం కల్పించేలా సిఎం చంద్రబాబు పనిచేస్తారన్నారు. వైఎస్సార్సీ పాలనలో అన్ని ప్రభుత్వ శాఖలను ఖాళీ చేశారన్నారు. రాష్ట్రం అప్పులపాలయిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ఐదేళ్లు అన్ని విధాలా నష్టపోయారన్నారు. కల్తీమద్యంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారన్నారు. తెదేపా కార్యకర్తలను పొట్టనపెట్టుకున్నారన్నారు. రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రంగా చేశారని పేర్కొన్నారు. పేదలకు కడుపునింపే అన్న క్యాంటీన్లను వైఎస్సార్సీ పాలనలో రద్దు చేశారన్నారు. మరలా సిఎం చంద్రబాబు నాయుడు ఆగస్టు 15న రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు తెరిపిస్తారన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పడుతున్న కష్టాలు తాను చూశానని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. మహిళలకు సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు తప్పక అమలు చేస్తారని మహిళలకు అన్ని విధాలా రక్షణ కల్పిస్తారన్నారు. చంద్రబాబును 53 రోజులు వైఎస్సార్సీ ప్రభుత్వం జైల్లో నిర్బంధిస్తే రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు రోడ్లపై వచ్చి పోరాడారన్నారు. తెలుగు ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు.

# టిడిపి కార్యాలయానికి క్యూ కట్టిన వైఎస్సార్సీ బాధితులు

## - భూముల సమస్యలపైనే అత్యధిక అర్జీలు

## - ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి 'అనగాని'



బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజల అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి, జూలై 24, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్‌తో కలిసి రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వీటిల్లో అత్యధిక భాగం గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో జరిగిన భూ ఆక్రమణాలు, అక్రమాలకు సంబంధించిన వినతులేఉన్నాయి. తమ భూములను ఆక్రమించుకున్నారంటూ పేదలు, మహిళలు, వృద్ధులు పెద్దసంఖ్యలో వచ్చి వినతులు ఇచ్చారు. అలాగే తమ భూములను 22ఏ కింద చేర్చి అసైన్డ్ భూములు అంటున్నారని, తమకు న్యాయం చేయాలని మరికొంతమంది కోరారు. గ్రామ సహాయకుల సంఘం ప్రతినిధులు మంత్రి అనగానికి కలిసి గత వైసిపి ప్రభుత్వం తమకొస్తున్న డిఏను తొలగించిందని, అంతేకాక చెల్లించిన మొత్తాలను కూడా రికవరీ చేసిందని పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు. విద్య, విద్యుత్, ఇతర శాఖలకు సంబంధించి కూడా వినతులు వచ్చాయి. మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్ని వినతులు స్వీకరించి శాఖల వారీగా విభజించి ఆయా సంబంధిత అధి కారులకు పంపించి చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. పిఠాపురంలో తనకున్న 4 సెంట్ల భూమిని వైసిపి నేత ఆక్రమించుకుని, పెన్సింగ్ వేసి ఇబ్బందులు పెడుతున్నారని రేపల్లె నియోజకవర్గం గూడవల్లికి చెందిన జి.వాణిశ్రీ చెప్పారు. తన తల్లిదండ్రులు తనకు పసుపు కుంకుమ కింద ఇచ్చిన 33 సెంట్ల స్థలంపైన వైసిపి నేతల కన్ను పడ్డాయని ఆ భూమిని చౌకగా కొట్టేసేందుకు తనకు అమ్ముకోనివ్వకుండా గత ఏడాది నుంచి ఇబ్బందులు పెడుతునా నసరని మాచర్లకు చెందిన బత్తుల లక్ష్మి తెలిపారు.

# దూరవిద్య కేంద్రం డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 24, ప్రభాతవార్త :** వర్సిటీలోని దూరవిద్య కేంద్రం ఇన్‌చార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వెంకటేశ్వర్లు, పరీక్షల ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ డి.రామచంద్రన్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్‌లు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఉదయం తాత్కాలిక రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం ఆచార్య వేంకటేశ్వర్లు, ఆచార్య రామచందర్, డాక్టర్ సుధాకర్‌లను ఈ సందర్భంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆచార్య వేంకటేశ్వర్లుకు మాజీ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, ఆచార్య రామచంద్రన్‌కు మాజీ కోఆర్డినేటర్ డాక్టర్ సోమశేఖర్‌లు బాధ్యతలు అప్పగించారు. డైరెక్టర్, కోఆర్డినేటర్లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పదవి అవకాశం కల్పించిన రాష్ట్రప్రభుత్వానికి, తాత్కాలిక విసి ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆర్టీసి ఇడిపై బదలీ వేటు

**విజయవాడ.జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సమస్య పరిష్కారంపై రవాణాశాఖ మంత్రి ఆదేశాలను ఖాతరు చేయని ఏపీఎస్ ఆర్టీసీ ఉన్నతాధికారిపై బదిలీ వేటు పడింది. సమస్య పరిష్కార విషయమై కడప జోన్ ఈడి గిడుగు వెంకటేశ్వరరావుకు మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మూడుసార్లు ఫోన్ చేశారు. ఈడీ లెక్క చేయకపోవడంతో ఆయన తీరుపై మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

విజయవాడ లోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో వెంటనే రిపోర్టు చేయాలని ఆదేశించారు. దీంతో ఈడీపై బదిలీ వేటు వేస్తూ రవాణాశాఖ ముఖ్యం కార్య దర్శి కాంతిలాల్ దండే ఆదేశాలు జారీ చేశారు.

# గత ప్రభుత్వం పోలవరాన్ని గోదాట్లో ముంచింది

## - మంత్రి డాక్టర్ నిమ్మలరామానాయుడు



**విజయవాడ.జూలై24,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరాన్ని గత ప్రభుత్వం గోదాట్లో ముంచిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు, 2014 నుంచి 2019 వరకు పోలవరంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు 34 సార్లు పర్యటించారు అన్నారు. ఆయన హయాంలో 72 శాతం పోలవరాన్ని పూర్తి చేశారు. కానీ 2019 లో వైసీపీ అధికారంలోకి వచ్చి రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరాన్ని గోదాట్లో ముంచింది అని ఆరోపించారు. రివర్స్ ట్రెండింగ్ వల్ల 3500 కోట్ల రూపాయల అదనపు భారం పడింది అని విమర్శించారు. ఏజెన్సీలను మార్చొద్దని పోలవరం ప్రాజెక్టు అథారిటే చెబుతున్నా అప్పటి ప్రభుత్వం పెడ చెవిన పెట్టి రివర్ టెండరింగ్ కి వెళ్ళింది. ఫలితంగానే పోలవరం నిర్మాణం ప్రమాదంలో పడింది అని మంత్రి రామానాయుడు తెలిపారు. ఇక నిర్మాణ ఏజెన్సీల పర్యవేక్షణ లేకపోవడంతో 2020లో వచ్చిన వరదలు పోలవరాన్ని ముంచేశాయని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. 2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వంలో కేవలం రెండు శాతం మాత్రమే పోలవరం పనులు జరిగాయి టీడీపీ ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులకు పెద్దపీట వేస్తే వైసీపీ ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టును విధ్వంసం చేసింది. జలకళతో కళకళలాడే పులిచింతలలో నేడు అర టీఎంసీ కూడా నీరు లేని పరిస్థితికి వెళ్లింది. గుండ్లకమ్మ గేట్లు కూడా పెట్టలేని పరిస్థితిలో గత ప్రభుత్వం పని చేసింది. నీటిపారుదల శాఖలో 18 వేల కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నాయి. అవి చెల్లిస్తే తప్ప కొత్త పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రారు అని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

# కోటిపల్లి నరసాపురం రైల్వేలైన్ పూర్తిచేయాలి

## - లోక్‌సభలో గళమెత్తిన ఎంపి హరీష్‌మాధుర్



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, జూలై 24, (ప్రభాత వార్త) :** కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని అమలాపురం ఎంపి గంటి హరీష్ మాధుర్ కోరారు. బుధవారం లోక్‌సభలో ఆయన గళం వినిపించారు. దశబ్దాలుగా కోనసీమ ప్రాంత ప్రజలు ఈ వంతెన కోసం రైలు కూత కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. తన తండ్రి దివంగత లోక్‌సభ స్పీకర్ జిఎంసి బాలయోగి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడ్డారని ఆయన ఆశయం అయిన కోనసీమ రైల్వే ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పూర్తి చేయాలన్నారు. సుమారు 20 లక్షల ప్రజలు అవసరాలు తీరతాయని పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సర్వతోముఖాభి వృద్ధికి కేంద్రం సహకారం అందించాలని కోరారు.

# తిరుమల సమాచారం

## నాణ్యమైన బియ్యం సరఫరా చేయండి

### - అన్నప్రసాదాల రుచి పెంపుకు కృషి :ఇఒ శ్యామలరావు



**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో నిత్యం అక్షయపాత్రలా తయారు చేస్తున్న అన్నప్రసాదాలు మరింత రుచి పెంచేందుకు రైస్‌మిల్లర్లు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని టిటిడి ఇఒ జె.శ్యామల రావు కోరారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన రైస్‌మిల్లర్లు ఆ దిశగా బియ్యం సేకరణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించడంలో దోహదపడే అంశాలను ఇవ్వాలని సూచించారు. తద్వారా టెండర్లకు ఆహ్వానించే సమయంలో వాటిని చేర్చవచ్చని అన్నారు. అన్నం రుచిని పెంచేందుకు రైస్ మిల్లర్లు పలు సూచనలు చేశారు. బుధవారం ఉదయం టిటిడి పరిపాలన భవనంలో సమావేశంమందిరంలో టిటిడికి బియ్యం సరఫరా చేస్తున్న రైస్‌మిల్లర్లతో సమావేశమయ్యారు. టిటిడి జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్రకుమార్, ప్రత్యేక అధికారి కేటరింగ్ శాస్త్రి, ఈఈ ప్రొక్యూర్‌మెంట్ మురళీకృష్ణ, ఉభయ తెలుగురాష్ట్రాల రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో వంట పాత్రలు అత్యాధునికంగా ఏర్పాటు చేయాలని ఇఒ దృష్టికి తీసుకెళ్ళారు. అన్న ప్రసపాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5 టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5 టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

## శ్రీవారి సన్నిధిలో విద్యాదీశతీర్థస్వామి



**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** చాతుర్మాసదీక్షలో భాగంగా బుధవారం ఉదయం ఆలయం వద్దకు ఉడిపి పాలిమర్‌మఠం పీఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి శిష్యులతో కలసి చేరుకున్నారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వాగతం పలికారు.

విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలి

### - వెంకన్న దర్శనంలో గవర్నర్ రాధాకృష్ణన్



**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు అంతా శుభాలు కలగాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలంగాణా రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ తెలిపారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన స్వామివారికి మొక్కులు తీర్చుకున్నామని తెలిపారు. ఉదయం ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులతో అందరికీ మంచిజరగాలి

### - శ్రీవారిసేవలో జెన్‌కో ఎండి చక్రధర్‌బాబు



**తిరుమల,జులై 24 ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవమ్ శ్రీవేంక టేశ్వర స్వామి ఆశీస్సు లతో తెలుగు ప్రజ లకు శుభాలు కల గాలని స్వామి వారిని ప్రార్థించినట్లు జెన్‌కో ఎండి చక్రధర్ బాబు తెలిపారు. బుధవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న భారత క్రికెటర్ ప్రసిద్ధ కృష్ణ



**తిరుమల,జులై 24ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు భారత క్రికెటర్ ప్రసిద్ధ కృష్ణ తెలిపారు. బుధవారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామివారిని ఉదయం విఐపి బ్రేక్‌లో దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆడికృత్తిక ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం

**శ్రీకాళహస్తి, జూలై 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయంగా బాబుఅగ్రహారంలోని విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆడికృత్తిక బ్రహో ్మత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లును అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఉత్సవాలు ఈనెల 24వ తేదీ నుంచి ఆగస్టు 3 వరకు జరుగుతాయి. ఈనేపథ్యంలో బుధవారం రాత్రి చెంగల్వరాయస్వామి ఆలయంలో అంకురార్పణ పూజలు జరిగాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్‌వియస్ఎన్ మూర్తి సంకల్పంతో కార్యక్రమాలు జరిగాయి. ఆడికృత్తిక ప్రధాన ఉత్సవాలు ఈనెల 28 ఆదివారం భరణి, 29 సోమవారం ఆడికృత్తిక, 30న తెప్పోత్సవం, 31 కళ్యాణోత్సవం కార్యక్రమాలు ఉంటాయని ఆలయ ఇఓ ఎస్‌వి యస్ఎన్ మూర్తి బుధవారం తెలిపారు. ఇప్పటికే ఉత్సవాలకు సంబందించి ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఆడికృత్తిక పర్వదినంరోజున స్వామివారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాట్లు చేస్తున్నారు.

కేంద్ర హిందీ డైరక్టరేట్
విద్యా మంత్రిత్వ శాఖ

ప్రవేశ ప్రకటన : 2024-25

ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా హిందీ నేర్చుకోవడం

హిందీ కరస్పాండెన్స్ కోర్స్‌లకు రిజిస్ట్రేషన్ నిమిత్తం దరఖాస్తులు కోరబడుతున్నవి.
ఫీజు : ఆన్‌లైన్ డిజిటల్ పద్ధతి లేదా IPO లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ మాత్రమే.

| కోర్సు | ఫీజు | |
|---|---|---|
| | భారతీయ కరెన్సీలో | విదేశీ కరెన్సీలో |
| సర్టిఫికెట్/డిప్లమా | రూ.50/- | $ 50 లేదా సమానంగా |
| అడ్వాన్స్ డిప్లమా | రూ.200/- | $ 200 లేదా సమానంగా |

- డైరక్టర్, సెంట్రల్ హిందీ డైరక్టరేట్ పేరిట ఫీజు చెల్లించవలసివుంది.
- దరఖాస్తు పద్ధతి : వివరమైన ప్రాస్పెక్టస్ కొరకు వెబ్‌సైట్ www.chd.education.gov.in కు దయచేసి లాగ్ ఆన్ అవ్వండి.
- విచారణలకు లేదా మరింత సమాచారానికి, దయచేసి ఇ-మెయిల్ ccchdadmission@gmail.com చేయండి.

cbc 21252/12/0002/2425

వార్త

ఓర్పు చేదుగానే ఉంటుంది, దాని ఫలితం మాత్రం మధురంగా ఉంటుంది.

-రూసో

# అప్పుల సాగులో అన్నీ తిప్పలే!


'తల్లి గర్భమునుండి ధనముతేడెవ్వడు, వెళ్లిపోయేటప్పుడు వెంటరాదు, లక్షాధికారైన లవణమన్నమే కానీ, మెరుగు బంగారం మింగబోడు, విత్తమార్జన చేసి విర్రవీగుటే కానీకూడబెట్టిన సొమ్ము కుడువబోడు, పొందుగా మరుగైన భూమిలోపల పెట్టి దానధర్మము లేక దాచి దాచి తుదకు దొంగలకిత్తురో, దొరలకవునో తేనె జుంటీగలీయ్యవా తెరువరులకు అని'నరసింహ శతకకారుడు ఏనాడో చెప్పాడు. ఇందులోని అర్థంపరమార్థం పట్టించుకునేవారు రానురాను తగ్గిపోతున్నారు. డబ్బు సంపాదనే ఏకైక లక్ష్యంగా జీవనం సాగించేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈ సంపాదన ఆరాటంలో మంచి,చెడు, నీతినియమాలుఅన్నీ వదిలేస్తున్నారు. మానవతా విలువలు, నైతిక విలువలు అడుగంటిపోతున్నాయి. అందుకే స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా లక్షలాదికోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆ ఫలాలు చేరవలసిన వారికి ఇంకా చేరడంలేదనేచెప్పొచ్చు. ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల్లో నాలుగోవంతు లబ్ధిదారులకు చేరినా దేశం ఎంతో అభివృద్ధిచెంది ఉండేదని, దారిద్ర్యం రూపుమాపేదని కేంద్ర పెద్దలే గతంలో సెలవిచ్చారు. నిన్న మంగళవారం పార్లమెంట్‌లో దేశ ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ నలభైఎనిమిది లక్షల ఇరవైఎనిమిది వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ప్రతి యేడాది ఇంచుమించు అదేస్థాయిలో ప్రవేశపెడుతున్నారు. నిధులన్నీ వెచ్చిస్తున్నారు. అంచనా మేరకు ఆదాయం రాకపోతే అప్పులు తెచ్చిపెడుతున్నారు. అయినాఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదన్నది అందరికి తెలుసు. ఆ కోట్లాది ధనం ఏమైపోతున్నదో, లోపం ఎక్కడున్నదో సామాన్యులకు అర్థం కావడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా అరకొర వసతులతో గ్రామాల్లోనే ఉంటూ జీవనం సాగిస్తున్న కల్లాకపటం ఎరుగని కోట్లాది మంది రైతుల పరిస్థితిఏమాత్రం ఆశాజనకంగా లేదు. ప్రకృతి కూడా రైతుపై పగబట్టినట్లు వ్యవహరిస్తున్నది. అతివృష్టి,అనావృష్టితో రైతులు అతలాకుతలమవుతున్నారు. అలాని పాలకులు వ్యవసాయంపట్ల ఏమీ చేయడం లేదని చెప్పడంలేదు. అటు కేంద్రప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నోపథకాలు ప్రవేశపెట్టి లక్షలాది కోట్లు వెచ్చించారు. నిన్నటి బడ్జెట్‌లోకూడా 1.52 లక్షల కోట్ల రూపాయలు వ్యవసాయానికి దాని అనుబంధ విభాగాలకు కేటాయించారు. సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. రుణమాఫీ, రైతుబంధు, రైతుభరోసా లాంటి కార్యక్రమాలు తెలుగు రాష్ట్రాల్లో జరుగుతూనే ఉన్నాయి. ఇంత చేస్తున్నా ఇన్ని ప్రోత్సాహకాలు అందిస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఎందుకు జరుగుతున్నది? మూలాల్లోకి ఎందుకు వెళ్లడంలేదు? అన్నింటికంటే ముఖ్యంగా సకాలంలో రుణసహాయం అందించడంలో విఫలమవుతున్నారని చెప్పొచ్చు. అధికశాతం రైతులు ఇప్పటికీ ప్రైవేట్ వడ్డీలపైనే ఆధారపడుతున్నారు. రైతులు చేస్తున్న ప్రతి వెయ్యి రూపాయల అప్పులో సగానికిపైగా వడ్డీ వ్యాపారుల నుంచే తెచ్చుకుంటున్నారు. వడ్డీల విషయం చెప్పాల్సిన పనిలేదు. నలభై శాతం మంది రైతులకు పైగా సాధారణ వడ్డీకి అప్పులు లభిస్తుండగా 15శాతం మంది చక్రవడ్డీలకు తెచ్చుకుంటున్నారు. రైతులకు రుణసహాయం అందించడం కోసమే ఏర్పాటైన సహకారరంగం రాజకీయ జోక్యంతో కుదేలైపోతున్నది. ఇదంతా ఒకఎత్తు అయితే వ్యవసాయరంగాన్ని నకిలీ నాసిరకం విత్తనాలు సంక్షోభంలో నెట్టివేస్తున్నాయి. వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలు నకిలీవో నాసిరకమో అయితే పంట దిగుబడి వచ్చేసమయంలో ఈవిషయం బయటపడితే అప్పటికే పెట్టుబడి, శ్రమంతా చేసిన అన్నదాతలు కుప్పకూలిపోతున్నారు. ఈ విత్తనాలే కాదు ఎరువులు, క్రిమిసంహారక మందుల్లో నాసిరకం పెరిగిపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వీటిని అరికట్టడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే సమాజంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేరే చెప్పక్కర్లేదు. ఈ పరిణామాలు లోకంపోకడ తెలియని అమాయక బక్క రైతులపై పడుతున్నది. ఈ ఆటుపోట్లను తట్టుకొని పంటలు చేతికి వచ్చినతర్వాత అమ్ముకోవడం కూడా ఇటీవల కాలంలో గగనమైపోతున్నది. గిట్టుబాటు ధర పెద్ద సమస్యగా మారింది. రైతుల సంక్షేమం కోసం ఏర్పాటు అయిన మార్కెట్ కమిటీల్లో అధికశాతం దళారుల ప్రయోజనాలను కాపాడుతున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే గత మూడు, నాలుగు దశాబ్దాలుగా వ్యవసాయరంగాన్ని పాలకులు నిర్లక్ష్యంచేశారనే చెప్పొచ్చు. మనదేశ భూభాగంలో నలభైఆరు శాతానికిపైగా వ్యవసాయోగ్యమైనదనే అంచనా. చైనా వంటి దేశాల్లో పది, పదకొండు శాతం మించిలేవు. పారిశ్రామికంగా సాఫ్ట్‌వేర్ వంటి సేవలపరంగా ఎంత అభివృద్ధిసాధించినా ఇప్పటికీ భారత్‌లోనూటికి అరవై శాతం మందికిపైగా గ్రామాల్లో వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ కేంద్ర పెద్దలు అగ్రభాగంలో అధికశాతాన్ని విస్మరించి ముప్పై, నలభైశాతం ప్రజల మీదనే కేంద్రీకరిస్తున్నారనే విషయం బడ్జెట్ కేటాయింపులు పరిశీలిస్తే అర్థమవుతుంది. మొత్తం మీద రైతులకు ఖర్చుపెరిగి రాబడితగ్గి అప్పులపాలవుతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉన్నదని గ్రామస్వరాజ్యం సాధించిన రోజే నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే.

కోపం ఒక ఘనత అనుకొని, లాభం అనుకుని దానికి లొంగిపోయిన వారికి అందువల్ల కలిగే కీడు అనుభవించక తప్పదు.



తిరువళ్లువర్

మీరు విసుగు చెందినట్టు ముఖం వ్రేలాడేస్తేనే మీరు విసుగు చెందుతారు. మీరు శక్తిని చూడగలిగితే మీరు ఉత్సాహంగా ఉండగలరు.



సిడ్నీస్మిత్

# ప్రజావాక్కు



## ప్రజలకు అన్నీ తెలుసు!

రాష్ట్ర ముఖ్యమంత్రి వైకాపా అక్రమాలు ప్రజలకు తెలియాలిఅంటూ ప్రతిసమావేశంలో చెబుతున్నారు. వైకాపా అక్రమాలు తెలిసే ప్రజలు వైకాపాను ఎన్నికల్లో తిరస్కరించారు. గత అయిదు సంవత్సరాలుగా మీడియాలో వైకాపా అక్రమాలపై పలు కథనాలు ఆధారాలతో సహా ప్రచురించారు. ఇంకా వెలుగుచూస్తూనే ఉన్నాయి. ఆ అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, దోచుకున్న ప్రజల సంపదను రాబట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇంకా ముఖ్యమంత్రి ప్రతి రోజూ పాత చింతకాయ పచ్చడిలా ప్రజలకు తెలియాలి అనడం అర్థరహితం. ప్రభుత్వం ప్రజాధనానికి ధర్మకర్త. రాష్ట్రంలో చట్టాలే కాదు, కనీసం సీసీ కెమెరాలు కూడా పనిచేయడంలేదు. ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్లు తగలబడుతున్నాయంటే ప్రభుత్వ అసమర్థతకు అద్దంపడుతున్నది. కేవలం అభివృద్ధి సంక్షేమమే కాదు, ప్రజలు సుపరిపాలన కోరుకుంటున్నారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిలా

## విరుద్ధ నిర్ణయం

గ్రాట్యుటీ చెల్లింపు సవరణ చట్టం 2018 నుండి అమలులోకి వచ్చింది. ఈ సవరణ ప్రకారం గ్రాట్యూటీ చెల్లింపును పది లక్షల గరిష్ట పరిమితి నుండి 20లక్షలకు గరిష్ట పరిమితికి పెంచారు. కానీ కేంద్రప్రభుత్వ నిర్ణయం ప్రకారం పెంపుదల చేసినగ్రాట్యుటీ చెల్లింపులను 2016 నుండి కేంద్రరాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 2017 నుండి పబ్లిక్ సెక్టార్ అధికారులకు, 2018నుండిఇతరఉద్యోగులకు వర్తింప చేస్తున్నారు. దీని ప్రకారం 2017 నుండి కోల్ ఇండియా సింగరేణి రిటైర్డ్ అధికారులకు 2018 నుండి రిటైర్డ్ ఉద్యోగులకు పెంచిన గ్రాట్యుటీ 20 లక్షలు వర్తింప చేస్తున్నారు. ఈ నిర్ణయం భారత రాజ్యాంగ సహజ సూత్రాలకు విరుద్ధంగా ఉంది.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

## స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సరికాదు

ఒకబాధ్యతగల ఆఫీసర్‌గా ప్రభుత్వయంత్రాంగంలో ఉన్న స్మితాసబర్వాల్ దివ్యాంగుల రిజర్వేషన్ల గురించి అలాగే వారు సివిల్ సర్వీసెస్‌కి అర్హులు కారు అని ఆమె చేసిన మాటలుసిగ్గుచేటు. వ్యవస్థలో జరిగిన ఒకతప్పును దృష్టిలో పెట్టుకొని పూర్తిగా వ్యవస్థని నిందించడం వికలాంగులపట్ల వివక్షతను చూపడమనేది అజ్ఞానమని చెప్పాలి.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేట జిల్లా

## ఇది ప్రభుత్వ వైఫల్యమే!

మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లదహనం ప్రభుత్వ ఉదాసీనతకు, వైఫల్యానికి అద్దంపడుతుంది. మూడు సంవత్సరాల క్రితం నెల్లూరు కోర్టులో ఫైళ్ల దొంగతనం, దాని ఆచూకీ, ఇంతవరకు తేలని వైనం, ఆ దొంగతనం వెనుక ఎవరు ఉన్నారన్న విషయాన్ని పాలకులు విస్మరించడం ఆశ్చర్యంగా ఉంది. అలాగే ఇరవై రోజుల క్రితం విజయవాడలో కూడా కాలుష్య నియంత్రణమండలి,మైనింగ్‌శాఖకు చెందినఫైళ్లను తగల బెట్టారు. ఇంకా పలుశాఖల్లో కీలక దస్త్రాలు కనపడని వైనాలు వెలుగు చూస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సీసీ కెమెరాలు పని చేయకున్నా పట్టించుకునే నాథుడేలేడు. పరిస్థితి తీవ్రతను గుర్తించకపోవడం మంత్రుల వైఫల్యంగానే భావించాలి. ఇదేపరిస్థితి కొనసాగితే మంత్రులు,ప్రభుత్వం కూడా అభాసుపాలవుతుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## పెనాల్టీ వేయాలి

పర్యావరణ రక్షణ,శుభ్రత అని ఎంతోగొప్పగా అందరూ మాట్లాడుతూ ఉంటారు. కానీ ముఖ్యంగా కెపిహెచ్‌బి కాలనీలో ఏ ప్లాట్‌లో ఏపని చేసినా అంటే డ్రైనేజీ బాగు చేయించినా, పెయింట్స్ వేయించినా, వాటర్‌పైపులు బాగు చేసే సందర్భంలో నైనా రోడ్లను అడ్డగోలుగా తవ్వేసి వాటిని అలాగే వదిలేసిన సందర్భం అయినా, యధేచ్ఛగా తీసేసిన వేస్ట్ మెటీరియల్ అలాగే రోడ్లపై వదిలేయడం వల్ల ఎంతో దుర్వాసనాలతోపాటు ఈ వర్షాకాలంలో పరిస్థితి మరీ దిగజారుతోంది. కఠిన నిర్ణయాలు ఒక్కోసారి మంచి ఫలితాలు ఇస్తాయి. ఇలా వేస్టేజీ రోడ్లపై వేసే వారికి పెనాల్టీ వేయాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## విద్యకు నిధులు తగ్గింపు సరికాదు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ వార్షిక బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులను భారీగా తగ్గించారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.1.29లక్షల కోట్లు కేటాయించగా ఈసారి మరింత పెంచి నిధులను కేటాయించాల్సిందిపోయి రూ.9వేల కోట్లు తగ్గించి రూ.1.20 లక్షల కోట్లు మాత్రమే కేటాయించడం సరికాదు. విశ్వవిద్యాలయాల నిధుల సంఘం నిధుల్లో భారీగా కోత పడింది. గతయేడాది బడ్జెట్‌లో రూ.6,409 కోట్లు కేటాయించగాఈసారి కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే ప్రతిపాదించారు. అంటే 61 శాతం నిధులు తగ్గిపోయాయి. ఈ నిర్ణయం యూనివర్సిటీ పరిశోధన విభాగంపైప్రభావం చూపనుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి,నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కౌలు రైతుకు రుణం అందేనా?

**రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పెట్టుబడి సాయం పథకాన్ని అన్నదాత సుఖీభవ పథకంగా మార్చింది. ఇంతవరకు విధివిధానాలు ప్రకటించలేదు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో రూ.6వేలు పెట్టుబడి సాయం కౌలు రైతులకు ఇవ్వలేదు. కౌలు రైతులు కాడి కిందపడవేస్తే ఆహార సంక్షోభమే. ప్రభు త్వాలు ఈ వాస్తవాన్ని గమనించాలి. అయితే ఆచరణలో అంగీకరిస్తున్న అమలులోమాత్రం అందుకు తగిన విధంగా చర్యలు ఉండడంలేదు. కౌలు రైతులు కూడా ప్రభుత్వాలు తమకు సాయం చేస్తాయని ఎదురుచూస్తే మోస పోవడం తప్ప మిగిలేదేమీ లేదు.పోరాడితేనే చట్టం వచ్చింది. పోరాడితేనే కాస్తరుణం, నష్టపరిహారం సాధించుకున్న అనుభవాలు ఉన్నాయి. కౌలు రైతుల రక్షణకు సంఘటితమే మార్గం.**

**కె.శ్రీనివాస్**

ఆంధ్రప్రదేశ్‌లో 25 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. రాష్ట్రంలో సాగు భూమిలో 50 శాతంపైగాసాగు చేస్తున్నది కౌలు రైతులే. ఆహారపంటల సాగులో అత్యధిక వాటా వీరిదే. రాష్ట్రంలో వ్యవసాయాన్ని తమ భుజస్కంధాలపై మోస్తున్న అన్నదాతలైన కౌలు రైతులకు ప్రభుత్వాల నుండి సాయం అందడం లేదు. పంట పండించేది, పెట్టుబడి పెట్టేది, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయేది, చివరకు వ్యవసాయ నష్టాలతో అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నది కూడా కౌలు రైతులే. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం తమను ఆదుకుంటుందని కౌలు రైతులు ఎదురుచూస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వం కాలంలో కౌలు రైతులకు అన్యాయం జరిగింది. పాత కౌలు చట్టాలను రద్దు చేసి 2019 పంట సాగుదారు హక్కు చట్టం తీసుకువచ్చింది. ఈ చట్టంలో పొందుపరిచిన నిబంధనలు కౌలు రైతుల పాలిట శాపంగా మారాయి. 11నెలలకు సంబంధించి కౌలు ఒప్పంద పత్రాలపై భూయజమాని సంతకం చేస్తేనే కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు (సిసిఆర్ కార్డులు) ఇస్తామని చెప్పడంతో గత ఐదు సంవత్సరాలుగా కౌలు రైతులకు ప్రభుత్వ గుర్తింపు లభించలేదు. అరకొరగా పంట సాగుదారు హక్కుపత్రాలు ఇచ్చి చేతులు దులుపుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా దెబ్బతిన్న పంటలకు ఇచ్చిన ఇన్‌పుట్స్ సబ్సిడీ కానీ, పంటల బీమా పరిహారం కానీ కౌలు రైతులకు దక్కలేదు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో కౌలు రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత ఆత్మహత్యలు చేసుకున్న కొంతమంది కౌలు రైతు కుటుంబాలకు కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ప్రకృతి వైపరీత్యాలను సైతం లెక్కచేయకుండా పంటల సాగులో పోరాడుతూ మెరుగైన దిగుబడులు సాధిస్తున్న కౌలు రైతులు తమ హక్కులను సాధించుకోవడంలో వెనుకబడిపోతున్నారు. ప్రభుత్వాలు తమను ఆదుకుంటాయని ఆశతో ఎదురు చూస్తూ మోసపోతున్నారు. 2014లో అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేసింది. అయితే రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తానని హామీ ఇచ్చి అమలులో అనేక కొర్రీలు పెట్టి రైతు రుణమాఫీని కుదించింది. రూ.50వేల వరకు ఒకే విడతగా మాఫీ చేసి, ఆపై రూ.1.5 లక్షల వరకు ఐదు విడతలుగా రుణమాఫీ చేస్తానని చెప్పి మూడు విడతలు మాత్రమే రుణమాఫీ అమలు చేసింది. చంద్రబాబు ప్రభుత్వం చేసిన ఈ రుణమాఫీలో రైతు మిత్ర, జాయింట్ లయబులిటీ గ్రూపుల ద్వారా కౌలు రైతులు తీసుకున్న రుణాలకు రుణమాఫీ పథకం అమలు కాలేదు. సర్వే నెంబరు ప్రాతిపదికన రుణమాఫీ పథకాన్ని అమలు చేశారు. 95 శాతం మంది భూ యజమానులు తమ భూములను కౌలుకు ఇచ్చిన తామే పంటలు సాగు చేసినట్లుగా పంట రుణాలు బ్యాంకుల ద్వారా తీసుకుంటున్నారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన సర్వే నంబరు నిబంధనతో పంటలు సాగు చేయని భూ యజమానుల రుణాలే మాఫీ అయ్యాయి. కౌలు రైతులకు మొండిచేయి మిగిలింది. రుణమాఫీ కోసం కౌలు రైతులు ఎదురుచూడటంతో అపరాధ వడ్డీతో అప్పు తడిసిమోపడయింది. బ్యాంకర్లు కౌలు రైతులను నానా రకాలుగా ఇబ్బందులకు గురిచేసి వన్‌టైం సెటిల్మెంట్ పేరుతో తిరిగి అప్పులు కట్టించుకున్నారు. ప్రస్తుతం ఓటిఎస్ పేరుతో ఐదారు సంవత్సరాలుగా కౌలు రైతులకు బ్యాంకులు అప్పులు ఇవ్వడం లేదు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా కౌలు రైతుల సంక్షేమాన్ని విస్మరించింది. ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన పంటసాగుదారు హక్కు చట్టం



తో కౌలు రైతులు పెనంనుండి పొయ్యిలో పడ్డారు. అంతకు ముందు తీసుకున్న పంట రుణాలే తప్ప వైసీపీ ప్రభుత్వ కాలంలో కౌలు రైతులకు అదనంగా రుణం వచ్చింది ఏమీ లేదు. 2020-21లో రూ.1054 కోట్లు, 2021-22లో రూ.1744కోట్లు, 2022-23లో రూ.1566కోట్లు, 2023-24లో రూ.1676 కోట్లు కౌలు రైతులకు పంట రుణాలు ఇచ్చినట్లుగా బ్యాంకర్లు లెక్కలు చెబుతున్నారు. ఆచరణలో ఇవన్నీ గతంలో తీసుకున్న పంటరుణాలను రెన్యువల్ చేసుకున్నవే. 2024-25కు రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో కౌలు రైతులకు రూ.4వేలకోట్లు రుణ లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి రూ. 2.64 లక్షల కోట్లు రుణలక్ష్యం కాగా ఇందులో రూ.1.66 లక్షల కోట్లు పంట రుణలక్ష్యంగా ప్రకటించారు. రాష్ట్రంలో 50 శాతం భూములు సాగుచేస్తున్న కౌలు రైతులకు రూ. 4వేల కోట్లు ప్రకటించి గొప్ప కేటాయింపులుగా ప్రచారం చేసుకుంటున్నారు. ఇది మొత్తంపంట రుణలక్ష్యంలో కేవలం 3.5 శాతం మాత్రమే. రిజర్వు బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం ఎటువంటి హామీ లేకుండా రూ.1.5 లక్షల వరకు పంట రుణాలు ఇచ్చే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన ఏలూరు జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి మాట్లాడుతూ భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఇవ్వాలని, జిల్లా రుణప్రణాళిక రూ.7,300కోట్లలో జిల్లాలో 75శాతం భూములు సాగుచేస్తున్న కౌలు రైతులకు పంట రుణ లక్ష్యాన్ని రూ. 250 కోట్ల నుండి రూ.2వేల కోట్లకు పెంచాలని ఆదేశాలిచ్చారు. కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు మాత్రం భూ యజమాని అంగీకారం లేకుండా ఇవ్వడం లేదు. గత ప్రభుత్వంలో ఇచ్చినట్లుగానే రైతు సేవా కేంద్రాల ద్వారా కౌలు ఒప్పంద పత్రాలపై భూయజమాని సంతకాలు సిసిఆర్ కార్డులు ఇస్తున్నారు. భూయజమాని పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్‌లు అడుగుతున్నారు. భూ యజమాని అనుమతి లేకుండా కౌలు రైతులకు గుర్తింపుకార్డులు ఇస్తేనే బ్యాంకుల్లో రుణం పొందడానికి వీలవుతుంది. బ్యాంకర్లు ఒక సర్వే నెంబర్‌పై ఒకరికి మాత్రమే పంట రుణం ఇవ్వాలని నిబంధన ఉందని, అదే సర్వే నెంబర్‌పై మరొకరికి కౌలు రైతుకు రుణం ఇవ్వడం సాధ్యం కాదని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో భూ యజమానులకు ఇస్తున్న పంట రుణాలను పంటేతర రుణాలుగా మార్చాల్సిన అవసరంఉంది. పంటరుణాలు మాత్రం వాస్తవ సాగుదారులకే ఇచ్చేలా నిబంధనలు మార్చాలి. 2019పంట సాగుదారుహక్కు చట్టంలో మార్పులు తీసుకురాకుండా ముఖ్యమంత్రి చెప్పినా, మంత్రి చెప్పినా కౌలు రైతులకు న్యాయం జరిగే పరిస్థితి లేదు. కౌలు రైతులకు అనుకూలంగా చట్టంఉన్నప్పుడే కార్డులు అందలేదు. భూయజమానుల ఇష్టాయిష్టాలకు వదిలేస్తేకౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందే పరిస్థితి లేదు. 2011 భూ అధీకృత సాగుదారు చట్టం కానీ, 2019 పంట సాగు ద్వారా హక్కు చట్టం కానీ భూ యజమానుల భూమి హక్కుకు పూర్తి గ్యారెంటీ కల్పించాయి. అయితే భూమి కోల్పోతామని భూ యజమానులు భయపడుతున్నట్లుగా చిత్రీకరిస్తున్నారు. వాస్తవం ఇది కాదు. పంటలు సాగు చేయకుండా కౌలుతో పాటు పంట రుణాలు,నష్టపరిహారాలు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న పెట్టుబడి సాయం, ఇతర వ్యవసాయ సబ్సిడీలు పొందుతున్న భూ యజమానులు వాటిని కోల్పోతామని మాత్రమే భయపడుతున్నారు. కౌలువ్యవసాయం చేస్తున్న కౌలు రైతుకు ఆచరణలో గడ్డికూడా మిగలడం లేదు. రైతుగా గుర్తింపు పొందవచ్చు. కాస్త అప్పు పుడుతుంది అని మాత్రమే కౌలు వ్యవసాయం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఉపాధి మార్గం లేక అనివార్యంగా కౌలు వ్యవసాయం చేయవలసి వస్తోంది. చివరికి అప్పులు,ఆత్మహత్యలే బహుమానంగా మిగులుతున్నాయి. ప్రభుత్వాలు కౌలు రైతులకి చేసే మేలు చాలా తక్కువ. ప్రచారం మాత్రం చాలా ఎక్కువగా చేసుకుంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పెట్టుబడి సాయం పథకాన్ని అన్నదాత సుఖీభవ పథకంగా మార్చింది. ఇంతవరకు విధివిధానాలు ప్రకటించలేదు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో రూ.6వేలు పెట్టుబడి సాయం కౌలు రైతులకు ఇవ్వలేదు. కౌలు రైతులు కాడి కిందపడవేస్తే ఆహార సంక్షోభమే. ప్రభుత్వాలు ఈ వాస్తవాన్ని గమనించాలి. అయితే ఆచరణలో అంగీకరిస్తున్న అమలులో మాత్రం అందుకు తగిన విధంగా చర్యలు ఉండడం లేదు. కౌలు రైతులు కూడా ప్రభుత్వాలు తమకు సాయం చేస్తాయని ఎదురుచూస్తే మోసపోవడం తప్ప మిగిలేదేమీ లేదు. పోరాడితేనే చట్టం వచ్చింది. పోరాడితేనే కాస్తరుణం, నష్టపరిహారం సాధించుకున్న అనుభవాలు ఉన్నాయి. కౌలు రైతుల రక్షణకు సంఘటితమే మార్గం. ●

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు 2030కి సాధించగలమా!

**డి.జె.మోహన్‌రావు**

నీతి ఆయోగ్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (యస్డిజి) ఇండియా ఇండెక్స్ 2023-24ని విడుదల చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఎదురుగాలులు ఉన్నప్పటికీ భారతదేశం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలదిశగా పురోగమిస్తోందనిపేర్కొంది. ఇండియా ఇండెక్స్ అనేది సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై జాతీయ పురోగతిని కొలవడానికి ఉపయోగించే ప్రధాన సాధనం. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అనేవి 2030 నాటికి ప్రపంచంలోని బహుముఖ రంగాలలో పేదరికాన్ని రూపుమాపడానికిసమస్త విశ్వ శ్రేయోసమృద్ధి కోసం ఒక సమానమైన, న్యాయమైన, సురక్షితమైన ప్రపంచాన్ని రూపొందించడానికై తీసుకొన్న ఒక దృఢమైన సార్వత్రిక ఒప్పందం. మన ప్రపంచాన్ని రూపాంతరం చేయడంలో ఈ 17సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, 169 నిర్దేశిత లక్ష్యాలు ఒక భాగం. సుస్థిర అభివృద్ధి కొరకు 2030 అజెండా 2015 సెప్టెంబరులో జరిగిన చారిత్రాత్మక ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమ్మేళనంలో 193 సభ్యరాజ్యాలచే స్వీకరించబడి 2016జనవరి 1వ తేదీ నుండి అమలులోకి వచ్చింది. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన లక్ష్యాలను ప్రతిపాదికగా తీసుకొని నీతి ఆయోగ్ రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను మదింపు చేస్తుంది. ఈ పదిహేడు లక్ష్యాల్లో పేదరికాన్ని నిర్మూలించడం, ఆకలి బాధలను నివారించి ఆహార భద్రతను కల్పించి పోషకత్వాన్ని మెరుగుపర్చడం, ఆరోగ్య సంరక్షణ జీవన ప్రమాణాలు పెంపు, నాణ్యమైన లింగ సమానత్వంసాధించి మహిళా సాధికారతను పెంపొందించడం,అందరికీ తాగునీటి వసతినికల్పించడం, పారిశుద్ధ్యాన్ని పెంపొందించడం, అందరికీ అందుబాటులో ఉండే విధంగా చౌకగా సుస్థిర శక్తివనరులు అందించడం, గౌరవప్రదమైన ఉపాధి ఆర్థిక వృద్ధి, పరిశ్రమలు ఆవిష్కరణలు మౌలిక సదుపాయలు, అసమానతల తొలగింపు, సుస్థిర నగరాలు సమూహాలు, బాధ్యతాయుతమైన వినియోగం ఉత్పత్తి, వాతావరణ పరిరక్షణ, సముద్ర జలజీవుల పరిరక్షణ, నేలపై జీవుల పరిరక్షణ, శాంతి న్యాయం బలమైన వ్యవస్థలు, లక్ష్యాల సాధనకు భాగస్వామ్యాలు ఉన్నాయి. భారతదేశం మొత్తంస్కోరు 2018లో 57నుండి 2020-21లో 66కి, 2023-24లో 71కి పెరిగింది. ఇండెక్స్ 2020-21, 2023-24 నివేదికల మధ్య పురోగతిని వేగవంతం చేయడంలో మనదేశం గణనీయమైన చర్యలు తీసుకుంది. పేదరికాన్ని నిర్మూలించడం, గౌరవప్రదమైన ఉపాధి, ఆర్థికవృద్ధి, వాతావరణ పరిరక్షణలలో గణనీయమైన పురోగతి కనిపించింది. ఇవి ఇప్పుడు ఫ్రంట్ రన్నర్ (65-99 మధ్య స్కోర్) విభాగంలో ఉన్నాయి. వీటిలో గోల్ వాతావరణ పరిరక్షణ అత్యంత అభివృద్ధిని చూపింది. దీని స్కోరు 54 నుండి 67కి పెరిగింది. లక్ష్యం పేదరికాన్ని నిర్మూలించడం స్కోరు 60 నుండి 72కి పెరిగి తర్వాత స్థానంలో నిలిచింది. ఈ ఇండెక్స్ 2023-24 అన్ని రాష్ట్రాలలో ఒకటి నుండి ఎనిమిది పాయింట్ల వరకు మెరుగైన మొత్తం స్కోర్‌లో పెరుగుదలను చూపింది. స్కోరు మెరుగుదలలో అసోం, మణిపూర్, పంజాబ్, పశ్చిమబెంగాల్, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. వీటిలో ప్రతి ఒక్కటి 2020-21 నుండి 8 పాయింట్ల సానుకూల మార్పును సాధించాయి. 2020-21 నివేదిక స్కోర్ 22తో పోలిస్తే ఈసంవత్సరం 32 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు 65నుండి 99 మధ్య స్కోర్ చేశాయి. ముఖ్యంగా 10 కొత్త రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రముఖ విభాగంలో ఉన్నాయి. వీటిలో అరుణాచల్‌ప్రదేశ్, అసోం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్,మణిపూర్, ఒడిశా,రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, దాద్రా, నగర్‌హవేలీ, డామన్ డయ్యులున్నాయి. రాష్ట్రాల వారీగా చూస్తే కేరళ 79, తమిళనాడు 78, గోవా77, హిమాచల్‌ప్రదేశ్ 77, పంజాబ్ 76పాయింట్లతో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రా లు 74 పాయింట్లతో పది, పదకొండు స్థానాల్లో ఉన్నాయి. ఆహారం, పోషకాహార భద్రత, ఆరోగ్యం, విద్య, విద్యుదీకరణ, అందరికీ గృహాలు, పారిశుధ్యం, స్వచ్ఛమైన పంట ఇంధనం వంటి వాటిపై ప్రభుత్వం దృష్టి సారించడం సంస్కరణలకు గణనీయంగా దోహదపడింది. ●

# వసతి గృహ విద్యార్థుల గోస పట్టేదెవరికి?

**లకావత్ చిరంజీవి**

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని మండలాల్లో ఉన్న టువంటి సంక్షేమ హాస్టల్‌లో గురు కులాల్లో ఉన్నత స్థాయిలో ఎదగాలనే లక్ష్యంతో విద్యనుఅభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులు సంక్షేమ హాస్టళ్లలో, గురుకులాల్లో విద్యార్థులు అనేకమైన గోస పడుతుంటే పట్టేదెవరికి అనిఆందోళన చెందుతున్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై సుమారు నెల రోజులు గడుస్తున్నా పట్టించుకు నే వారు లేరని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రంలోని గడిచిన కాలంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన ఘటనలో కొన్ని మర ణాల వల్ల విద్యార్థులు భయపడుతున్నారు. పౌష్టికాహార లోపం, రక్తహీనత, ఇతరత్రా అనారోగ్య సమస్యలు క్షేత్ర స్థాయిలో కొరవడిన ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేనట్టే వ్యవహరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ హాస్టళ్లలో, ఆశ్రమ పాఠశాలలో, కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాల్లో, మోడల్ స్కూల్లో, వసతి గృహాల్లో ఇది జరుగుతున్న పరిస్థితి. లక్షలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థినీ విద్యార్థులు చదువుకునే ఈ గురుకులాల్లో, వసతి గృహాల్లో విద్యార్థులు అనేక రకాల సమస్యలతో సతమతమవుతుంటే పట్టించుకునే వారు ఎవరిని విద్యార్థులు అడుగుతున్నారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ఒక వసతి గృహంలో బాలిక విద్యాలయంలో విద్యార్థిని సూసైడ్ చేసుకున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడం దారుణం. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడంలో జిల్లా స్థాయి యంత్రాంగం వెనుక అడుగు వేశారని అంటున్నారు. రాత్రి సమయంలో బాలికల విద్యాలయంలో విద్యార్థినీలు అదృశ్యంకావడం చర్చనీయాంశమైంది. కానీ బాలికల విద్యాలయం సిబ్బంది స్పందించడంతో విద్యార్థినీలు ప్రత్యక్షం కావడంతో పాఠశాల సిబ్బంది, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని చెప్పవచ్చు. ఎస్సీ వసతి గృహాలలో పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారుతుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్డెన్లు స్థానికంగా ఉండాలి. కానీ కొన్ని చోట్ల మాత్రం అసలుకే ఉండరు. ఇంకొన్ని చోట్ల పట్టణాల నుండి జిల్లాకేంద్రాల నుండి అప్‌అండ్‌డౌన్ చేస్తుంటారు. రాత్రి సమయంలో మాత్రం అసలుకే ఉండరు. కనీసం వాచ్‌మెన్ కూడా కనబడరు. వార్డెన్లు కూడా అందుబాటులో ఉండరు. పట్టణాలకే పరిమితం కావడంతో విద్యార్థులు సమస్యలు ఎవరికి చెప్పుకోలేక ఇబ్బందులుపడుతున్నారు. అదే విధంగా ఎస్సీ,ఎస్టీ, బిసి వసతి గృహాలలో బాలికల,



బాలుర వసతి గృహాలలో ఆయా శాఖల అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో, మండలస్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో, వార్డెన్లు స్థానికంగా ఉండకపోవడంతో ఇదే అదునుగా భావించిన వర్కర్లు మేమే రాజులంటూ వండిందే తినాలని విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. గత సంవత్సరం గురుకులాల్లో వసతిగృహాల్లో కలుషిత ఆహారం తినడం వలన ఎంతో మంది విద్యార్థులు అనారోగ్యం బారినపడ్డారు. వసతి గృహాలకు వెళ్లాలంటే విద్యార్థిని, విద్యార్థులు భయపడే పరిస్థితి ఏర్పడుతున్నది. అంతేకాదు తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను వసతి గృహాలకు పంపేందుకు వెనుకాముందు ఆలోచిస్తున్నారు. అదేవిధంగా అపరిశుభ్రమైన పరిసరాలతో సీజనల్ వ్యాధులు అంటూ విషజ్వరాలు చుట్టుముట్టి తరచూగా అనారోగ్యాల బారినపడుతున్నారు. ఏ చిన్న జ్వరం, జలుబుతో ఇబ్బందులు పడ్డా తల్లిదండ్రులే ఆందోళన చెందవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎందుకంటే ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కిందస్థాయి సిబ్బంది విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేస్తున్నారన్న మాటలు నిజమన్నట్టు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల వసతి గృహాలు, గురుకులాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నా అటువంటి వాటిని పట్టించుకునేవారు లేరని గట్టిగానే చెప్పవచ్చు. అలాగే కొన్ని చోట్ల విద్యార్థులకు అనుగుణంగా సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని వసతి గృహాల్లో విద్యార్థులకు తాగునీరు కూడా బయట నుండి విద్యార్థులే మోసుకొచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. పలు వసతి గృహాలకు, గురుకులాలకు కంచె లేకపోవడంతో కొన్ని జంతువులు స్వైర విహారం చేస్తూ కనిపిస్తున్నాయి. ఏదైనా చిన్నపాటి జ్వరం వచ్చినా, విద్యార్థులకు మందుగోలిని ఇచ్చే నాథుడే కరవవుతున్నాడు. ఇప్పటికీ వసతి గృహాలలో వైద్య సిబ్బందిని నియమించలేదనీ తెలుస్తోంది. దీంతో వసతి గృహాల వార్డెన్లు తెలిసీ తెలియని వైద్యాన్ని చేస్తున్నారు. వసతి గృహాల్లో గోడలపై ప్రభుత్వం నిర్ణయించిన మెనూ కనిపిస్తున్నా అదిఎక్కడా అమలు కావడం లేదు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూప్రకారం కాకుండా పెట్టిందే తినాలంటూ విద్యార్థులను బెదిరింపులకు గురిచేస్తున్నట్లు అక్కడక్కడవ్యవహరిస్తున్నారు. ఉడికీ ఉడకని అన్నం, పప్పునీళ్లచారును తినేందుకు విద్యార్థులు ఇష్టపడడం లేదు. ఒకవేళ భోజనం ఉదయం మిఇలితే మధ్యాహ్నం, మహద్యాహ్నం మిఇలితే సాయంత్రం విద్యార్థులకు సరిపెడతారు. వసతిగృహాల్లో జరుగుతున్న అక్రమాలు,అధికారుల నిర్లక్ష్యంపై నిరంతరంగా నిఘా సారించకపోవడంతోనే విద్యార్థులకు సరైన వసతులు అందడం లేదని తెలుస్తుంది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారిస్తేనే మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యావకాశాలు అందే అవకాశముంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ●

july 25MN 5 PG-bz.qxd:july 25MN 5 PG-bz.qxd 01/01/01 8:55 AM Page 1



## మక్కపేట అయ్యప్ప స్వామికి విశేష పూజలు



వత్సవాయి, జులై 24, ప్రభాతవార్త: మండలంలోని మక్కపేట గ్రామంలో వేంచేసి ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం నందు సంకటహర చతుర్థి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా వర్ధంతి

చందర్లపాడు, జులై 24, ప్రభాతవార్త: మహాకవి గుర్రం జాషువా 53వ వర్ధంతిని పురస్కరించుకొని గుఱ్ఱం జాషువా కళాపీఠం చందర్లపాడు వారిచే చందర్లపాడు కార్యాలయంలో జాషువా చిత్రపటానికి బుధవాం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుఱ్ఱం జాషువా కళాపీఠం



అధ్యక్షులు దొండపాటి సుధాకర్ మాట్లాడుతూ కవిసామ్రాట్ గుర్రం జాషువా 1895 సెప్టెంబర్ 28 న ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాని వినుకొండ మండలం చాట్రగడ్డపాడు గ్రామంలో గుర్రం వీరయ్య–లింగమ్మ దంపతులకు జన్మించిన జాషువా అనేక రచనలు చేశారు. అందులో ఖండకావ్యం, క్రీస్తు చరిత్ర గబ్బిలం, ఫిరదౌసి, గిజిగాడు, శిశువు, ముంతాజ్ మహల్, ఇంకా ఎన్నో గోప్ప రచనలు చేసిన జాషువా సమాజంలోని అసమానతలను తన కలంతో ఎత్తిచూపిన మహానుభావుడు, ఆయన్ని ఆయన గొప్పతనాన్ని స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని దొండపాటి సుధాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాపీఠం కార్యదర్శి కస్తాల దుర్గారావు ఉపాధ్యక్షులు వేల్పుల మాణిక్యరావు, పులి రామారావు, కార్యవర్గ సభ్యులు కస్తాల ఆనందరావు, మునుగోటి వెంకట్రావు సంగం రవి, కోట యాకోబు ఘన నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## గొట్టుముక్కలలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

కంచికచర్ల, జులై 24, ప్రభాతవార్త: కంచికచర్ల మండల పరిధిలోని గల గొట్టుముక్కల గ్రామం నందు గ్రామపంచాయతీ సర్పంచ్ తుళ్ళి మిల్లి రాజ్ కుమార్ ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్ వీరి ఆధ్వర్యంలో గ్రామంలో గత 6 రోజుల నుంచి ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు. ఇటీవల కురుస్తున్న భారీవర్షాల కారణంగా గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడం పై సర్పంచ్ తుల్లి మల్లి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్ పంచాయతీ కార్యదర్శి సిహెచ్ వనిత పర్యవేక్షణలో జెసిపి సహాయంతో ప్రతి వార్డులలో పారిశుద్ధ్య కార్మికుల తో వర్షపు నీరు బయటికి పోవుటకు వీలుగా రహదారులకు ఇరువైపులా కాలువలు పూడిక తీయించి కాలవలో మురుగును పారిశుద్ధ్య కార్మికులతో తొలగించి, పిచ్చి మొక్కలను తొలగించి, నీరు ప్రవహించడానికి వీలుగా కలవలు పరిశుభ్రంగా చేయించారు. మురుగు ఎక్కువగా ఉన్న పలు చోట్ల జెసిబి సహాయంతో మురుగును తీసివేసి, పిచ్చి



మొక్కలను తొలగించి, ట్రాక్టర్ సహాయంతో ఊరు బయటికి తరలించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుదే రంగారావు గోగినేని శ్రీనివాసరావు గోగినేని గురవయ్య చౌదరి చాగంటి సీతారామయ్య ఎర్ర మాస బుచ్చిబాబు తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రైతు బజార్ వద్ద మురుగునీటి నిల్వలు
# వినియోగదారుల ఇక్కట్లు

కంచికచర్ల, జులై 24, ప్రభాతవార్త: కంచికచర్ల జాతీయ రహదారి ప్రక్కన గల రైతు బజార్ వద్ద ఇటీవల కురుస్తున్న భారీవర్షాల కారణంగా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో పడిన వర్షపు నీరు ఎక్కడికి అక్కడే నిలబడి పోవటంతో రైతుబజార్‌నకు కూరగాయలు కొనేందుకు వినియోగదారులు ఆ వర్షపు నీరు నిల్వ ఉండటంతో రైతు బజార్ లోకి రావాలంటే చాలా ఇబ్బందికరంగా మారిందని



వినియోగదారులు వాపోతున్నారు. రైతు బజార్ ముందు నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందడం వలన సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అక్కడ ప్రజలు తెలియజేస్తున్నారు. వినియోగదారులు, కూరగాయల కొనుక్కునేందుకు రైతు బజార్లోకి వెళ్లే వినియోగదారులు నడుచుకుంటూ వెళ్ళుతుంటే దుర్గంధము తో ముక్కలు మూసుకోని వెళ్ళవలసి వస్తుందని వినియోగదారులు తమ ఆవేదనను వ్యక్త పరుస్తున్నారు. ఆ రోడ్డు లో డ్రైనేజీ వ్యవస్థ లేక పోవడంతో నీరు నిల్వ ఉండి వినియోగదారులు రైతులు నానా ఇబ్బందులూ పడుతున్నారు. రైతు బజార్ కు కూరగాయలు తీసుకు వచ్చే రైతులు సైతం ఇబ్బందులు నెలకు ఉన్నాయని తెలియపరుచున్నారు. ఈ సమస్యపై పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి ఆ ఏరియా నందు బ్లీచింగ్ చల్లించాలని అక్కడ ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ అధికారులతో పాటు రాజకీయ నాయకులు వెంటనే స్పందించి ఆ మురికి నీటి నందు డస్టును తోలిస్తే సమస్యలు తొలగిపోతాయని రైతులతో పాటు వినియోగదారులు స్టాల్ యాజమాన్యాలు ముక్త కంఠంతో కోరుతున్నారు.

## 'బాల్యవివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలి'

నందిగామ, జులై 24, ప్రభాతవార్త: బాల్యవివాహాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరు ముందుండాలని ఎన్టీఆర్ జిల్లా స్త్రీ శిశుసంక్షేమ మరియు సాధికారత అధికారిని జి ఉమాదేవి పేర్కొన్నారు. నందిగామ మండల పరిధిలోని అంబారుపేట గ్రామం నందు అంగన్వాడి సెంటర్, ఎంపిపి పాఠశాల గ్రామ సచివాలయాలను ఆమె బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో గల బాల బాలికలకు పరిశుభ్రతపై ఆమె పాఠశాల పిల్లలకు వివరించారు. గ్రామ సచివాలయాలలోని రిజిస్ట్రర్‌ను తనిఖీ చేసి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నందిగామలో గల జిల్లా పరిషత్ హై స్కూల్‌లను సందర్శించి స్కూల్‌నందు విద్యార్థినిలకు బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై వారి ఆరోగ్య



పరిస్థితులపై ఆమె క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్, ఎంఎ డివో, ఎంఇవో, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు సిడిపివో భాగ్య రేణుకతో పాటు అంగన్వాడి సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

## 'శాంసంగ్ శ్రేణులకు రికార్డుస్థాయి బుకింగ్'

విజయవాడ, జూలై 24, ప్రభాతవార్త :శాంసంగ్ గెలాక్సీ జెడ్‌ఫోల్డ్ 6, జెడ్‌ఫ్లిప్ 6లకు అద్భుత స్పందన లభించినట్లు శాంసంగ్ సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. రికార్డు స్థాయిలో ముందస్తు బుకింగ్‌లను అందుకుందన్నారు. మొదటి 24 గంటల్లో ప్రీఆర్డర్‌లు మునుపటి తరం ఫోల్డబుల్స్‌తో పోలిస్తే 40శాతం అధికంగా నమోదైనాయన్నారు.

# విజయవాడ వార్త



## డిప్యూటీ సిఎం పవన్‌ను కలిసిన ఆస్ట్రేలియా హైకమిషనర్

అమరావతి, జూలై 24, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడి పవన్‌నివాసంలో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఫిలిప్‌గ్రీన్‌ను పవన్ సత్కరించి కూరగాయలతో



కూడిన బొకేను అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపూ చర్చించారు. రాష్ట్రం నుంచి ఉన్నత విద్యకు ఆస్ట్రేలియా వెళ్లే విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని ఆ దేశంలో ఉన్న విద్యావకాశాలు, విద్యాసంస్థల వివరాలను తెలియజేసేందుకు తగిన గైడెన్స్ అందించాలని ఈ చర్చల్లో డిప్యూటీ సిఎం పవన్ ప్రస్తావించారు. అందుకు ఆస్ట్రేలియా హైకమిషనర్ సానుకూలంగా స్పందించారు. సమావేశంలో చెన్నైలోని ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ సిలై జాకి, ఆస్ట్రేలియా హైకమిషనర్ ఎకనామిక్ కౌన్సిలర్ జులియనన స్టోర్మ్, ఆస్ట్రేలియా హైకమిషన్ అగ్రికల్చర్‌కౌన్సిలర్ కిరణ్ కరమిల్ ఉన్నారు.

## 'ఆధార్ శిబిరాలను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలి'



నందిగామ, జులై 24, ప్రభాతవార్త: శ్రీయుత డైరెక్టర్ గ్రామా, వార్డు సచివాలయముల శాఖ విజయవాడ వారి ఉత్తర్వుల మేరకు నందిగామ పురపాలకు సంఘ పరిధిలో 7.10 సచివాలయములలో ది.25-07-2024 మరియు 26-07-2024 వ తేదీలలో ఆధార్ క్యాంప్ నిర్వహించటం జరుగుతుంది అని ఈ సదావకాశాన్ని నందిగామ ప్రజలు సద్వినియోగం పరుచుకోవాలని మున్సిపల్ కమీషనర్ కె.హేమ మాలిని ఒక పత్రికా ప్రకటన ద్వారా బుధవారం మీడియాకు తెలిపారు. సదరు సచివాలయ పరిధిలో జరుగు ఆధార్ క్యాంప్ నందు కొత్తగా ఆధార్ కార్డు అవసరమైన వారు, ఆధార్ కార్డునకు ఫోన్ నెంబర్ లింక్ చేయుట, వేలిముద్రలు అప్డేట్ మరియు ఇతర సర్వీసులు కూడా ఆధార్ క్యాంప్ సంయోగం చేసుకోవచ్చని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు.

## నరక ప్రాయంగా మారిన బంగళా రహదారి

నందిగామ, జులై 24, ప్రభాతవార్త: నందిగామ పట్టణం వాటర్ ట్యాంకు రహదారి బంగ్లా వెళ్లే రోడ్డు పరిస్థితి మరీ అధ్వానంగా మారినదని ప్రజలు తెలియజేస్తున్నారు. నిత్యం రహదారి బంగ్లాకు వచ్చే విఐపీలు మరియు వాటర్ ట్యాంకు వద్దకు వచ్చే వాహనదారులు, అక్కడి ప్రజలు, పెద్దవాళ్లు మరియు పిల్లలు నడిచే పరిస్థితి లేకుండా ఆ రోడ్డు గుంతలు పడి వర్షపు నీరు నిల్వ ఉండడం వలన అంతా బురద మయంగా మారినది. అంతేకాకుండా వాటర్ ట్యాంక్ వద్దనుంచి ఆటో స్టాండ్ వరకు కాలువలు పూడిక తీయక దాదాపు 5 సంవత్సరాలు అయినదని అక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్కడ నివసించే ప్రజలు పంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పైపైన మాత్రమే ఈ కాలువ పూడికలు తీయడం జరుగుచున్నది అలా తీయడం వల్ల రోడ్డుమీదకి మురికి నీరు వచ్చి దోమలు తయారయ్యి జ్వరాలు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తెలియజేస్తున్నారు. నిత్యం రాకపోకలతో ఉండే ఈ రోడ్డు దుస్థితి దారాతి దారుణంగా తయారైందని ఇప్పటికైనా పంచాయతీ అధికారులు మున్సిపల్ అధికారులు గానీ దృష్టి సారించి ఈ రోడ్డును సరి చేయాల్సిన పరిస్థితి నెలకొన్నాయని గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వానకు గుంత ఎక్కువ అవ్వడం వల్ల స్కూల్ వెళ్లే పిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు వైపు వెళ్లే పరిస్థితి లేకుండా పెద్ద గుంతలు ఏర్పడి పడుతున్నందున విద్యార్థిని విద్యార్థులు కాలుజారి పడిపోతున్నారని ప్రజలు వాపోతున్నారు. నిరంతరం కురుస్తున్న వానలకు ఈ కాలువలో పూడిక తీయక పోవడంతో విపరీతంగా దోమలు చేరి జ్వరాల భారన పడే అవకాశాలు ఉన్నందున ఇక్కడ నివసిస్తున్న ప్రాంత ప్రజలు దయచేసి దీన్ని సంబంధిత అధికారులు ఈ రోడ్డు మరమ్మత్తులు మరియు కాల్వపుడకిలను వెంటనే తీసి దోమల నుండి ప్రజలను రక్షించాలని మున్సిపల్ అధికారులతో పాటు పంచాయతీ అధికారులను కూడా మా బాధను అర్థం చేసుకొని ఇప్పటికైనా బంగ్లా ఏరియారోడ్లను పరిశుభ్రత పరిచి బ్లీచింగ్ చెల్లించాలని బంగ్లా ఏరియా ప్రజలు ముక్త కోరుతున్నారు.

## యుటిఎఫ్ నేతల వినతి



నందిగామ, జులై 24, ప్రభాతవార్త: విద్యారంగంలో వివిధ సమస్యలపై జిల్లా శాఖ పిలుపుమేరకు బుధవారం నందిగామ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి శ్రీ వెంకటప్పయ్యకి వినతి పత్రమును సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం కృష్ణయ్య నందిగామ మండల అధ్యక్షుడు ఎం వి ఎస్ ఎన్ బెనర్జీ ప్రధాన కార్యదర్శి చిన్నం నరసింహారావు జిల్లా కార్యదర్శి బి రమణయ్య, జిల్లా కౌన్సిలర్ లక్ష్మీనారాయణ మరియు జిల్లా పూర్వ కోశాధికారి ఎం వెంకటేశ్వరరావు నరసింహస్వామి మొదలగువారు పాల్గొన్నారు.

## ఎపిపిఎస్సీ పరీక్షా ఫలితాలన్నింటినీ సమీక్షించి చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే 'కొలికపూడి'



ఎ కొండూరు, జులై 24, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో రెండోరోజు చర్చల్లో ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత వైసిపి జగన్‌రెడ్డి ప్రభుత్వంలో లక్షలాది మంది నిరుద్యోగులకు పబ్లిక్ సర్వీస్ కమీషన్‌పై నమ్మకం కలగాలంటే గత ప్రభుత్వంలో జరిగిన పరీక్షా ఫలితాలన్నింటిని సమీక్షించి తప్పు జరిగిన చోట తీవ్రమైన చర్యలు తీసుకొని లక్షలాది మంది నిరుద్యోగులకు పబ్లిక్ సర్వీస్ కమీషన్‌పై నమ్మకం కలిగించాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు చర్చ సమయంలో స్పీకర్‌ను కోరారు.

# రెక్టార్,రిజిస్ట్రార్లను కలిసిన దినసరి ఉద్యోగులు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 24,ప్రభాతవార్త : వర్సిటీలో నూతన ఇన్‌చార్జీ రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్న షీలామణి,ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వేంకటేశ్వర్లు లను దినసరి ఉద్యోగులు కలసి అభినందనలు తెలిపారు.వర్సిటీ అభివృద్ధిని రెట్టింపు చేయాలని కోరారు.రాష్ట్రంలోనే నంబర్ వన్ యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో దినసరి ఉద్యోగుల సంఘం మాజీ సెక్రటరీ నంబూరు సాంబయ్య,ఎం.రమేష్,అక్కారావు,అత్తోట పాల్,నంబూరు యోహాను, జె.రాము, ఎం.చంద్రశేఖర్, ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పారాచూట్ నూతన శ్రేణి

విజయవాడ, జూలై 24, ప్రభాతవార్త : వర్షాకాలంలో కేశసంరక్షణకు పారాచూట్ ఎంతో ఉత్తమ ప్రయోజనకారి అని సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. వర్షాకాలంలో వాతావరణంలో వుండే అధిక తేమవల్ల జుట్టు చిట్లుట, తెగిపోవడం వంటి సమస్యలను అరికట్టడానికి వీలుగా అలోవేరా, కొబ్బరి ఆధారితంగా రూపొందించటం జరిగిందని సంస్థపేర్కొంది.

## ఘనంగా తాజ్‌బాబా జెండా గంధ మహోత్సవం

ఎ కొండూరు, జులై 24, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బొగ్దాద్ షరీఫ్‌లో అలుపెరుగని అన్నదాత, నఖీబుల్ ఔలియా హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ, బొగ్దాది బాబా (ర.అ) వారి దివ్య ఆశీస్సులతో నాగపూర్ షరీఫ్‌లో వేంచేసి ఉన్న హుజూర్ హజరత్ బాబా తాజుద్దీన్ బాబా (ర.అ) వారి ఉర్సు జెండా



గంధ మహోత్సవం మంగళవారం రాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా భారతదేశం నలుమూలల నుండి దర్బార్ అండ్ దర్గాకు వచ్చిన వేలాది మంది భక్తులకు మహాదివ్య అన్న ప్రసాదం (లంగర్ షరీఫ్) కార్యక్రమాన్ని కులమతాల కతీతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీమలపాడు దర్బార్ పీఠాధిపతి బాబా ఆధ్యాత్మిక వారసుడు పీర్‌జాదా ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా, విజయనగరం హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ బాబా దర్బార్ పీఠాధిపతి డాక్టర్ ఎండి ఖలీల్‌బాబు జాఫర్ సాదిక్, బొగ్దాది, తాజ్ ఖాదర్‌బాబు పాల్గొని తాజ్ ఖాదర్‌బాబు పాల్గొని తాజ్‌బాబా జెండా గంధ మహోత్సవాన్ని వేలాది మంది భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగపూర్‌లో జరిగే ఉర్సు జెండా గంధ మహోత్సవం కార్యర్కమంలో భాగంగా 5రోజుల పాటు నిరంతర అన్నదానం (లంగర్‌షరీఫ్) నిర్వహిస్తామని పీఠాధిపతి, ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా బుధవారం మీడియాకు తెలిపారు. హజరత్ అతావుల్లా బాబా సమాధిపై చాదర్ పూలు ఈతర్ సమర్పించి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని దువా చేశారు.

## భారీ లంగర్ షరీఫ్ సూఫీ తీర్థయాత్ర

అమరావతి, జులై 24, ప్రభాతవార్త : మహారాష్ట్రలోని నాగపూర్ షరీఫ్‌లో వేంచేసి వున్న హజరత్ బాబా తాజుద్దీన్ బాబా వారి 102 ఉర్సు షరీఫ్‌ను పురస్కరించుకుని గుంటూరు జిల్లా జంపని షరీఫ్ ఎబిఎస్‌టిఎ దర్బార్ నుండి హజరత్ సూఫీ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా చీమలపాడు షరీఫ్ వారి దివ్య ఆశీస్సులతో ఈ నెల 28 నాగపూర్ షరీఫ్‌కు భక్తులతో పరమపవిత్ర సూఫీ తీర్థయాత్ర నిర్వహిస్తున్నట్లు చైర్మన్ అతా ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ బాబా (అతా నిజాంబాబా)మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా అతా నిజాంబాబా మాట్లాడుతూ నిగాయె వలీ మె ఓతాసీర్‌హై, బదల్తీ హాజారో కి తఖ్‌దీర్ తేఖీ లంగర్ ఆమ్‌తాజ్‌వాలె కీ నామ్ బాబా తాజ్ న్యూ సరాయి, తాజ్ బాగ్ తాజాబాద్ షరీఫ్, నాగపూర్‌లో ఈ నెల 29న జెండా ఆగస్టు 1న జన్నతీ దర్గా 2న షాహీ సందల్, 3న ఛోటాఖుల్, 5న బడాఖుల్ ధార్మిక కార్యక్రమాల్లో ఈ నెల 29 నుండి ఆగస్టు 6వరకు లంగర్ అండ్ సేవా చారిటీ



అండ్ సర్వీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు అతా నిజాంబాబా తెలిపారు. రోషన్‌హువా ఏ చిరాగ్ ఘర్సే అతావుల్లా షాహ్‌కే జల్తారహేగా సాయా యే పీరానే పీర్‌కే అని ప్రభోదించారు. ఈ ఉర్సు సందర్భంగా జంపని షరీఫ్ ఎబిఎస్‌టిఎ దర్బార్‌లో కులమతాలకతీతంగా లంగర్‌షరీఫ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు.

## విఆర్వోల సమస్యల పరిష్కారానికి సానుకూల స్పందన

విజయవాడ, జూలై 24, ప్రభాతవార్త: ఏపిలో విఆర్‌వోల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా కృషి చేస్తామని సిసిఎల్‌ఏ గా బాధ్యతలు స్వీకరించిన జి జయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం నూతన బాద్యతలు తీసుకున్న జి జయలక్ష్మికి ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అద్యక్షులు బూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ, లు



పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు విఆర్‌వోలు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరగా వారి పరిష్కారానికి కృషిచేస్తామని సిసిఎల్‌ఏ తెలిపారు.

## ఏపిస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కోచైర్‌పర్సన్‌గా బన్సీధర్

విజయవాడ, జూలై 24, ప్రభాతవార్త :స్టీల్ ఎక్సేంజ్ ఇండియా లిమిటెడ్ వైస్‌ప్రెసిడెంట్ గా 2024–25 సంవత్సరానికి అసోసియేటెడ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సెల్ కో చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన అసోచామ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సెల్ సంయుక్త సమావేశంలో ఈ నియామకం వెల్లడించారు. తన నియామకం గురించి బండి మాట్లాడతూ, ఆంధ్రప్రదేశ్ చాప్టర్‌కు కో చైర్‌పర్సన్‌గా నియమించబడడం గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. తన సహచర కౌన్సెల్ సభ్యులు, పరిశ్రమ సహచరులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నానని తెలిపారు.

## ఎంఇఒ-2పై చర్యలు తీసుకోవాలని వినతి

ఎ కొండూరు, జులై 24, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం విద్యాశాఖాధికారి–2 (ఎంఈవో–2) మండలంలోని పాఠశాలలు తనిఖీ సమయంలో సరైన సూచనలు చేయకుండా బెదిరింపు వేధింపుల ధోరణి ప్రదర్శిస్తూ ఉపాధ్యాయులను మానసిక క్షోభతో పాటు భయభ్రాంతులకు గురిచేసున్నారని మండల టీచర్స్ జెఏసి నాయకులు తిరువూరులోని ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డీవోకు తమ సమస్యలతో



కూడిన మెమోరాండాన్ని బుధవారం అందచేశారు. పాఠశాలల తనిఖీ సమయంలో ముందస్తు సమాచారం లేకుండా గ్రూప్‌కాల్ చేస్తూ గ్రూప్‌లో లేని ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తూ కొత్త సమస్యలు సృష్టిస్తున్నాడని ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులను టార్గెట్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు జిల్లా విద్యాశాఖాధికారి (డిఈవో)కు మానసికంగా కించపర్చి మాట్లాడుతూ బెదిరిస్తున్నాడని జెఏసి నాయకులు ఎంఈవో–2 బెదిరింపు ధోరణిని తీవ్రంగా ఆక్షేపించారు. ఈ ఎంఈవో–2 ఆఫీసుకే పరిమితమై ఒక్కోసారి వాట్సప్‌గ్రూప్‌లో సెల్ఫీస్ పెట్టమని అలా సెల్ఫీ పెట్టని ఉపాధ్యాయులకు రిటన్‌గా షోకాజ్ నోటీసు ఇస్తున్నారని ఇకనైనా ఈ ఎంఈవో–2పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తిరువూరు ఆర్డీవో మాధవికి డిపిఆర్‌టియు జిల్లా ప్రెసిడెంట్ డి.రవికృష్ణకుమార్ యుటిఎఫ్ మండల ప్రెసిడెంట్ ఇసాక్, ఎస్‌టియు మండల ప్రెసిడెంట్ జార్జి వాషింగ్‌టన్, డిటిఎఫ్ మండల ప్రెసిడెంట్ టి యాకోబ్ తదితరులుకోరారు.

## డాక్టర్ కిరణ్ నాయక్‌కు ఘనస్వాగతం

ఎ కొండూరు, జులై 24, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం కేశాతండా పంచాయతీ శివారు గ్యామాతండా మారుమూల గిరిజన తండాకు చెందిన డాక్టర్ జరబల కిరణ్ నాయక్ 2018లో భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లోని ఒక కుగ్రామం గ్యామాతండా నుండి చైనా దేశానికి వెళ్లి అక్కడ విదేశీ ఉన్నత విద్య ముగించుకుని 2024 జులై 24న ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం గ్యామా తండా స్వగ్రామం విచ్చేసిన సందర్భంగా డాక్టర్ కిరణ్‌నాయక్‌ను గ్రామ సర్పంచ్ జరబల జమలమ్మ, పెద్దబాబు, చంద్రశేఖర్ (చందు), జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా నాయక్



తదితర వైసిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు సంఘ పెద్దలు పెద్దఎత్తున చీమలపాడు చేరుకుని డాక్టర్ కిరణ్‌నాయక్‌కు ఘనంగా స్వాగతం పలికి డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా 4 కి.మీ దూరంలోని గ్యామా తండా స్వగ్రామానికి కటౌట్ చేతపట్టుకుని పెద్ద ఎత్తున నినాదాలతో హోరెతిస్తూ తోడ్కొని వెళ్ళారు. డాక్టర్ కిరణ్ నాయక్ తండ్రి మోతీనాయక్ తల్లి బేబి సరోజిని సామాన్య మధ్య తరగతి గిరిజన కుటుంబంలో వ్యవసాయ కూలీలు పనులు చేసుకుంటూ తన కుమార్డు కిరణ్‌నాయక్ ఎంబిబిఎస్ పట్టాపొంది డాక్టర్ కావడం ద్వారా పల్లె గ్రామాల్లో పేదలకు వైద్య సేవలు అందించాలనే ఆశయంలో చైనా పంపామని, చైనా దేశంలో 6 సంవత్సరాలు ఉండి ఎంబిబిఎస్ డాక్టర్ వృత్తిని పూర్తిచేయడం తమ పూర్వజన్మ సుకృతమని అలాగే డా॥కిరణ్ నాయక్ ఎంబిబిఎస్ పట్టా పొందడం తమకు ఎంతో గర్వంగా ఉందని కృష్ణారావుపాలెం సర్పంచ్ పర్వతనేని నాగమల్లేశ్వరి, చంద్రమోహన్‌రావు, మండల కోఆప్షన్ మెంబర్ ఎస్‌కె అమీన్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్ కిరణ్‌నాయక్‌ను అభినందించారు.

july 25MN 6 PG-GNT.qxd:july 25MN 6 PG-GNT.qxd 01/01/01 7:10 AM Page 1



## ఢిల్లీలో జగన్‌రెడ్డి డ్రామాలు అట్టర్‌ప్లాప్ : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జులై24,ప్రభాతవార్త: ప్రజల దృష్టిని మళ్లించడానికే దేశరాజధాని ఢిల్లీలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆడిన డ్రామాలో, చేసిన దొంగ ధర్నా అట్టర్‌ప్లాప్ అయ్యాయని మాజీమంత్రి, టిడిపి సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఇన్నాళ్లు చేసిన హత్యలు, దారుణాల



రక్తపు మరకలను అంత త్వరగా తుడిచేసుకోవడం కూడా సాధ్యం కాదని, ఈ పరిణామాలు అతనికి అర్థం అయ్యేలా చేసాయని, జగన్‌రెడ్డి ఢిల్లీ ధర్నాను కనీసం పట్టించుకున్నవారుకూడా ఎవరూ లేరని చురకలు వేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై ఏదో జరిగిపోతుందంటూ ఢిల్లీలో జగన్ చేసిన ధర్నాపై మాట్లాడుతూ తన ఐదేళ్ల రాక్షసపాలనలో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకున్న వ్యక్తి ప్రభుత్వం మారిన నెల వ్యవధిలోనే ఇలా పెడబొబ్బలు పెడుతుండటం, ఢిల్లీలో ధర్నాకు దిగటం అంతా నాటకంగానే కనిపిస్తుందని తీవ్రస్థాయాలో ఆక్షేపించారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చింది మొదలు మొన్నటి ఎన్నికలలో ఓటమి వరకు ఎంతో మంది ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనారిటిల ఉసురు పోసుకున్నారో మరిచిపోయారా అని జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. డాక్టర్ సుధాకర్‌నుంచి అమర్‌నాథ్ గౌడ్‌వరకు వందల ప్రాణాలు తీసిన నిచ చరిత్ర దాచిపెట్టి దొంగ ధర్నాలు చేస్తే ప్రజలు నమ్మే రోజులు పోయాయని గుర్తుంచుకోవాలని అన్నారు. అసెంబ్లీకి రావటానికి ముఖం చెల్లకపోతే, శ్వేతపత్రాల రూపంలో బయటపడుతున్న ఐదేళ్ల అక్రమాలపై సమాధానం చెప్పలేకపోతే ఆ మాటే నేరుగా ఒప్పుకోవచ్చుగా అంటూ ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. శవరాజకీయాలే ఊపిరిగా పార్టీని నడిపే జగన్‌కు శాంతి భద్రతల గురించి మాట్లాడే నైతిక హక్కే లేదని అన్నారు. ఒక్కఛాన్స్ అనే మాటను నమ్మి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసుకొని కన్నూ,మిన్నూ కానకుండా ప్రవర్తించారని, దానికి విసుగుచెందే అదే ప్రజలు కనీసం ప్రతిపక్ష నేత స్థానం కూడా ఇవ్వకుండా తిరస్కరించినా బుద్ధి మారకుంటే ఏలా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. అతడి అబద్దాలను, తప్పుడు ప్రచారాలను రాష్ట్రంలో ప్రజలు నమ్మడం మానేసారని అన్నారు. ముఖం మీద ఛీ కొడుతున్నారు కాబట్టే జగన్ తన డ్రామాలను ఢిల్లీకి మార్చారని మండిపడ్డారు. ఇంటిల్లిపాదిని చంపి జడ్జిముందు తల్లితండ్రి లేని అనాధనయ్యా కనికరించండి అనే ఏడ్చేరకం జగన్‌రెడ్డి అని అన్నారు. ఇకపై అతడు ఎలాంటి ఎన్ని డ్రామాలు చేసినా, ఎన్ని ధర్నాలకు దిగినా ఎవరూ నమ్మే పరిస్థితే లేదని అన్నారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా చేసి ఇంతగా విశ్వసనీయత పోగొట్టుకున్న ఏకైక వ్యక్తి బహుశా జగన్ ఒక్కడే అయి ఉంటాడని ప్రత్తిపాటి తెలిపారు.

## టిడ్కో గృహాల్లో పల్లె నిద్రలో పాల్గొన్న పట్టణ సిఐ రమేష్‌బాబు



చిలకలూరిపేట,జులై24,ప్రభాతవార్త: శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పల్లెనిద్రలో భాగంగా మంగళవారం రాత్రి పట్టణ సిఐ రమేష్‌బాబు, ఎస్ఐ పుల్లారావులు మంచినీటి చెరువు వద్దనున్న 52 ఎకరాలలో నిర్మించిన టిడ్కో గృహాల సముదాయాల ప్రాంతంలో నివాసితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి నేరాలు, శిక్షలుపై అవగాహన కల్పించారు. అనంతరం టిడ్కో గృహాలలోనే సిఐ రమేష్‌బాబు, పట్టణ ఎస్ఐ పుల్లారావులు భోజనాలు చేసి నిద్ర చేశారు.

## అమరావతి నిర్మాణానికి కేంద్ర బడ్జెట్‌లో రూ 15వేల కోట్లు కేటాయింపు హర్షణీయం

చిలకలూరిపేట,జులై24,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి అపూర్వమైన సహయ సహకారాలు లభిస్తున్నాయని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో రాజధాని అమరావతి అభివృద్ధికి రూ 15వేల కోట్లు కేటాయించడం హర్షనీయమని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంలో అమరావతిలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి వైసిపి చీకటి రోజులు తొలగిపోయి కూటమి ప్రభుత్వ రూపంలో వెలుగురోజులు వచ్చాయని అభివర్ణించారు. విశాఖపట్నం- చెన్నై పారిశ్రామిక కారిడార్ నిర్మాణానికి సహాయం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పథకాలకు రూ 2.66 లక్షల కోట్లు ప్రకటించడం, ఆక్వాసాగుకు ప్రోత్సాహం, రాష్ట్రానికి ప్రత్యేక ప్రాజెక్ట్‌లు మంజూరు చేస్తానని ప్రకటించడం, రాష్ట్రాభివృద్ధికి దోహదం చేస్తామని బాలాజీ తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్‌నే పూర్తిస్థాయిలో కేంద్రమే నిధులు అందించి పూర్తిచేస్తామని చెప్పడం హర్షణీయమని అన్నారు.

## వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాషువా వర్ధంతి

చిలకలూరిపేట,జులై24,ప్రభాతవార్త: పట్టణంలో కవికోకిల, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా వర్ధంతి కార్యక్రమాన్ని పలు ప్రాంతాలలో, పలు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. సిఆర్ క్లబ్ ఆవరణలో క్లబ్ సభ్యులు గోరంట్ల నారాయణ ఆధ్వర్యంలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి





నివాళులు అర్పించారు. జాషువా సిద్ధాంత భూమిక జనవిజ్ఞానవేదిక జిల్లా కమిటి ప్రతినిధి టి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో లైబ్రరీ వద్ద ఉన్న జాషువా విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా శాఖ గ్రంధాలయ కమిటి అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు డాక్టర్ పివి సుబ్బారావు, డాక్టర్ చుక్కా విన్సెంట్‌పాల్, దార్ల బుజ్జిబాబు, కనుమూరి జాషువా, హస్టల్ వార్డెన్ రాజబాబు, అడపా రవి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని గుర్రం జాషువా విగ్రహనికి గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బి శ్రీనునాయక్, కోశాధికారి రాంబాబు నాయక్, కాంపౌండర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె నాగేశ్వరరావు, రైతాంగ పరిరక్షణ సమితి అధ్యక్షులు లెనిన్‌బాబు, వివిధ సంఘాల నాయకులు ప్రత్తిపాటి చిన్నా, ఎస్ నాగరాజు, యం సాంబయ్య, యం వెంకటేష్‌నాయక్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## గార్బేజ్ పాయింట్లను క్లియర్ చేయించిన కమీషనర్ గోవిందరావు



చిలకలూరిపేట,జులై24,ప్రభాతవార్త: పట్టణంలో సుగాలికాలనీ, శాంతినగర్, పురుషోత్తమపట్నం ప్రాంతాలలో పారిశుధ్య అధికారులతో కలసి మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు పర్యటించారు. ఈసందర్భంగా పారిశుధ్య పరిస్థితిని పరిశీలించారు. ఆ ప్రాంతాలలో గార్బేజ్ పాయింట్లను దగ్గరుండి క్లియర్ చేయించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య అధికారి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ జట్టుకు 'సిఆర్' విద్యార్థుల ఎంపిక

నాదెండ్ల,జులై24,ప్రభాతవార్త: గణపవరంలోని సిఆర్ కళాశాలకు చెందిన 7గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ టీంకు ఎంపికయ్యారు. ఆగష్టు 10,11 తేదీలలో వినుకొండలో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ కొరకు మంగళవారం క్రోసూరులోని సెయింట్‌ఆన్స్ స్కూల్‌నందు టీం ఎంపికను నిర్వహించారు. ఉమ్మడి గుంటూరు జిల్లానుంచి 170మంది క్రీడాకారులు పాల్గొనగా వారిలో బాలురను 18మంది, బాలికలు 18మందిని ఎంపిక చేశారు. కాగా 18మంది బాలురలో 7గురు సిఆర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. మొదటి సంవత్సరం డిగ్రి చదువుతున్న నరేంద్ర,సాయి,తరుణ్, మూడవ సంవత్సరం డిగ్రి చదువుతున్న ప్రేంకుమార్, సంజయ్, సాగర్, అయూాలు ఎంపికయ్యారు. కాగా ఎంపికయిన విద్యార్థులను బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన ప్రత్యేక సమావేశంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షులు చుండి వేణు గోపాల్, కళాశాల ప్రిన్సిపల్ మానం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ చైతన్య, లైబ్రేరియన్ నిరంజన్, వ్యాయామోపాధ్యాయులు టి నాగేంద్రబాబు శుభాకాంక్షలు తెలియచేశారు.

# పల్నాడు జిల్లా వార్త



## వసతి గృహంలో ర్యాగింగ్ కలకలం!

నరసరావుపేట, జూలై 24 ప్రభాతవార్త : పట్టణంలోని ఒక కళాశాల వసతి గృహంలో జూనియర్ విద్యార్థుల ర్యాగింగ్ అంశం స్థానికంగా కలకలం కలిగించింది. వసతి గృహంలో జూనియర్లను వేధించే



వీడియోలు బయటకు రావడంతో అన్ని వర్గాలలోనూ చర్చనీయాంశంగా మారింది. సిపిఐ, విద్యార్థి సంఘాలు ఈ అంశంపై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాయి. వసతి గృహంలో సీనియర్లు ర్యాగింగ్ పేరుతో జూనియర్లను తీవ్రంగా హింసించే దృశ్యాలను సోషల్ మీడియా ద్వారా వైరల్ కావడంతో పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదులపై స్పందించిన వన్‌టౌన్ సి.ఐ. సి.హెచ్.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వసతి గృహంలో బాధిత విద్యార్థులను పరామర్శించారు. సీనియర్ విద్యార్థుల వైఖరిని ఖండిస్తూ ఆందోళన చేసిన సిపిఐ నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులతో వారు మాట్లాడారు. పూర్తి వివరాలను వారి నుండి తీసుకొని బాధ్యులైన విద్యార్థులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సి.ఐ. సి.హెచ్.కృష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. అదే విధంగా కళాశాల యాజమాన్యం సైతం వసతి గృహంలో ర్యాంగింగ్ చేసిన విద్యార్థుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ కళాశాల నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ జట్టుకు 'వాసవి' విద్యార్థిని ఎంపిక



నరసరావుపేట, జూలై 24 ప్రభాతవార్త : వాసవి డిగ్రీ కళాశాల బికాం విద్యార్థిని పి.చైతన్య రాష్ట్రస్థాయి ఉమెన్ సీనియర్ సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారు. కళాశాల వ్యాయామ సంచాలకులు డాక్టర్ బి.నాగేశ్వరరావు వివరాలను తెలిపారు. ఈ నెల 23న క్రోసూరు సెయింట్‌ఆన్స్ పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికలు జరిగాయన్నారు. ఎంపికైన విద్యార్థిని చైతన్య ఆగస్టు 10,11,12 తేదీలలో వినుకొండ గుడ్‌షెఫర్డ్ పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలియజేశారు. చైతన్యను డైరెక్టర్ శ్యామ్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పి.పవనప్రణతి, ప్రిన్సిపాల్ పి.చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ హరికృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఏపికి ఇచ్చేది రుణమా ..గ్రాంటా?

నరసరావుపేట టౌన్, జూలై 24 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తామన్న రూ.15 వేల కోట్ల ఆర్థిక నిధులు రుణమా లేక గ్రాంట్‌గా ఇస్తున్నారో స్పష్టం చేయాలని ఎంఐఎం పట్టణ అధ్యక్షులు షేక్.మౌలాలి బుధవారం కోరారు. రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ఆర్థిక మద్దతు ఇస్తామని కేంద్రమంత్రి తెలపడం సంతోషమన్నారు. అయితే అది రుణంగా ఇస్తే రాష్ట్రానికి మంచి భారం అవుతుందన్నారు. అదే విధంగా పోలవరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులు ఇస్తుందో స్పష్టం చేయలేదన్నారు. ఏపి విభజన సమస్యల పరిష్కారానికి పదేళ్ళుగా ఎటువంటి మార్గం కనిపించడం లేదన్నారు. అదే విధంగా వెనుకబడిన జిల్లాల పరిస్థితి ఏమిటో కేంద్ర బడ్జెట్‌లో తెలపలేదని ఎంఐఎం నాయకులు షేక్.మౌలాలి అన్నారు.

## గాంధీ అధ్యయన కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

నకరికల్లు, జూలై 24 ప్రభాతవార్త : గాంధీ అధ్యయన కేంద్రాన్ని విద్యార్థులు బుధవారం సందర్శించారు. గ్రంథాలయ ఉద్యమ పితామహుడు ఐయ్యంకి వెంకటరమణయ్య జయంతిని ఈదర గోపిచంద్, శ్రీనాథ సాహితీ పరిషత్ కార్యదర్శి స్వర్ణ చిన్నరామిరెడ్డి, పమ్మి వెంకటరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనేక పుస్తకాలను, చిత్రాలను విద్యార్థులకు చూపారు. సత్యం, అహింసా, మద్యపాన రహిత సమాజం కోసం విద్యార్థులు కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో విద్యాలయం, గ్రంథాలయం ఉండాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా శాంతియుత మార్గంలో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఎం.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

రొంపిచర్ల, జూలై 24 ప్రభాతవార్త : విద్యుత్ సరఫరాకు టూటౌన్ పరిధిలో అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ సురేంద్ర బుధవారం తెలిపారు. ఈ నెల 25వతేదీ గురువారం 11 కె.వి.లైన్ మరమ్మత్తులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కారణంగా గంగమ్మగుడి, బాపనయ్యనగర్, ఆంజనేయస్వామి ఆలయం, కోటేశ్వరనగర్, బిలాల్ మసీదు, తిలక్‌స్కూల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, మెరుగైన విద్యుత్ సేవల కోసం అధికారులకు సహకారం అందజేయాలని ఏఈ సురేంద్ర కోరారు.

## మద్యం కుంభకోణంపై సిఐడి విచారణ హర్షణీయం : కొమ్మాలపాటి

నరసరావుపేట, జూలై 24 ప్రభాతవార్త : మద్యం కుంభకోణం పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సిఐడి విచారణ జరపటం పట్ల బుధవారం టిడిపి జిల్లా అధ్యక్షులు



కొమ్మాలపాటి శ్రీధర్ హర్షం వ్యక్తం చేసారు. బుధవారం ఆయన స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హాయంలో కల్తీ మద్యం వలన అనేక మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేసారు. మద్యం అక్రమాలకు పాల్పడిన వారివివరాలు సిఐడి విచారణ బైటకు రావటం జరుగుతుందన్నారు. మద్యం కంపెనీలకు దోచి పెట్టారని ఆరోపించారు. పేదవారి మద్యం 18ఎంఎల్ లిక్కర్ రూ.50 లేక రూ.70లు ఉంటే వైకాపా ప్రభుత్వంలో విపరీతమైన ధరలు పెంచారని తెలిపారు. టిడిపి హాయంలో 31బ్రాండ్లు ఉంటే వైకాపా మాత్రం కేవలం 2 మద్యం బ్రాండ్లు అంటగట్టి వేలాది మంది ప్రజల అనారోగ్యం పాలయ్యేవిధంగా చేసారని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు.

## రాష్ట్రంలో మందుల విక్రయాలకు నూతన మార్గదర్శకాలు

నరసరావుపేట, జూలై 24 ప్రభాతవార్త : రాష్ట్రంలో మందుల విక్రయాలకు సంబంధించి నూతన మార్గదర్శకాలు అమలు చేయనున్నట్లు రాష్ట్ర నూతనఔషధ నియంత్రణ పరిపాలనశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ లక్ష్మిషా అన్నారు. బుధవారం రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నాయకులు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెపి రంగారావు, పల్నాడు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఎంవి వేణు మాధవ్‌రావు ఇతర జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో వారుసమావేశం నిర్వహించారు. ఏపిలో మందుల



విక్రయాలకు సంబంధించి తీసుకువచ్చిన విధివిధానలు డైరెక్టర్ తెలిపారు. షాపులు, డీలర్లుకు సంబంధించి ఔషధ కార్యాలయాలకు తిరిగే అవసరం లేకుండా ఆన్‌లైన్ ద్వారా అందించే అనుమతులు గురించి చర్చించారు. అదే విధంగా ఈ రంగంలో వర్తకులుఎదుర్కొంటున్న అనేక సమస్యలను అసోసియేషన్ నాయకులు నూతన డైరెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఖచ్చితంగా ఆయా సమస్యల పరిష్కారానికితమ వంతు సహకారం ఉంటుందని వారు సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. అనంతరం అసోసియేషన్ నాయకులు కెపి రంగారావు,ఎంవి వేణుమాధవ్‌రావు తదితరుల ఆధ్వర్యంలో నూతన డైరెక్టర్ జనరల్ శ్రీలక్ష్మిషాకు ఘనంగా సత్కారం నిర్వహించారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



నరసరావుపేట, జూలై 24 ప్రభాతవార్త : శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదేశాల మేరకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి బుధవారం పర్యటించారు. 1వ వార్డు పరిధిలోని రామాలయం గుడి బజారులో వారు పర్యటించారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ 1వ వార్డులో పూర్తి స్థాయిలో కాలువలలో సిల్ట్ తొలగిస్తున్నామన్నారు. కాలువలలో ఇసుక, ఇంటి సామాగ్రి వంటివి వేయవద్దన్నారు. దీని వలన మురుగునీరు ఆగిపోతుందన్నారు. ఈ విధంగా కాలువలలో నీరు పోకుండా ఎవరైనా అడ్డంకులు పెడితే ఖచ్చితంగా వారిపై ప్రణాళిక విభాగం సిబ్బంది చర్యలు తీసుకుంటారన్నారు. పట్టణ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేందుకు మున్సిపల్ అధికారులు తీసుకుంటున్న చర్యలకు సహకారం అందించాలన్నారు. అదే విధంగా వర్షాకాలంలో త్రాగునీరు వేడి చేసి వడకట్టి తీసుకోవాలని కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి కోరారు.

## ప్రజాబిల్లులకు సంపూర్ణ మద్దతు : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూలై 24 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన ప్రజా బిల్లులకు తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులపై ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ యూనివర్శిటీ పేరు పునరద్ధరణపై హర్షం వ్యక్తం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ప్రజా విజయం అన్నారు. ప్రజలకు మేలు చేయడమే సిఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వ ఏకైక ఎజెండా అన్నారు. ప్రపంచ స్థాయిలో, దేశ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్ఠను ఇనుమడింపజేసిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో తొలి మెడికల్ యూనివర్శిటీని ఏర్పాటు చేశారన్నారు. వైద్య విద్యకు ఎన్టీఆర్ చేసిన కృషి ఎంతో




ఉందన్నారు. ఎన్ని కళాశాలలు ఉన్నా ఒకే విద్యావిధానం, మెరుగైన విద్య ఎన్టీఆర్ హయాంలో చేశారన్నారు. విదేశాలలో వైద్య విద్యను ఎందరో విద్యార్థులు చదువుకోవడానికి ఎన్టీఆర్ తోడుగా నిలిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో వైద్య విద్యార్థులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో రూ.300 కోట్ల డిపాజిట్ బిల్లులు గల్లంతు అయ్యాయన్నారు. అదే సమయంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు నిర్ణయంపై రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఢిల్లీలో చేస్తున్న ధర్నా డ్రామాలను ఆపాలన్నారు. గత ఐదేళ్ళలో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఎంతో మంది పోలీస్ కేసులతో ఇబ్బంది పడ్డారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు.

## వైసిపి పాలనలో వేలాది మంది ప్రాణాలు బలిగొన్న నాసిరకం మద్యం: అసెంబ్లీలో వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ



వినుకొండ,జులై24,ప్రభాతవార్త: వైకాపా ప్రభుత్వ హయాంలో నాసిరకం మద్యం సేవించి వేలాదిమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని,మద్యం కుంభకోణంపై లోతుగా విచారణ జరపాలని వినుకొండ తెదేపా ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు శాసనసభ సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు. వైకాపా మద్యం అక్రమాలపై రాష్ట్ర శాసనసభలో ప్రభుత్వం శ్వేతపత్రం బుధవారం విడుదల చేసింది. ఈ సందర్భంగా అసెంబ్లీలో వినుకొండ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు మాట్లాడుతూ వైకాపా నాసిరకం మద్యం అధిక ధరలకు విక్రయించి లక్షల కోట్లు దోపిడి చేసిందన్నారు. ఏ కంపెనీలకు జగన్ ప్రభుత్వం దోచిపెట్టిందో ఆ కంపెనీల నుంచి దోపిడి సొమ్మును రికవరీ చేసి ప్రజా ఉపయోగార్థం వినియోగించాలని కోరారు.

## సామాజిక అసమానతలపై పోరాడిన జాషువా: మాజీ ఎమ్మెల్యే మక్కెన

### ఎమ్మెల్యే జీ.వీ నేతృత్వంలో త్వరలో జాషువా ఆడిటోరియం ఏర్పాటు

వినుకొండ,జులై24,ప్రభాతవార్త: సమాజంలోని సామాజిక అసమానతలు,అంతరాలపై పోరాడిన మహనీయులు గుర్రం జాషువా అని అటువంటి గొప్ప వ్యక్తి వినుకొండ ప్రాంతానికి చెందిన వారు కావడం గర్వకారణంగా ఉందని మాజీ ఎమ్మెల్యే,తెదేపా నాయకులు మక్కెన మల్లికార్జునరావు అన్నారు. బుధవారం నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 53 వర్ధంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కారా ్యలయం వద్ద ఉన్న జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ సమసమాజ స్థాపకు జాషువా చేసిన కృషి ఎనలేనిదని ఆయన సేవలను కొనియాడారు. త్వరలోనే ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు నేతృత్వంలో ఎన్ఎస్‌పి కాలనీలో



జాషువా ఆడిటోరియం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. జాషువా భావజాలం భావితరాలకు అందించేందుకు ఆయన ఆశయాల సాధనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు న్యాయవాదులు నలబోలు రామకోటేశ్వరరావు, పి. సైదారావు, సిద్దయ్య, పల్లమీసాల దాసయ్య, దాసరి కోటేశ్వరరావు, గర్నెపూడి ఈశ్వరయ్య, నరసింహారావు, గంధం కోటేశ్వరరావు, నాగరాజు, సౌదాగర్‌జానీ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే జాషువా సాంస్కృతిక సమైఖ్య, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో జాషువా వర్ధంతి ఘనంగా నిర్వహించారు. జాషువా కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. సమాజంలో పేరుకుపోయిన అంటరానితనం, కులవివక్షపై అలుపెరగని పోరాటం చేసి ధీశాలి జాషువా అని వక్తలు కీర్తించారు.

## పెంపుడు కుక్కలకు రేబీస్ వ్యాక్సిన్ వేయించాలి: మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు

మాచర్ల, జూలై 24 ప్రభాతవార్తః ప్రతి ఒక్కరూ తమ పెంపుడు కుక్కలకు రేబీస్ వ్యాక్సిన్ వేయిచాలని మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు సూచించారు. బుధవారం పట్టణంలోని పెంపుడు, వీధి కుక్కలకు



వెటర్నరీ డాక్టర్ జగదీష్ రేబీస్ వ్యాక్సిన్ అందించారు. ఈ కార్యక్రమాన్ని కమిషనర్ వెంకటదాసు స్వయంగా పర్యవేక్షించారు. కుక్కలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు.

**అధికారులతో భేటీ:** మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు బుధవారం తన కార్యాలయంలో పురపాలక సంఘ డీఈ, ఏఈలతో సమావేశమయ్యారు. పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వీధిదీపాలపై దృష్టి సారించాలన్నారు. అన్నా క్యాంటీన్ పనులపై చర్చించారు. మేజర్ పైపులైన్ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు.



july 25MN 7 PG -GNT.qxd:july 25MN 7 PG -GNT.qxd 01/01/01 7:55 AM Page 1



## 'చంద్రబాబు అంటే సంపద సృష్టికర్త'

పిట్టలవానిపాలెం, జులై24, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి ఫలితంగా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏపికి రూ.15వేల కోట్లు నిధులు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మండల మహిళా తెలుగు అధ్యక్షురాలు సౌపాటిగ్లోరి యునెట్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ



చంద్రబాబు అంటే ఒక దూరదృష్టి గల నాయకుడని, సంపద సృష్టి కర్త అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం వేం ధ్యేయంగా పరిపాలన జరుగుతుందని బాపట్ల శాసన సభ్యులు వేగేశ నరేంద్రవర్మ ఎప్పుడూ చెబుతారని అన్నారు. గత ప్రభుత్వంలో నెల నెల కేంద్రం నుంచి అప్పు తెచ్చామని అటుంటే వినేవాళ్ళమని, ఇప్పటి టిడిపి ప్రభుత్వంలో ఏకంగా రూ.15వేల కోట్లు కేటాయిండం చంద్రబాబు విజయం అన్నారు. కూటమి విజయం అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయించిన కేంద్రప్రభుత్వానికి ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్, బాపట్ల శాసన సభ్యులు నరేంద్రవర్మకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేత

కర్లపాలెం,, జులై24, ప్రభాతవార్త: చింతాయపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకుఏపిఎస్ ఆర్టీసి రిటైర్డ్‌ఎంప్లాయిస్ యూనియన్ బాపట్ల అధ్వర్యంలో ఎంఈవో చేతుల



మీదుగా బుధవారం భోజనం ప్లేట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి 2 విజయశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనివ్వడం అభినంద నీయమన్నారు. చింతాయపాలెం గ్రామస్తులు యూనియన్ సభ్యులు అదిశేషు తానుఈ పాఠశాలలో చదువు కున్నానని మీరు కూడా బాగా చదివి మంచి భవిష్యత్తు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్‌ఆర్టీసి రిటైర్డ్ యూనియన్‌సభ్యులు రామారావు ,అధినారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఉషాకిరణ్, నాగమురళీ, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 'మహిళా సంఘాల బలోపేతానికి కృషి'

కర్లపాలెం, జులై24, ప్రభాతవార్త: మండల సమైఖ్య ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి విశేషంగా కృషి చేస్తున్నట్లు బాపట్ల ఏరియా కో ఆర్డినేటర్, డిపిఎం ఉసురపాటి సుబ్బారావు తెలిపారు. బుధవారం మండల సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశాలు నిర్వహించుకోనుచు పోదుపులు అప్పులు సకాలంలో చెల్లించాలని తెలిపారు.



ప్రభుత్వము మహిళా పక్షపాతములో జీవనోపాధుల మెరుగు కు ప్రాధాన్యత కల్పిసున్నారన్నారు. ఈ క్రమంలో ప్రతి మహిళా ప్రభుత్వం సహకారంతో బ్యాంకు అనుసందానము స్త్రీనిధి ఉన్నతితో పాటు కేంద్రప్రభుత్వ ప్రత్యేకముగా ప్రవేశపెట్టిన రుణాలలో బాగముగా వ్యక్తిగత రుణాలకు ప్రాధాన్యముకల్పిస్తుందన్నారు. సివిల్‌స్కోర్ చెక్ చేసుకుని ఏదైనా అవుత్సాహిక ఉత్పత్తి పారిశ్రామిక సేవా ,వ్యాపార కార్యక్రమాలునిర్వహించుకోను వారు ముద్ర నారీశక్తి, పిఎంఈజిపి ఆహార ఉత్పత్తుల కోస పిఎంఎఫ్‌ఎమ్ ఈ రూ.5లక్షలు పైబడినవారు స్టాట్ అఫ్ ఇండియా లాంటి రుణాలు పొందడానికి అవకాశం కల్పిస్తున్నారని ముద్ర రుణాలు5లక్షల నుంచి 10లక్షల రుణపరిమితి పెంచారన్నారు. ఇది మహిళల ఆర్థిక స్వావలంబనకు నిదర్శమన్నారు. ఎపిఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ లక్షాదికారిణి చేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఏకైక ధ్యేయంగా పనిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకుని ప్రభుత్వ కలను నిజం చేయాలని ఆయన కోరారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల బాహాబాహీ!

తాడేపల్లి, జూలై 24, ప్రభాతవార్త : వడ్డేశ్వరం - ఎయిమ్స్ రోడ్డు బస్టాప్ వద్ద రోడ్డుపై బాహాబాహికి దిగిన స్థానిక పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల వర్గాలుగా చేరి రోడ్డుపై పిడిగుద్దులతో వెలిగిన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు భయాందోళన చెందిన విద్యార్థినులు, స్థానికులు. నిత్యం కళాశాల వదిలే సమయంలో బస్టాప్ వద్ద బైక్‌లకు సైలెన్సర్లు తీసేసి విద్యార్థినులను వేదిస్తున్న ఆకతాయిలు..ప్రశ్నించిన వారిపై ఆకతాయిలు తిరగబడుతూ దూరా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేస్తున్న స్థానికులు, కళాశాల రోడ్డు, బస్టాప్ వద్ద పోలీసుల గస్తీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## కమీషనర్ అలీంబాషాకు యూపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ల అభినందన


మంగళగిరి, జూలై 24, ప్రభాతవార్త : మంగళగిరి పురపాలక సంస్థ కార్యాలయంలో ఇటీవల నూతనంగా నగర కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అలీంబాషా ను బుధవారం నగర పరిధిలోని పలువురు యూపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్లు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా కమీషనర్ అలీంబాషాకు మెడికల్ ఆఫీసర్లు పూలమొక్క అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కమీషనర్



మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్న నేపథ్యంలో నగరంలో ప్రజలు అంటువ్యాధులు బారిన పడకుండా సమిష్టిగా కృషిచేద్దామన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. త్వరలో నగర పరిధిలోని యూపిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లతో సమావేశం ఏర్పాటుచేయడం జరుగుతుందని, మీరందరూ హాజరు కావాలని ఆయన అన్నారు. ఇందిరానగర్ యూపిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూష, మార్కండేయ కాలనీ, కాజ, యర్రబాలెం, కుప్పరావుకాలనీ, కుంచనపల్లి యూపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ఎస్.కె.ముబీనా, డాక్టర్ రాజేష్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నాగేంద్ర కమీషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

## 'వైసిపి పార్టీ అండగా ఉంటుంది'

చెరుకుపల్లి, జూలై 24, ప్రభాతవార్త : చెరుకుపల్లి మండల కసూర్ గా పేట గ్రామానికి చెందిన ఎనుముల వెంకటేశ్వరరావు అనే ఒక విలేకరి కొత్తగా నిర్మించుకున్న ఇంటిని గత నెల 26వ తేదీన కొందరు టిడిపికి చెందినకార్యకర్తలు జెసిబితో ఇంటిని కూల్చివేశారు, ఈమేరకు బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో నేతలు ప్రస్తావించారు. రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ ఈవూరి గణేష్ ఈవిషయంపై మాజీ సిఎం జగన్‌కు వివరించారు. అనంతరం జగన్



స్పందించి పార్టీ పరంగా న్యాయం చేస్తానని పార్టీ వెళ్లేవేళ అండగా ఉంటుందని హామీనిచ్చారు.

## బాలల హక్కులపై అవగాహన



అమృతలూరు, జూలై 24, ప్రభాతవార్త: బేటీ బచావో-బేటీ పడావో (ఆడపిల్లలను రక్షిద్దాం-ఆడపిల్లలను చదివిద్దాం) కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అమృత వాణి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కూచిపూడి శ్రీ కోగంటి వారి హైస్కూల్లో ఆడపిల్లల హక్కుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం. ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాలల హక్కుల గురించి తెలిపారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను చదివించి వారి బంగారు భవిష్యత్తు బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.కె.మేజేఉద్దీన్, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి : అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల, జులై24, ప్రభాతవార్త: భారత దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూస్తుందని బిజేపి నాయకులు, మాజి శాసన మండలి సభ్యులు అన్నం సతీష్‌ప్రభాకర్ తెలిపారు. స్థానిక బిజేపి పార్టీ కార్యాలయంలోబుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నం సతీష్ మాట్లాడుతూ ఏన్డీఏ కూటమి ఏర్పడి అధికారం చేపట్టిన తొలిసారి కేంద్ర బడ్జెట్ సమావేశంలో కేంద్ర ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏపికి ప్రేత్యక స్థానం కల్పించడం చాలా సంతోదాయకమన్నారు. అదే విధంగా రాజదాని నిర్మాణానికి రూ.15వేల కోట్లు మంజూరు చేయడంలో పాటు రాష్ట్రానికి అవసరమైన



నిదులను మంజూరు చేయడానికి పార్లమెంట్ సాక్షి గా ప్రకటించారన్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేలా చర్యలుతీసుకుంటామని చెప్పారు. రాజదాని లేని రాష్ట్రానికి రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిదులను ప్రకటించడంతో ఆంధ్రరాష్ట్ర ప్రజల కల సహకారం అవుతుందన్నారు. రాష్ట్రంలోఉన్న 13 జిల్లాలో 7 జిల్లాలు వెనకబడి ఉన్నాయని వాటికి స్పెషల్‌ప్యాకేజీ ప్రకటించారన్నరు. ఉన్నత చదువులుచదివి ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు ఉద్యోగాలు వెతుకుంటూ వెళుతున్నారన్నారు. అవిధంగా కాకుండా రాష్ట్రంలో పరశ్రమలునిర్మించి ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అన్ని రంగాలలో నరేంద్రమోడి ప్రభుత్వం ఏపికి మరింత అభివృద్ధి చేసేందుకుకేంద్ర రాష్ట్రప్రభుత్వాలు సిద్దంగా ఉన్నాయన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అద్భుతమైన సాంకేతిక పాలన అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రాష్ట్రంలోనూతన ఉత్తేజం తో పాలన చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌సమర్ధవంతమైన పాలన అందిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించి పథకాలనుప్రజలకుఅందించేవిధంగా అన్ని విధాలుగా ముందుకు వెళ్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి భారతీయ పార్టీ తరుపున అన్ని విదాలుగా పూర్తి సహకారం ఉంటుందన్నారు. రాష్ట్ర అబివృద్దిలో భారతీయజనతాపార్టీ ముద్ర ప్రత్యేకంగా ఉంటుందన్నారు. బిజేపి జిల్లా అద్యక్షులు లక్ష్మీనారాయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన సమయంలో హేళన చేశారనిహేళన చేసిన వ్యక్తులే నేడు అటు దేశంలో ఇటు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పెద్దలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలనుచూసి అశ్చర్యపోతున్నారన్నారు. దేశంలో అన్ని నగరాలను అన్ని రాష్ట్రాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మంత్రి వర్గం అభివృద్ధి చేస్తుంటే, అంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ విప్లవాత్మకమైన పాలన అందిస్తూఅభివృద్ధికి శ్రీకారం చుడుతున్నారన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రం అభివృద్ధికి అమడ దూరంలో ఉందన్నారు. ఎన్డీఏ కూటమి ఏర్పడి 50 రోజుల పాలనలోనే ప్రజలు మంచి పాలన అందిస్తున్నారని అనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు బాబునాగేంద్ర, బొడ్డు కృష్ణచైతన్య, కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, నాసిన మణికుమార్, మణియాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షా సప్తాహ్ కార్యక్రమం పక్కాగా నిర్వహించాలి:

### మండల ప్రత్యేకాధికారి కెవివి సత్యనారాయణ

పొన్నూరు, జూలై 24, ప్రభాతవార్త: శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి కెవివి సత్యనారాయణ సూచించారు. మండల పరిధిలోని చింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే నిర్వహిస్తున్న వివిధ రకాల ఆటల పోటీలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి కెవివి సత్యనారాయణ మాట్లాడుతూ



ఉపాధ్యాయులు విద్యార్థుల్లో బోధనాభ్యసన స్థాయిని పెంచేవిధంగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరేవిధంగా, నాణ్యమైన విద్యను అందించాలని ఆదేశించారు. మధ్యాహ్నభోజన పథకం మెనూ ప్రకారం జరుగుతుందా?లేదా? అనే విషయాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, తయారు చేసిన ఆహారపదార్ధాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో ఎంత మంది చిన్నారులున్నారు. వారికి అందిస్తున్న పోషణ పథకాన్ని పరిశీలించారు. ప్రత్యేకాధికారి వెంట ఎంపిడిఓ పిన్నింటి రత్నజ్యోతి, మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, సీడిపిఓ సరికొండ వెంకటరమణ, జడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు వైఎస్టీ సాయి తదితరులున్నారు.

## జీవో నెం.117ను రద్దు చేయాలి: యుటిఎఫ్ వినతి

పొన్నూరు, జూలై 24, ప్రభాతవార్త: పాఠశాల విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతూ యుటిఎఫ్ నాయకులు చేబ్రోలు ఎంపిడిఓ ఎం.జ్యోతికి వినతిపత్రం అందజేశారు. జీవో నెం.117ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల విలీనాన్ని రద్దు చేయాలని, సమాంతర మీడియములను



కొనసాగించాలని డిమాండ్ చేశారు. హైస్కూల్స్‌లో నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులను తొలగించాలని కోరారు. ఎయిడెడ్, మునిసిపల్ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని వివిధ రకాల పాఠశాల విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.రమేష్‌బాబు, డి.నాగేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు ఐ.శ్రీనివాసరెడ్డి, కోశాధికారి కె.శ్రీనివాసరావు, కె.విజయరాజు, జిల్లా కౌన్సిలర్ ఎల్వి రమణారావు, జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాలువల్లో చెత్త వేయొద్దు: మునిసిపల్ కమిషనర్ నయీం అహ్మద్

పొన్నూరు, జూలై 24, ప్రభాతవార్త: గృహ యజమానులు కాలువల్లో చెత్తా చెదారాలను పడవేయవద్దని మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్ కోరారు. పట్టణంలో జరుగుతున్న



ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను ఆయన బుధవారం పరిశీలించారు. నిడుబ్రోలు ఏరియాలోని 8వ వార్డు నుంచి 15వ వార్డు వరకు జరుగుతున్న కాలువ పూడిక తీత పనులను పరిశీలించారు. దోమల ఉధృతికి కారణం కాలువల్లో చెత్తా చెదారాలను పారవేయడమేనన్నారు. కాలువల్లో సిల్ట్‌ను తొలగించి దోమల నివారణకు ఆయిల్‌బాల్స్‌ను కాలువల్లో వదిలారు. ప్రజలు కూడా అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలలో వర్షపునీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. వాడిపారేసిన కొబ్బరి బోండాలు, పాత సీసాలు తదితర చోట్ల నీరు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్‌ఎన్ ప్రసాద్, శానిటరీ సెక్రటరీలు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాషువా ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

### - బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఏపి కార్యదర్శి అశోక్

తెనాలి, జులై 23, ప్రభాతవార్త : నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా ఆలోచనలను, రచనలను, భావజాలాన్ని దార్శనికతను సమాజానికి పరి చేయం చేస్తూ ముందుకు తీసుకువెళ్ళాల్సిన అవసరం ఉందని ది బుద్దిష్టు సొసైటీ ఆఫ్ ఇండియా ఎపి కార్యదర్శి యంద్రపాటి అశోక్‌కుమార్ అన్నారు.



బుధవారం స్థానిక జైమ్ ఫెడరేషన్ కార్యాలయంలో ఆ సంస్థ వ్యవస్థాపకులు కొలెవరపు దేవయ్య ఆధ్వర్యంలో గుర్రం జాషువా 53వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు జాషువా అభిమానులు, సాహితీ వేత్తలు జాషువా చిత్రపటం చెంత పువ్వులుంచి నివాళి అర్పించారు. బుద్ధిష్టు సొసైటీ ఆఫ్ ఇండియా ఎపి కార్యదర్శి యంద్రపాటి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో పుట్టి తెలుగు బాషకు, సాహిత్యానికి ఎనలేని సేవలు చేసిన గుర్రం జాషువాను విశ్వనరుడిగా నిలబెట్టాయని అన్నారు. బలహీన వర్గాల జీవన వ్యధలను సాక్షాత్కరించిన వాడని వారి జీవన గమనంలోని చీకటి చేదించి అక్షర విజ్ఞానమనే వెలుగులు నింపిన జాషువా ఆశయాలను మరింత ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. జాషువా వ్రాసిన సత్యహరిశ్చంద్ర కాటిసీను పాత్రలోని పద్యాలను ఎంతో ప్రాముఖ్యతను సతరించుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జాషువా అభిమానులు, జెఎబిఎఫ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు 'రోటరీ' ద్వారా పౌష్టికాహారం పంపిణీ

తెనాలి, జులై 23, ప్రభాతవార్త :పౌష్టికాహార వారోత్సవాల ప్రాధాన్యత క్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం సంస్థ నిర్వాహకులు బుధవారం స్థానిక మారీసుపేటలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు ఈదర



శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన కార్యవర్గం ఏర్పడ్డాక తొలి కార్యక్రమంగా గర్భిణీ స్త్రీలక పౌష్టికాహారం అందించే కార్యచరణ సంతృప్తిగా ఉందన్నారు. త్వరలో జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగుల అవసరాలకు అనుగుణంగా సిమెంట్ బల్లలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రోటరీ సీనియర్ నాయకులు ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ రోటరీ సంస్థ ద్వారా సామాజిక సేవలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ క్రమంలోనే తాడేపల్లి, మంగళగిరి, తెనాలి, హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన రోటరీ సభ్యుల సమన్వయంతో పోలవరం ముంపు బాధితులకు తోడ్పాటుగా టార్పాలిన్ పట్టాలను, దోమతెరలను గురువారం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 30మంది గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి డి.మురళీకృష్ణ, కోశాధికారి రమేష్‌కుమార్‌జైన్‌బన్సా రి, వెంకట రమణ, మురళి, సుభాని, డాక్టర్ జీవనలత, పావులూరి రాంబాబు, జి.వి.నారాయణ, కె.వి.సుబ్రమణ్యం, ఉపేంద్ర, జాస్తి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 'వేజండ్ల వెంకట సుబ్బారావు సేవా నిరతి స్ఫూర్తిదాయకం'

తెనాలి, జులై 23, ప్రభాతవార్త : వ్యవసాయ విస్తరణాధికారిగా వృతి పట్ల నిబద్ధతతో పని చేసిన వేజళ్ళ సుబ్బారావు సామాజిక బాధ్యతగా అనేక సేవా కార్యక్రమాలను తమ విశ్రాంత జీవితంలో చేపట్టి ఎందరికో స్పూర్తిగా నిలిచారని, వారి బాటలోనే కుమారుడు ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ



ప్రధానోపాధ్యాయుగా అవార్డును అందుకోవడంతో పాటు తండ్రి చేపట్టిన సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్ళడం ముదావహమని విశ్రాంత ఉద్యోగి పిచ్చయ్య అన్నారు. స్థానిక బిసి కాలనీలో వేజళ్ళ సుబ్బారావు మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్టు కార్యాలయంలో బుధవారం సుబ్బారావు 10వ వర్ధంతిని అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించి ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ప్రస్తుత ట్రస్టు నిర్వాహకులు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగ రీత్యా వ్యవసాయ శాఖలో పని చేసినా ఉపాధ్యాయులన్నా, విద్యార్థులన్నా వారి కోసం చేపట్టే సేవలన్నా ఆయనకు మిక్కిలిమక్కువని ఆయన పేరిట మరిన్ని సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. ఈ సందర్భంగా వేజళ్ళ నవ్య రూపొందించిన మా స్పూర్తి ప్రదాత అనే బ్రోచర్‌ను సభలో ఆవిష్కరించారు. విద్య, సాహితీ, కళ, సామాజిక రంగాల్లో సేవలు అందిస్తున్న టి.శివప్రసాద్, ఎం.శ్యామ్యప్రసాద్, కె.శివరామకృష్ణ, బెల్లంకొండ వెంకట్‌లను సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

## వర్సిటీ ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్ గంగాధర్‌కు ఎఎస్ఎన్ కళాశాల అభినందన

తెనాలి, జులై 23, ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్‌గా రాష్ట్ర ప్రభుత్వంచే ఇటీవల నియమించబడిన ఆచార్య కంచర్ల గంగాధర్‌ను బుధవారం ఎఎస్ఎన్ కళాశాల తరపున ప్రిన్సిపల్ కొలసాని రామ్‌చంద్ యూనివర్శి



టీలోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కళాశాల తరపున అభినందనలు తెలిపారు. యూనివర్శిటీ సైన్స్ విభాగంలో ప్రిన్సిపల్‌గా ఉన్న ఆచార్య గంగాధర్‌ను ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్‌గా నియమించడం పట్ల హర్షం వెలిబుచ్చారు. గంగాధర్ ఆధ్వర్యంలో యూనివర్శిటీ మరింతగా అభివృద్ధి చెందాలని, ఎఎస్ఎన్ కళాశాల తరపున రామ్‌చంద్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ విభాగం అధిపతి డాక్టర్ బి.రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## 'సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలి'

తెనాలి, జులై 23, ప్రభాతవార్త : వర్షాల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన పెంచే కార్యచరణకు తగు ప్రాధాన్యత కల్పించాలని మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కారుమూరు హెలెన్‌నిర్మల



అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం ఎఎన్‌ఎంలకు సీజనల్ వ్యాధులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంహెచ్‌ఓ డాక్టర్ హెలెన్ నిర్మల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గాయత్రి దేవి ఎఎన్ఎం సిబ్బందికి డెంగ్యూ, డయేరియా వంటి సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల మరింతగా అవగాహన కల్పించారు. ప్రధానంగా ఇంటి పరిసరాల్లో, ఖాళీ స్థలాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. యాంటీ లార్వాను గుడ్డు దశలోనే నిర్వీర్యం చేయాలన్నారు. ప్రధానంగా కలుషిత నీటి ద్వారా డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తినుబండారాలను బయట నుండి తెచ్చుకుని తినే విదానాన్ని తగ్గించుకుని ఇంట్లోనే తయారు చేసుకునే విధంగా తినే పదార్ధాలు వేడిగా ఉండేలా చూసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలన్నారు. అనంతరం పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, హెల్త్ విజిటర్ ప్రసన్న పుష్పలత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు, శానిటేషన్ సెక్రటరీలు, మున్సిపల్ హెల్త్ విభాగం సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# 'సింబా' ట్రైలర్ లాంచ్

'ప్రపంచంలో ఎయిర్ పొల్యూషన్‌వల్ల 65శాతంమంది చనిపోతున్నారు. అంటే దమ్ము, మందుకంటే.. దుమ్మువల్ల చనిపోయేది పాతిక రెట్లు ఎక్కువ'.. 'వస్తువులు మనతో మాత్రమే ఉంటాయి.. కానీ మొక్కలు మనతోనే ఉంటాయి.. మనతోపాటు పెరుగుతాయి.. మన తరువాత కూడా ఉంటాయి'.. అంటూ అద్భుతమైన డైలాగ్స్‌తో సాగిన సింబా ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది. అనసూయ, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సింబా'. సంపత్ నంది టీం వర్క్స్, రాజ్ దాసరి ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద సంపత్ నంది, దాసరి రాజేందర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సంపత్ నంది అదించిన ఈ కథనకు మురళీ మనోహర్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. అనసూయ మాట్లాడుతూ.. 'వృక్షో రక్షతి రక్షితః అనే కాన్సెప్ట్ అందరికీ తెలిసిందే. సింబా చాలా మంచి కాన్సెప్ట్‌తో రాబోతోంది. సూపర్ నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ రాబోతోంది. ఈ సినిమాఒక్కరికి నచ్చినా కూడా ఒక్కరిలోనూ మార్పు తెచ్చిన ఎంతో మార్పు వస్తుంది. ఇంత మంచి చిత్రంలో నాకు ఛాన్స్ రావడం, ఇంతమంది టాలెంటెడ్ పర్సన్‌తో పనిచేయడం ఆనందంగా వుంది. మురళీమనోహర్ మాట్లాడుతూ, 'నన్ను నమ్మి నాకు అవకాశం ఇచ్చిన సంపత్ నంది రాజేందర్‌కి థాంక్స్. నన్ను దర్శకుడిగా ఆయన లాంచ్ చేస్తానన్నారు. ఈ మూవీ స్క్రీన్‌ప్లే ఆయన నేను దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో నటించిన ప్రతి ఒక్క ఆర్టిస్ట్‌కు థాంక్స్. నాకు అద్భుతమైన టెక్నికల్ టీం దొరికింది. మా సినిమా ఆగస్ట్9న రాబోతోంది. ఇది సూపర్ నేచురల్ క్రైమ్ థ్రిల్లర్. అందరికీ సినిమా నచ్చుతుందనే భావిస్తున్నానని అన్నారు. నిర్మాత దాసరి రాజేందర్ మాట్లాడుతూ, 'సంపద్ నంది' చెప్పిన పాయింట్ నాకు నచ్చింది. ఈ సినిమాలో నటించిన నటీనటులందరికీ థాంక్స్. సినిమా కోసం పనిచేసిన టెక్నీషిన్లందరికి థ్యాంక్స్. దివి మాట్లాడుతూ, 'సింబా చిత్రంలో మంచి సందేశం ఉంది. మేం ప్రాణం పెట్టి సినిమాను చేశాం. నాకు ఇంత మంచి చిత్రంలో అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు థాంక్స్ ఆగస్టు 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి 'అని అన్నారు. వశిష్ట మాట్లాడుతూ, సింబా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన వారందరికీ థాంక్స్. నాకు ఇంతమంచి పాత్రను ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఈ చిత్రంలో నటించినందుకు గర్వంగా వుంది. ఆగస్ట్9న మాచిత్రం రాబోతోంది.



# 26న 'గల్లీ గ్యాంగ్ స్టార్స్'

సంజయ్ శ్రీరాజ్, ప్రియ శ్రీనివాస్, భరత్ మహాన్, రితిక ప్రధాన పాత్రలలో తెరకెక్కించిన చిత్రం గల్లీగ్యాంగ్‌స్టార్స్. ఈ సినిమాని డా.ఆరవేటి యశోవర్ధాన్ ఏబిడి ప్రొడక్షన్స్ బ్యానర్‌లో నిర్మించారు. ఈసినిమా ఈనెల 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు ధర్మ మాట్లాడుతూ, గల్లీ గ్యాంగ్ స్టార్స్ అనేది ఒక సినిమా కాదు. నిజ జీవితంలో ఎందరో అనాధలు ఎదురుకునే రోజువారి సంఘటనలు. అనాధల బాధ్యత సమాజం తీసుకోక పోతే ఆ సమాజం ఎన్ని దారుణాలు ఎదుర్కోవాల్సి వస్తుందో వాస్తవికంగా తెరకెక్కించడంజరిగింది. సినిమా షూటింగ్ అంతా నెల్లూరులో 76 రోజుల పాటు చేయడం జరిగింది. ఎన్నోసార్లు అనుకున్న ప్రతిసారి ప్రొడ్యూసర్ యశోవర్ధాన్ ధైర్యంగా అడుగు ముందుకు వెయ్యటం వల్లనే ఈ సినిమా ఈ రోజు రిలీజ్ కాబోతుంది.



చిన్నప్పటి నుంచి సినిమా అంటే ఎనలేని మక్కువ కలిగిన యశోవర్ధాన్ సినిమా నిర్మాణం వైపు అడుగులువేసి ఎబిడి ప్రొడక్షన్స్ అనే బ్యానర్‌ని నిర్మించి టాలెంట్ ఉన్న యంగ్ డైరెక్టర్స్‌కి అవకాశం ఇస్తూ వరుసగా మూడు సినిమాలు నిర్మించారు. దానిలో మొదటి సినిమా ప్రయోగాత్మకమైన చిత్రం 'మే 16'. ఇది ఒక మోనో డ్రామా. ఆ తర్వాత చిత్రం నెల్లూరు గల్లిలో జరిగే మాస్ డ్రామా సినిమా 'గల్లీ గ్యాంగ్ స్టార్స్'. ఈ సినిమా ఈ నెల 26న రిలీజ్ కానుంది. ఇదే బ్యానర్‌లో వస్తున్న మరో సినిమా ఇప్పుడు పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఒక పక్క డాక్టర్‌గా తన బాధ్యతలని ఇంకో పక్క తనకి ఎంతో ఇష్టమైన సినిమాలని రెండింటిని బ్యాలెన్స్ చేస్తున్నారు. ఎబిడి ప్రొడక్షన్స్‌తో, మరెన్నో గొప్ప చిత్రాలకు తన సహకారం అందించాలని, సిని చరిత్రలో తన కంటూ కొంతగుర్తింపు సంపాదించాలని ఆశిస్తున్నాను.




# 'జామ్ జంక్షన్' మ్యూజిక్ కాన్సెప్ట్ అద్భుతం

'జామ్ జంక్షన్ మ్యూజిక్ కాన్సెప్ట్ నాకు చాలా నచ్చింది. కొత్తగా అనిపించింది. ఇలాంటి కాన్సెప్ట్ ఎక్కడా జరగలేదు. దీన్ని చాలా అద్భుతంగా చేయాలనిపించింది. చాలా మంది ట్యాలెంటెడ్ వాళ్లని ఒక ఫ్లాట్ ఫాం మీద చూడబోతున్నాం. సిక్స్ బ్యాండ్ వన్‌బైవన్ పెర్ఫార్మ్ చేస్తుంటే చూడటం మామూలు ఎక్స్‌యిట్మెంట్ వుండదు' అన్నారు డైరెక్టర్ మారుతి. డైరెక్టర్ మారుతి ప్రజెంట్స్ బిగ్గెస్ట్ మ్యూజికల్ ఈవెంట్ జామ్ జంక్షన్ షో సెప్టెంబర్ 6న హైటెక్స్ గ్రౌండ్స్‌లో జరగనుంది. ఈవెంట్ కర్టెన్‌రైజర్ ప్రెస్‌మీట్ గ్రాండ్‌గా జరిగింది. సెన్సేషనల్ కంపోజర్ తమన్, నిర్మాత ఎస్కేఎన్ ఈ ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. ప్రెస్‌మీట్‌లో డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, జామ్ జంక్షన్‌లో ఎవరైతే బాగా ఇంప్రెస్ చేస్తారో వారికి క్యాష్ ప్రైజ్‌తో పాటు మా మూవీస్‌లో ఒక చిన్న సినిమా కూడా మ్యూజిక్ చేసే ఛాన్స్ ఇస్తామని అనౌన్స్ చేశాం. ఇంది హెల్దీ ఎట్మాస్ఫియర్‌లో టీమ్ అందర్నీ ఎంకరేజ్ చేయడానికి చేస్తున్న ప్రోగ్రాం ఇది. అందరూ వచ్చి ఎంకరేజ్ చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. తమన్ ఇక్కడి వచ్చి వీళ్లందరినీ ఎంకరేజ్ చేయడం చాలా ఆనందంగా వుంది. జామ్ జంక్షన్ చాలా పెద్దగా గ్రో అవుతుంది. దీన్ని నెక్స్ట్ లెవల్‌కి




తీసుకోళ్లబోతున్నాం. పెద్ద రేంజ్‌లో ఆడియన్స్‌కి చూపించబోతున్నాం అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ, నేను బ్యాండ్ నుంచే వచ్చాను. బ్యాండ్ ఎమోషన్ నాకు తెలుసు. ఇప్పటికీ రెగ్యులర్‌గా బ్యాండ్ మ్యూజిక్‌కి వెళ్లాను. ఎలాంటి పాటలు ప్లే చేస్తున్నారు? ఎలాంటి పాటలకు ఆడియన్స్ కనెక్ట్ అవుతున్నారు. ఎంత అప్డేట్‌గా వున్నాం ఇవన్నీ చెక్ చేసుకుంటాను. బ్యాండ్ నుంచి ఎన్నో నేర్చుకున్నాను. హైదరాబాద్ ఇప్పుడు మ్యూజికల్ సిటీ. చాలా మంచి బ్యాండ్స్, మ్యూజిషన్స్ వస్తున్నారు. వారితో కలిసి పని చేస్తున్నాను. జామ్ జంక్షన్‌లో పార్టీ అవ్వడం ఆనందంగా వుంది. కాంపిటేషన్‌లా కాకుండా మీ హైలో మీరు ప్లే చేయాలని కోరుకుంటున్నాను. మారుతి బ్యాండ్స్‌ని హైదరాబాద్ ప్రమోట్ చేస్తున్నారని తెలిసి ఆనందంగా అనిపించింది. ఆరు బ్యాండ్స్‌తో మొదలౌతుంది.త్వరలోనే 60కి చేరుతుందని భావిస్తున్నాను. అందరికీ గుడ్‌లక్ చెప్పారు. నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ, మంచి ప్రయత్నం చేస్తున్న టీంలో అందరికీ ఆల్‌దిబెస్ట్. లాస్ట్ ప్రెస్ మీట్‌లో ఇందులో విన్నర్‌కి నా బ్యానర్‌లో మ్యూజిక్ చేసే అవకాశం ఇస్తానని చెప్పాను. మారుతికి, తమన్‌కి చాలా థాంక్స్. తమన్ చాలా బిజీలో వుండి కూడా ఇక్కడి వచ్చి బ్యాండ్స్‌ని విష్ చేయడం ఆనందంగా వుంది అన్నారు. శ్రీ ఈవెంట్స్ కంపెనీ ఫౌండర్, సీఈవో శ్రీ మాట్లాడుతూ, మారుతికి తమన్‌కి ఎస్కేఎన్ కి చాలా థాంక్స్. జామ్ జంక్షన్ కాన్సెప్ట్ చాలా యూనిక్‌గా వుంటుంది. ఇందులో సిక్స్‌డిఫరెంట్ స్టేజస్ వుంటాయి. సెషన్‌రౌండ్స్ వుం టాయి. మొదటి నాలుగు రౌండ్స్‌లో వోన్ కంపో జిషన్, ఐదు రౌండ్ టాలీవుడ్, ఆరు ఇన్‌స్టుమెంటల్, లాస్ట్ ఫ్యుజన్ సాంగ్స్.

# శివన్న 131వ చిత్రం షురూ

కరుణాడ చక్రవర్తి శివన్న తన 131వ చిత్రాన్ని ప్రారంభించబోతున్న నేపథ్యంలో ఆయన అభిమానులకు కొత్త అప్‌డేట్ వచ్చింది. ఇటీవల ప్రొడక్షన్ టీం శివన్న పుట్టినరోజున ఇంట్రడక్షన్ టీజన్‌ను విడుదలచేసి అభిమానులను ఉత్సాహపరించింది. ఇప్పుడు ఈ సినిమా మేకింగ్‌కి చిత్ర యూనిట్ సిద్ధమైంది. శివన్న 131వ సినిమా ముహూర్తం త్వరలో జరగనుంది. శివన్న తన 131వ సినిమా షూటింగ్‌ను ప్రారంభించనున్నారు. హ్యాట్రిక్ హీరో శివరాజ్ కుమార్ 131 సినిమా షూటింగ్‌లోకి దిగేందుకు టీమ్ రెడీ అవు తుండగా, టీమ్ మొత్తం తాజాగా శివన్నను కలిశారు. దర్శకుడు కార్తీక్ అద్వైత్, నిర్మాతలు ఎన్.ఎస్.రెడ్డి, సుధీర్, సినిమాటోగ్రాఫర్ ఎ.జె.శెట్టి, ఎడిటర్ దీపు ఎస్.కుమార్ హ్యాట్రిక్ స్టార్‌ని అతని నాగవార నివాసంలో కలిసి ఫోటోలు దిగారు. కార్తీక్ అద్వైత్ ఈ చిత్రం ద్వారా శాండల్‌వుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. ఇది దర్శకుడిగా అతని రెండవ చిత్రం. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో శివన్న డిఫరెంట్ క్యారెక్టర్ కనిపించనున్నాడు. వి.ఎం 'ఘోస్ట్' ఫేమ్ ప్రసన్న, 'సీతారామం' ఫేమ్ జయ కృష్ణ ఈ చిత్రానికి రచయితలుగా సహకరిస్తున్నారు. విక్రమ్ వేద, ఆర్‌డిఎక్స్, కైతి ఫేమ్ సామ్ సి.ఎస్ సంగీతం అందించగా, ఎజె.శెట్టి సినిమాటోగ్రఫీని నిర్వహించనున్నారు. ఎడిటింగ్ దీపు ఎస్.కుమార్, ఆర్ట్ డైరెక్షన్: రవి సంతేహక్లు, భువనేశ్వరి ప్రొడక్షన్స్ పతాకంపై ఎస్.ఎన్.రెడ్డి, సుధీర్ పి. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రమణారెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.



# 'పరాక్రమం' టీజర్ విడుదల

బిఎస్‌కె మెయిన్ నరస్కీమ్ పతాకంపై బండి సరోజ్ కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'పరాక్రమం' శృతి సమన్వి, నాగలక్ష్మి, మోహన్ సేనాపతి, నిఖిల్ గోపు,అనిల్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈసినిమా ఆగస్టు 22న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూవీ రిలీజ్ అనౌన్స్‌మెంట్ టీజర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా..బండి సరోజ్‌కుమార్ మాట్లాడుతూ, మా పరాక్రమం సినిమా చిరంజీవి బర్త్‌డే సందర్భంగా ఆగస్టు 22న విడుదల చేస్తున్నాం. చిరంజీవిని కొందరు గారు అని పిలవమని కామెంట్స్ పెడుతున్నారు. మన ఇంట్లో అమ్మని అమ్మ అనే పిలుస్తాం అమ్మగారు అని పిలవం. అలాగే నన్ను ఎంతో ఇన్స్‌పైర్ చేసి చిరంజీవిని చిరంజీవి అనే పిలుస్తాను. పరాక్రమం సినిమాకి వస్తే ఇదొక సంఘర్షణతో కూడుకున్న కథ. నేను మిడిల్ క్లాస్ కుటుంబం నుంచి వచ్చాను. నారాయణ గూడ బాయ్స్ హాస్టల్‌లో ఉండేవాడిని. ఆర్టీవో ఆఫీసర్ అబ్బాయి మా పొరుగునే ఉండే వాడు. వాళ్లది రిచ్ ఫ్యామిలీ. ఒకరోజు నేను క్రికెట్ ప్రాక్టీస్ చేస్తుంటే.. క్రికెటర్‌వి అవుతావా మీ ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ ఏంటీ.. వెనకు చూసి ముందుకు వెళ్లాలి బ్రదర్ అన్నాడు. ఆ రోజు ఆయన అన్న మాటలు నాలో కసిని నింపాయి. అతను నన్ను తలెత్తుకుని చూడాలి అనుకున్నా.. ఆ ఫైర్‌తోనే నాలోవరాజు క్యారెక్టర్ రాసుకున్నాను. బ్రదర్ ఎక్కడున్నావో థ్యాంక్స్ చెబుతున్నా. నేను నిర్భంధం, నిర్భంధం2, మాంగళ్యం సినిమాలను రూపొందించాను. అవి డిజిటల్‌గా ముందుకొచ్చాయి. ఒక మంచి ఫీచర్ ఫిల్మ్ చేయాలనుకున్నప్పుడు మాత్రం నా స్టైల్ మార్చాలని ఫిక్స్ అయ్యా. అలా మార్చి చేసిన సినిమానే పరాక్రమం. ఈ సినిమా అన్ని వర్గాల వారు ఇబ్బంది లేకుండా చూడొచ్చు. నేను చిత్ర పరిశ్రమలో ఎదగాలని కోరుకునే వారు ఎంతో ఉన్నారు. వారికి థ్యాంక్స్ చెబుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో రిలీజ్ చేసిన పరాక్రమం డేట్ అనౌన్స్‌మెంట్ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉండి ఆకట్టుకుంటోంది.




సినిమాని థియేటర్‌లో చూడాలనే క్యూరియాసిటీని క్రియేట్ చేస్తోంది. పరాక్రమం రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కార్యక్రమంలో ఇతర చిత్ర బృందం పాల్గొన్నారు.

# 26న 'ఆపరేషన్ రావణ్'

పలాస, నరకాసుర వంటి చిత్రాలతో హీరోగా మంచి పేరు తెచ్చుకున్న రక్షిత్ అట్లూరి నటిస్తున్న కొత్త సినిమా 'ఆపరేషన్ రావణ్' ఈ సినిమాలో రాధిక శరత్‌కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య తెలుగు, తమిళ భాషల్లో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'ఆపరేషన్ రావణ్' సినిమా ఈ నెల 26వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ తన లేటెస్ట్ ఇంటర్వ్యూలో తెలిపారు. హీరో రక్షిత్ అట్లూరి. కోవిడ్ టైమ్‌లో 'ఆపరేషన్ రావణ్' మూవీ ఆలోచన మొదలైంది. 'పలాస' సినిమా తర్వాత మా సుధాస్ మీడియాలో ఎలాంటి సినిమా చేయాలనే చర్చ మొదలై న్పుడు ఇప్పుడు యంగ్ జనరేషన్ ఆడియెన్స్‌కు రీచ్‌అయ్యేలా థ్రిల్లర్ మూవీ నిర్మిస్తే బాగుంటుందని అనిపించింది. నాన్న గారికి సినిమాల మీద ఉన్న ఫ్యాషన్ నాకు తెలుసు. పలాస టైమ్ నుంచి ఆయన కథా చర్చల్లో పాల్గొనేవారు. ఆ కాన్ఫిడెన్స్‌తోనే ఈ మూవీ చేయాలనుకున్నాం. కథ అనుకున్న తర్వాత సెట్స్ మీదకు వెళ్లేందుకు కావాల్సినంత టైమ్ దొరికింది. అప్పుడు నేను నరకాసుర, శశివదనే రెండు సినిమాలు చేస్తున్నా. ఈ రెండు సినిమాలు కంప్లీట్ చేసేటప్పటికి 'ఆపరేషన్ రావణ్' కథను బాగా డెవలప్ చేసేంత టైమ్ దొరికింది. పర్ఫెక్ట్ స్క్రిప్ట్ అయ్యాక సెట్స్ మీదకు వెళ్లాం. షూటింగ్ టైమ్‌లో నాన్న గారి డైరెక్షన్ పట్ల నాతో పాటు రాధిక, చరణ్ రాజ్‌లాంటి వాళ్లంతా హ్యాపీగా ఫీలయ్యారు. సినిమా టైమ్‌లో నాన్నగారే గైడ్ చేసేవారు. ఆయన అన్నీ తెలుసుకునే దర్శకత్వంలోకి వచ్చారు. తండ్రి దర్శకత్వంలో నటించే అవకాశం ఎంతమందికి వస్తుందో తెలియదు. మాఫాదర్ డైరెక్షన్‌లో నటించడం సంతోషంగా వుంది.మా 'ఆపరేషన్ రావణ్' సినిమాను ఎక్కువమంది ఆడియెన్స్‌కు రీచ్ చేసేందుకు సిల్వర్ కాయిన్ గిఫ్ట్ ఇస్తున్నామని ప్రకటించాం. సినిమా చూసి ఫస్టాఫ్‌లోగా సైకో ఎవరన్నది కనిపెట్టి మేము ఇచ్చిననంబర్‌కు వాట్సప్ పంపిస్తే వారికి సిల్వర్ కాయిన్ ఇవ్వబోతున్నాం. విజయవాడ, వైజాగ్ వంటి నగరాల్లో నాచేతులమీదుగాకాయిన్ ఇస్తాం. 'ఆపరేషన్ రావణ్' సినిమాలో సందేశం ఏమీ ఉండదు. ఈసినిమాలో సైకో చిన్నప్పటి నుంచి అలా ఉండదు. కొన్ని పరిస్థితుల వల్ల అలా అవుతాడు.



# 'బహిష్కరణ' సక్సెస్ మీట్

యాభైకిపైగా చిత్రాల్లో హీరోయిన్‌గా, విలక్షణ పాత్రల్లో మెప్పించిన నటి అంజలి తాజాగా 'బహిష్కరణ' అంటూ వచ్చారు. జీ5 పిక్చర్స్ ఇండియా బ్యానర్స్‌పై రూపొందిన ఈ వెంబ్ సిరిస్‌కు ముఖేష్ ప్రజాపతి దర్శకత్వం వహించారు. విలేజ్ రివేంజ్ డ్రామా జోనర్‌లో రూపొందిన ఈ వెబ్‌సిరిస్ జులై 19 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ప్రస్తుతం ఈ వెబ్ సిరీస్‌కు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ క్రమంలో సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజలి మాట్లాడుతూ, 'ఏదైనా కొత్తగా ట్రై చేయాలనే క్రమంలో పుష్ప అనే పాత్రను ఎంచుకున్నాను. ఈ క్యారెక్టర్ నాతో ఏడాదిన్నరకు పైగా ట్రావెల్ చేసింది. ఈ పాత్రను నేను అంత ఈజీగా వదిలి పెట్టలేను. పుష్ప ఆడియెన్స్ అందరికీ నచ్చింది. నటిగా నేను బెస్ట్ ఇవ్వాలని అనుకుంటారు. కానీ ఇలాంటి పాత్రలు రాయడం గొప్ప. బహిష్కరణను ఇంత గొప్పగా రాసిన ముఖేష్‌కి థాంక్స్. ప్రసన్న విజువల్స్ గురించి అందరూ చెబుతున్నారు. సిద్ధార్థ్ ఆర్ ఆర్ అదిరిపోయింది. రవీంద్ర విజయ్ వంటి ఆర్టిస్ట్‌తో పనిచేయడం కిక్కిస్తుంది. శివయ్య పాత్రను రవీంద్ర తప్పా ఇంకెవ్వరూ ఇంతబాగా పోషించలేదు. దర్శిగా శ్రీతేజ్ బాగా నటించారు. ఇంతమందికి మా చిత్రం రీచ్ అయిందంటే దానికి కారణం. జీ5 ప్రాజెక్ట్‌కి పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా వెబ్ సిరీస్‌ను చూడని వాళ్లంతా కూడా చూడండి. అందరికీ నచ్చుతుంది' అని అన్నారు. ముఖేష్ ప్రజాపతి మాట్లాడుతూ, జీ5, ప్రశాంతి వల్లే నా ప్రాజెక్ట్ ఇక్కడి వరకు వచ్చింది. అంజలి ఇచ్చిన సపోర్ట్‌ను ఎప్పటికి మర్చిపోలేను.



నాకు మంచి స్నేహితురాలు దొరికారు. మా వెబ్‌సిరీస్‌ను ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థ్యాంక్స్. శ్రీతేజ్ మాట్లాడుతూ, 'మా వెబ్ సిరీస్‌కు మంచి ఆదరణ లభిస్తోంది. మీడియా నుంచి మంచిరివ్యూలు వచ్చాయి. ఎమోషనల్‌గా సాగే ఈ బహిష్కరణ ది బెస్ట్ వెబ్ సిరీస్‌గా మారుతుంది. అంజలి విలక్షణ నటి ఆమెతో కలిసి నటించడం ఆనందంగావుంది. ఈ వెబ్ సిరీస్‌కు పుష్పపాత్ర హైలెట్. ఇంకా చూడని వాళ్లంతా మా వెబ్‌సిరీస్ చూడండి' అని అన్నారు. సిద్ధార్థ్ సదాశివుని మాట్లా డుతూ, 'ముఖేష్‌తో ఈ ప్రాజెక్ట్ కోసం ఐడియా నుంచే ప్రయాణం చేశాను. ఇందులో ఓ యూనిక్ పాయింట్ వుంటుంది. అది నాకుచాలా నచ్చింది.

# 'భగవంతుడు' స్పెషల్ పోస్టర్ రిలీజ్

యంగ్ టాలెంటెడ్ హీరో తిరువీర్ నటిస్తున్న కొత్త సినిమా 'భగవంతుడు'. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ నటుడు రిషి ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాను ఏషియన్ ఫిలిమ్స్ నారాయణ దాస్ నారంగ్, పనస శంకరయ్య గౌడ్ సమర్పణలో రవి పనస ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ వన్‌గా నిర్మిస్తున్నారు సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రవి పనస. ఈ సినిమాతో గోపి.జి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రొమాంటిక్ పీరియడ్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న 'భగవంతుడు' సినిమా నుంచి హీరో తిరువీర్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. భగవంతుడు సినిమా ప్రస్తుతం రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది. అత్యున్నత సాంకేతిక విలువలతో ఈ సినిమా రూపొందిస్తున్నారు. తెలుగుతెరపై ఈ సినిమా ఒక గొప్ప ప్రయత్నంగా పేరు తెచ్చుకోనుంది. నటీనటులు: తిరువీర్, ఫరియా అబ్దుల్లా, రిషిలతో పాటు రవీందర్ విజయ్, షెల్లీ కిషోర్, కాలకేయ ప్రభాకర్, చిరాగ్ జానీ తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: రాజ్ తోట, మ్యూజిక్: కె.పి, ప్రొడక్షన్ డిజైనర్: గాంధీ, ఎడిటర్: ప్రవీణ్ పూడి, సమర్పణ: ఏషియన్ ఫిలిమ్స్ నారాయణ దాస్ నారంగ్, పనస శంకరయ్య గౌడ్, బ్యానర్: రవి పనస ఫిలిం కార్పొరేషన్, పిఆర్ఓ: జిఎస్‌కె మీడియా, నిర్మాత: రవి పనస, స్టోరీ, డైరెక్షన్: గోపి.జి.



25-7pg5.qxd:25-7pg5.qxd 01/01/01 6:22 AM Page 1



# ఎమ్మెస్పీని చట్టబద్ధం చేయాలి



## ప్రభుత్వంపై ఒత్తిడి తెండి: రాహుల్‌ను కోరిన రైతు నేతలు

**న్యూఢిల్లీ,జులై 24:** రైతు ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను నిర్ణయించి చట్టబద్ధంచేయాలని కోరుతూ ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని అలాగే ప్రస్తుత ఎంఎస్పీ వ్యవస్థనుప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరుతూ రైతు సంఘాలప్రతినిధులు ఎఐసిసి నాయకుడు ఇండియాకూటమినేత రాహుల్‌గాంధీని కలిసారు. బుధవారం పార్లమెంటు ఆవరణలో 12 మంది రైతునాయకులు ఆయన్ను కలిసారు. వీరిలో పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వారు న్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కెసివేణుగోపాల్, దీపిందర్‌సింగ్ హుడాలు కూడా రైతునేతలతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. రైతులను పార్లమెంటు ఆవరణ లోనికి అనుమతించరన్న అనుమానం ఉంది. దీనితో మేం వారిని ఆహ్వానించామని అయినా వారిని పార్లమెంటులోపలికి అనుమతించలేదని, ఎందుకంటే వారు రైతులు అందుకేనని రాహుల్ అన్నారు. రైతులవాణిని పార్లమెంటులో వినిపిస్తామని రాహుల్ అన్నారు.

రైతులంతా ఢిల్లీకి మళ్లీ మార్చి నిర్వహించాలని నిర్ణయించుకున్నారని వారి హక్కులను ఎవ్వరూ అడ్డగించలేరని అవసరమైతే ప్రైవేటు మెంబర్ బిల్లు అనుకుంటే మేం అందుకు కూడా సిద్ధమేనన్నారు. రైతునేత జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం విఫలం చెందిందని, స్వామినాథన్ కమిటీ నివేదిక అమలు విధిగా చేపట్టాల్సిందేనని, మేం ఢిల్లీకి మార్చి నిర్వహించక తప్పదని అన్నారు. అంతకుముందు రైతు నాయకులు తమతమ రాష్ట్రాల్లో ఉన్న సమస్యలను రాహుల్‌కు వివరించారు. దీర్ఘకాలికంగా ఉన్న డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టాలని వారు విజ్ఞప్తిచేసారు. 2020లో నిరస నలు చేసిన తర్వాత ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలుచేయలేదని రైతు ప్రతినిధులు చెప్పారు. రైతు సంఘాలు దేశ వ్యాప్తంగా నిరస నలుచేస్తూ రైతు ఉత్పత్తులకు కనీస చట్టబద్ధత కల్పించాలని స్వామినాథన్ కమిషన్‌న ఇవేదికలు అమలుచేయాలని, సి2ప్లస్50ఫార్ములా అమలు చేయాలని మద్దతుధరలు లెక్కించే సమయంలో ఉత్పత్తి వ్యయం, భూమి ధరలనుకూడా పరిగణనలోనికి తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మాత్రం ఎ2ప్లస్ ఎఫ్ఎల్‌ప్లస్ 50 శాతం అన్న విధానం అమలుకు మీనమేషాలు లెక్కిస్తోందని రైతునేతలు చెప్పారు. మద్దతుధర నిర్ణయ విధానం మార్పుతోపాటు కనీసమద్దతుధరకు చట్టబద్ధత కల్పించాలని వారిప్రధాన డిమాండ్లుగా ఉన్నాయి. రెండేళ్లక్రితం ఇవే డిమాండ్లతో సుదీర్ఘంగా నిరసన నిర్వహించారు. ఈనిరసనలు నిరవధికంగా నిర్వహించేందుకు రైతుసైన్యం ట్రాక్టర్లలోనే తమ నిత్యావసరాలను తెచ్చుకున్నారు. ఢిల్లీ నగరంలోకి వచ్చే కీలక రోడ్లన్నింటినీ మూసివేసారు.

ఢిల్లీ సరిహద్దుల్లో బైఠాయింపుతోపాటు రాష్ట్రాల్లోపోలీసులకు రైతులకు మధ్యజరిగిన ఘర్షణలతో ప్రభుత్వం దిగివచ్చింది. వివాదాస్పద మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కితీసుకుంటున్నట్లుప్రకటించింది. ఎంఎస్‌పికి సంబంధించి రైతులు ఫార్ములా మార్పుకోరడంతో పెండింగ్ లోనే ఉంచింది. రెండోసారి కూడా ఢిల్లీచలో నిర్వహించారు. రైతురుణమాఫీ చేయాలని, విద్యుత్ ట్యారిఫ్‌లు నిలిపివేయాలని డిమాండ్ చేసారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో ఈధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనలకారణంగానే కీలక రాష్ట్రాల్లో బిజెపిసీట్లను కోల్పోయింది. ప్రభుత్వం ఐదేళ్ల ఎమ్మెస్పీ కాంట్రాక్టును ఆఫర్‌చేసింది. పాతపద్ధతిలోనే కొనసాగించేందుకు సూచిస్తే రైతులు నిరాకరించారు. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్‌మజదూర్ మోర్చాలు ముందు రోజు ప్రధానిమోడీ దిష్టిబొమ్మను దహనం చేసాయి. అంతేకాకుండా ఆగస్టు 15వ తేదీ దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించాలని పిలుపునిచ్చారు.



# అధ్యక్ష రేసులో కమలా హ్యారిస్

## పెరుగుతున్న మద్దతు

## జోరుగా అందుతున్న విరాళాలు

**వాషింగ్టన్,జులై 24:** అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ అభ్యర్థిగా భారత సంతతి అమెరికన్ కమలా హ్యారిస్ పేరు అధికారికంగా ఇంకా ఖరారుకానప్పటికీ ఆమెకు మద్దతు విపరీతంగా పెరుగుతోంది. బైడెన్ వైదొలిగి కమలా హ్యారిస్ పేరు ప్రచారంలోకి వచ్చినవెంటనే ఆమెకు విరాళాలు జోరుగా అందుతున్నాయి. పార్టీలోని మెజార్టీ నేతలంతా ఆమెకే మద్దతుప్రకటించడంతో త్వంలోనే అధికారిక ప్రకటన వెలువడుతుందని చెపుతున్నారు. ఈ క్రమంలో ఆమె తొలిసారిగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆమె దేశభవిష్యత్తుకోసం ఈ ఎన్నికల్లో పోరాడుతున్నట్లు ప్రకటించారు. విస్కాన్సిన్‌లోని మిల్వాకీలో కమలా హ్యారిస్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. బిలియనీర్లు, పెద్దపెద్ద సంస్థల మద్దతుపై ట్రంప్ ఆధారపడుతున్నారు. ప్రచార సహకారం కోసం వారితో బేరసారాలుచేస్తున్నారని ఎద్దేవాచేసారు. తన ప్రచారానికి విరాళాలు ఇచ్చినవారికి చమురు కంపెనీలు ఇస్తామని హామీ ఇస్తున్నారని, కానీ మా పార్టీ అలా కాదని ప్రజాశక్తితో ప్రచారం చేస్తున్నామని అన్నారు. అధ్యక్ష ఎన్నికల చరిత్రలోనే 24 గంటల్లో మాకు భారీ ఎత్తున విరాళాలు వచ్చాయని ప్రజలమద్దతుతోనే అది సాధ్యమైందని, ప్రజాప్రయోజనాలే తొలిప్రాధాన్యంగా మేం పాలన అందిస్తామని కమలా హ్యారిస్ అన్నారు.

ఈదేశాన్ని వెనక్కి తీసుకెళ్లాలని ట్రంప్ కోరుకుంటున్నారని కానీ మేం అలా జరగనీయబోమని అమెరికన్ల భవిష్యత్తు తరాలకోసం స్వేచ్ఛకోసం మేం పోరాడతామని అమెరికన్లంతా తుపాకీ హింస భయాలు లేకుండా స్వేచ్ఛగా జీవించాలని మాతృత్వపు స్వేచ్ఛను గౌరవిస్తామని తమ శరీరాలకు సంబంధించి నిర్ణయం తీసుకునే హక్కు మహిళలకు ఉంటుందని, వారేంచేయాలో చెప్పే హక్కు ప్రభుత్వాలకు ఉండదని అన్నారు. అబార్షన్లపై నిషేధం విధించాలన్న ట్రంప్ ఆలోచనలను మేం అడ్డుకుంటామని హ్యారిస్ అన్నారు. పోరాడితేనే విజయం దక్కుతుందని అందుకే తాను అధ్యక్షరేసులోకి దిగానని ఆమె వెల్లడించారు.

# హైవే బారికేడ్లు వెంటనే తొలగించండి

## హర్యానాకు సుప్రీంకోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ,జులై 24:** సమస్యల పరిష్కారంకోసం ఆందోళన చేస్తున్న రైతులకు ప్రభుత్వానికి మధ్య విశ్వాసం లోపించినట్లు గుర్తించామని సుప్రీంకోర్టు ప్రకటించింది. వారి డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కొన్ని చర్యలు తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తంచేసింది. శంభూ సరిహద్దు వద్ద పరిస్థితులపై హర్యానా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలుచేసింది. రైతుల సమస్యలను తీర్చేందుకు మీరు కొన్ని చర్యలుచేపట్టాలని లేదంటే వారు ఢిల్లీకి ఎందుకు రావాలని భావిస్తారు ఇక్కడినుంచి మీరు మంత్రులను పంపిస్తున్నారు సరే కానీ మీపై వారికి విశ్వాసం లోపించినట్లు కనిపిస్తోంది. స్థానిక సమస్యలు విస్మరించి మీరు స్వప్రయోజనాలగురించి మాత్రమే చర్చిస్తున్నారని రైతులు భావిస్తున్నారు. ఇలాంటిపరిస్థితుల్లో అన్నదాతలు ప్రభుత్వం మధ్య విశ్వాసం కలిగించే ఓ తటస్థ అంపైర్‌కావాలని అలాంటి వ్యక్తిని మీరు ఎందుకు పంపించడంలేదని కేంద్రంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తంచేసింది. రైతుల డిమాండ్ పరిష్కారం కోసం ఓ స్వతంత్ర కమిటీని ఏర్పాటుచేయాలని సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. ఈ కమిటీ సభ్యుల పేర్లను ఇవ్వాలని పంజాబ్, హరియానా ప్రభుత్వాలకు సూచించింది. దీనిపై వారం రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని అప్పటిదాకా శంభు సరిహద్దుల్లో యధాతథ స్థితిని కొనసాగించాలని తెలిపింది. సరిహద్దుల్లోని బారికేడ్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండాచూడాలని రెండు రాష్ట్రాలను ఆదేశించింది.

రైతుల ఉద్యమం సందర్భంగా హరియానాలోని అంబాలాకు సమీపంలోని శంభూ సరిహద్దువద్ద ఏర్పాటుచేసిన అడ్డుకట్టల్ని వారంలోగా తొలగించాలని ఇటీవలే పంజాబ్ హరియానా హైకోర్టు ఆదేశించింది. దీన్ని సవాల్‌చేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఇటీవల విచారణజరిపిన న్యాయస్థానం రాష్ట్రప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తంచేసింది. హైవేను ఒక రాష్ట్రం ఎలా దిగ్బంధిస్తుందని, ట్రాఫిక్‌ను నియంత్రించడం రాష్ట్ర బాధ్యత అని జాతీయ రహదారిని తెరవాలని, కానీ రాకపోకలను నియంత్రించండి అని ధర్మాసనం ఆదేశించింది.



# నీట్ అక్రమాలకు పాల్పడితే ఐదేళ్ల జైలు, పదిలక్షల జరిమానా

**పాట్నా,జులై 24:** నీట్ వంటిప్రతిష్టాత్మక పరీక్షాప్రశ్నాపత్రం లీకేజి వ్యవహారం ఇటీవల దేశం మొత్తం సంచలనం కలిగించి దుమారం రేపింది. ఈ క్రమంలో ప్రశ్నాపత్రి లీకేజిలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వ నియామక పోటీపరీక్షల్లో అవకతవకల్ని నియంత్రించేందుకు బీహార్ అసెంబ్లీలో కీలక బిల్లును బుధవారం ఆమోదించారు. బీహార్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అవకతవకల నిర్మూలన) బిల్లు 2024ను రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల మంత్రి విజయ్‌కుమార్ చౌదరి సభలోప్రవేశపెట్టగా ప్రతిపక్షాల వాకౌట్‌మధ్య మూజువాణి ఓటుతో బిల్లు ఆమోదం పొందింది. నీట్‌యుజి పరీక్షప్రశ్నాపత్రం లీక్ అక్రమాల ఆరోపణలపై చెలరేగిన వివాదానికి బీహార్ కేంద్ర బిందువుగా ఉన్న క్రమంలో పోటీ పరీక్షల్లో అక్రమాలను కట్టడిచేయడమే లక్ష్యంగా ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడం గమనార్హం. ఈ బిల్లుప్రకారం ఆయా పరీక్షల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారికి మూడేళ్లనుంచి ఐదేళ్లవరకూ జైలు శిక్ష రూ.10 లక్షల జరిమానాతోపాటు మరింతకఠిన శిక్షలు అమలుచేయాలని నిర్ణయించారు.

# పకోడి చేసుకుని తిని, ఇల్లు గుల్ల చేసిన దొంగలు!

## ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఘటన!

**లక్నో, జులై 24:** చక్కగా పకోడీలు వేసుకుని తిని, బీడీలు కాల్చి, ఇలా నచ్చిన పనులన్నీ చేసుకుని, ఇల్లు గుల్ల చేసింది ఓ దొంగల ముఠా. ఒక్కో ఇంట్లో రూ.లక్షల విలువైన వస్తువుల్ని చోరీ చేసారు. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో జరిగిన దొంగతనం తీరు చూసి పోలీసులు విస్తుపోయారు. తమసామగ్రి పోయిందని తెలుసుకున్న యజమానులు లబోదిబో మంటున్నారు. ఇంతకీ ఏం జరిగిందంటే? పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం నోయిడాలోని పదులకొద్దీ ఇళ్లలో చోరీ జరిగింది. ఓ నివాస సముదాయంలో గంటల వ్యవధిలో ఆరు దొంగతనం కేసులు నమోదయ్యాయి.

సెక్టార్ 82కు చెందిన శ్రీరామ్ త్రిపాఠి ఇంట్లో రూ.40లక్షల విలువైన నగదు, బంగారం, ఇతర సామాన్లు చోరీ అయ్యాయి. ఆ సమయంలోవారు కుటుంబంతోకలిసి మధ్యప్రదేశ్ వెళ్లారు. ఎలాంటి శబ్దం రాని కొన్ని పరికరాలను ఉపయోగించి దొంగలు ఇంట్లోకి ప్రవేశించారు. అప్పుడే వారు వంటగదిలోకి వెళ్లి పకోడీలు చేసుకుని ఆరగించారు. తర్వాత చక్కా సామాన్లు సర్దేసుకుని వెళ్లిపోయారు. మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన శ్రీరామ్ కుటుంబం ఇంట్లో దొంగతనం జరిగిందని గుర్తించి లబోదిబోమన్నారు. మరికొన్ని ఇళ్లల్లోనూ అదే పరిస్థితి. రిచా బాజ్‌పాయ్‌నివాసంలో రూ.3 లక్షల ఖరీదైన ఆభరణాలు పోయాయి. ఆమె ఇంట్లో దొంగలు బీడీలు తాగి, పాన్ నమిలినట్లు పోలీసులు గుర్తించారు. కొన్ని ఇళ్లల్లో దొరికిన ఆహారం తిన్నారు. ఒకరోజు వ్యవధిలోనే ఇన్నిచోరీలుజరిగేసరికి స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ప్రస్తుతం పోలీసులు ఆ దొంగల ముఠా కోసం గాలిస్తున్నారు. సెంట్రల్ నోయిడా అడిషనల్ డిసిపి హ్రిదేశ్ కఠారియా మాట్లాడుతూ దొంగల గ్యాంగ్‌ను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

# పాలిగ్రాఫ్ పరీక్షలు నిరాకరించిన ఇమ్రాన్



**లాహోర్, జులై 24:** పాకిస్తాన్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్ ఖాన్ పాలిగ్రాఫ్ పరీక్షలకు తీవ్రంగా వ్యతిరేకించారు. గత ఏడాదిమే 9వ తేదీ జరిగిన దాడులకు సంబంధించి ఆయనపై డజనుకుపైగా కేసులునమోదయ్యాయి. వీటిలో విచారణ నిర్వహించేందుకు లాహోర్ పోలీసులు ఆయనకు పాలిగ్రాఫ్ పరీక్షలుచేయాలని నిర్ణఇంచారు.అయితే ఇందుకు ఇమ్రాన్‌ఖాన్ ససేమిరా అన్నారు. 12 మంది సభ్యులున్న ఫోరెన్సిక్ టీమ్ ఇమ్రాన్ ఉంటున్న ఆడియాలాజైలుకు వెళ్లారు.

71 ఏళ్లక్రికెటర్, రాజకీయ నాయకుడు ఈనిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 2023మేనెల 9వ తేదీన దేశవ్యాప్తంగా తీవ్రస్థాయిలో దాడులు జరిగాయి. పిటిఐ వ్యవస్థాపకుడిని నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో అప్పటికే అరెస్టులు చేసింది. 190 మిలియన్ పౌండ్ల అవినీతికేసుకు సంబంధించి ఆయన్ను అరెస్టుచేయడంపై పిటిఐ కార్యకర్తలు తీవ్రస్థాయిలో ఆందోళన నిర్వహించారు. ప్రస్తుతం ఇమ్రాన్‌ఖాన్ 200కిపైగా కేసులు ఎదుర్కొంటున్నారు. గత ఏడాది ఆగస్టు నుంచి కూడా ఆయన జైలులోనే ఉన్నారు. డిఎస్‌పి ఆధ్వర్యంలోని లాహోర్ పోలీస్ బృందం జైలు ఆవరణకు వచ్చింది. పంజాబ్ ఫోరెన్సిక్ సైన్స్ఏజెన్సీ నిపుణుల బృందం కూడా అక్కడకు వచ్చింది. నిపుణులు వాయిస్ మ్యాచింగ్, ఫోటోగ్రామెట్రీ పరీక్షలు నిర్వహించాలనియత్నిస్తే ఇమ్రాన్ తీవ్రంగా వ్యతిరేకించారు. 15నిమిషాల పాటు ఇమ్రాన్ పోలీసుల ప్రశ్నలకు స్పందించారు. అయితే పాలిగ్రాఫ్ పరీక్షలకు మాత్రం తీవ్రంగా వ్యతిరేకించారు. మే 9వ తేదీ దాడులకు సంబంధించి పోలీసులు ఆయనపై పలు ప్రశ్నలు సంధించారు. లాహర్ కార్ప్స్ కమాండర్ నివాసం, మిలిటరీ ఆవాసాలు,ప్రభుత్వ ఆస్తులు విధ్వంసంపై ఆయన్ను పలు ప్రశ్నలువేసినట్లు తేలింది. కాగా ఖాన్ సహాయనిరాకరణపై పోలీస్ బృందం డిఐజి జీషన్ అస్గర్‌కు నివేదికి ఇచ్చింది. సీనియర్ పోలీస్ అధికారులతో చర్చించి మరొక వ్యూహం అనుసరిస్తామని ఆ తర్వాతనే ప్రాసిక్యూషన్ విభాగంతో కలిసి జైలుకు వెళదామని ఆయన వివరించారు.ఆనాడు జరిగిన మిలిటరీ దాడులకు సంబంధించి 100 మందికిపైగా పిటిఐ కార్యకర్తలను మిలిటరీ కోర్టుల్లోనే విచారణ చేసారు. సివిల్, మిలిటరీ అధికారులు ఖాన్ ఈ కుట్రలుచేసారని అందువల్లనే ఆయన్ను అరెస్టు చేసినట్లు చెప్పారు. అయితే ఖాన్ ఈ ఆరోపణలు కొట్టివేసారు. కార్యకర్తలనుతాను శాంతియుతంగా నిరసన తెలియజేయాలనిమాత్రమే కోరానని, అదికూడా జిహెచ్‌క్యూ వద్దనే చేయాలని సూచించినట్లు తెలిపారు. అత్యంతభద్రత ఉన్న ఆడియాల జైలులో ఇమ్రాన్‌ఖాన్‌ను ఉంచారు. తోషాఖానా అవినీతికేసు, సైఫర్‌కేసు, ఇస్లామికేతర వివాహంకేసు వంటివి ఉన్నాయి. ఆయన భార్య బుస్రా బీబీని కూడా అధికారులు జైలుకు పంపించారు. మాజీ ప్రధానికి బెయిల్‌మంజూరు అయినా కూడా ఆయన్ను జైలు అధికారులు విడుదలచేయలేదు. గత ఏడాది ఆగస్టు ఐదో తేదీ ఖాన్‌ను అరెస్టుచేసారు. తోషాఖానా అవినీతి కేసులోనే ఆయనకు ఈ శిక్షపడింది. ఈ కేసుతోపాటు మరికొన్ని కేసులకు సంబంధించి ఇమ్రాన్‌ప్రస్తుతం జైలులో ఉన్నారు.

# శక్తిమంతమైన పాస్‌పోర్టు జాబితాలో 82వ స్థానంలో భారత్



**న్యూఢిల్లీ, జులై 24:** ప్రపంచంలోనే శక్తివంతమైన పాస్‌పోర్ట్ కలిగిన దేశాల జాబితాను హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ అనే సంస్థ విడుదల చేసింది. అంతర్జాతీయ విమానయాన రవాణా సంఘం నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ జాబితాను రూపొందించింది. ఇందులో గతంతో పోలిస్తే భారత్ మూడు స్థానాలు మెరుగుపరుచుకుంది. తాజా జాబితాలో మన పాస్‌పోర్ట్ 82వ స్థానంలో ఉండటం గమనార్హం. సెనెగల్, తజకిస్థాన్ దేశాలతో కలిపి భారత్ ఈ ర్యాంకింగ్‌ను పంచుకుంది. మన పాస్‌పోర్ట్‌తో ఇండోనేషియా, మలేషియా, థాయ్‌లాండ్ వంటి ప్రపంచంలోని 58దేశాలకు వీసా లేకుండా ప్రయాణం చేయవచ్చు. ఇక, ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్టుల జాబితాలో సింగపూర్ అగ్రస్థానంలో నిలిచింది. ఆ దేశ పాస్‌పోర్టుతో 195 దేశాలకు వీసా లేకుండా వెళ్లవచ్చని నివేదిక తెలిపింది. ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ స్పెయిన్, జపాన్ సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచాయి. ఈ దేశాల పాస్‌పోర్టులతో 192 దేశాలకు వీసా రహిత ప్రయాణం చేయవచ్చు. ఆ తర్వాత ఆస్ట్రియా, ఫిన్లాండ్, ఐర్లాండ్, లగ్జెంబర్గ్, నెదర్లాండ్స్, దక్షిణ కొరియా, స్వీడన్ పాస్‌పోర్టులు మూడో స్థానం దక్కించుకున్నాయి. వీటితో 191 దేశాలకు వీసా లేకుండా వెళ్లవచ్చు. 186 దేశాలకు వీసా రహిత ప్రయాణంతో అమెరికా ఈ జాబితాలో 8వ స్థానం దక్కించుకుంది. జాబితాలో అట్టడుగున 103వ స్థానంలో అఫ్ఘానిస్తాన్ ఉంది. ఆదేశ పాస్‌పోర్ట్ కలిగినవారు 26 దేశాలకు వీసా రహిత ప్రయాణాలు చేయవచ్చని పాస్‌పోర్ట్ ఇండెక్స్ నివేదిక వెల్లడించింది.

# నేపాల్ విమానప్రమాదం భారత్‌కూ ఓ హెచ్చరిక

## దేశంలో ఐదు నగరాలలో టేబుల్ టాప్ రన్ వేలు

### తీవ్ర విషాదం నింపిన మంగళూరు, కొజీకోడ్ విమాన దుర్ఘటనలు

**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త:** నేపాల్ రాజధాని ఖాఠ్మాండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఉదయం జరిగిన విమాన ప్రమాదంలో 18 మంది మరణించడం సంచలనం రేపగా టేబుల్ టాప్ రన్‌వే కారణంగా ఈ దుర్ఘటన జరిగిందని అధికారులు తేల్చారు. కాగా నేపాల్ దుర్ఘటన భారత్‌కూ ఓ హెచ్చరికలా విమానరంగ నిపుణులు చెబుతున్నారు. భారత్‌లోని ఐదు నగరాలలో టేబుల్ టాప్ రన్ వేలు వుండగా ఇందులో 2010లోకర్నాటకలోని మంగళూరులో జరిగిన దుర్ఘటనలో 158 మంది 2020 ఆగస్టులో కేరళలోని కోజీకోడ్‌లో చోటుచేసుకున్న ప్రమాదంలో 18 మంది ప్రయాణీకులు మరణించారు. టేబుల్ టాప్ రన్ వేల విషయంలో పౌర విమానాయాన సంస్థ తన విధానాలను మార్చుకోవాల్సిన అవసరం వుందని, ముఖ్యంగా ఈ తరహా రన్ వేలను సమూలంగా మార్చాలని లేకుంటే భవిష్యత్తులో ఇటువంటి రన్ వేలు మరిన్ని ప్రమాదాలకు కేరాఫ్‌గా మారే వీలుందని నిపుణులు హెచ్చరించసాగారు.

టేబుల్ టాప్ రన్‌వేల గురించి మరోసారి ప్రపంచ వ్యాప్తంగా చర్చ మొదలయ్యింది. అసలు టేబుల్ టాప్ రన్ వే అంటే ఏమిటనేది ఒక సారి చూద్దాం.. పేరుకు తగినట్లుగానే చిన్న టేబుల్ ఉపరితలం మాదిరిగానే ఇక్కడి రన్ వేలు ఏటవాలుగా వుంటాయి. ఈ తరహా రన్‌వేలు వున్న విమానాశ్రయాలు కేవలం ఎత్తయిన కొండలు, లోయల మధ్య మాత్రమే ఏర్పాటు చేస్తారు. ఈ రన్‌వేలకు రెండు వైపుల ఎత్తయిన కొండలు లేదా లోయలు వుంటాయి. సాధారణ విమానాశ్రయాలలో వున్నట్లుగా విశాలమైన రన్‌వేలు ఇక్కడ వుండవు. టేబుల్ టాప్ రన్‌వేలు వున్న విమానాశ్రయాలలో రన్‌వేలు చాలా తక్కువ నిడిది కలిగి వుంటాయి. కొన్నిచోట్ల రన్‌వేల దూరం కిలోమీటర్ నుంచి రెండున్నర కిలోమీటర్ల దూరం వరకే వుంటాయి.టేబుల్ టాప్ రన్ వేలు కలిగివున్న విమానాశ్రయాలలో షార్ట్ ఫీల్డ్ ఫెర్మార్మెన్స సాంకేతిక పరిజ్ఞానం వున్న విమానాలు మాత్రమే దిగేందుకు అనువుగా వుంటాయి. సాధారణ రన్‌వేల మాదిరిగా టేబుల్ టాప్ రన్‌వేలపై విమానాలను దించేందుకు యత్నిస్తే ప్రమాదం తప్పదని వైమానిక రంగ నిపుణులు చెబుతు న్నారు. నాలుగు అంతర్జాతీయ విమానాశ్ర యాలు వున్న ఏకైక రాష్ట్రం కేరళ కాగా ఇందులో టేబుల్ టాప్ రన్‌వే వున్న కోజీకోడ్‌లో ఉన్నం తలో అన్ని వసతులు వున్నా గల్ఫ్ దేశాలలో కరోనా సయయంలో చిక్కుకున్న కేరళ వాసు లను తీసుకువస్తూ వర్షం సమయంలో ప్రమా దానికి లోనయ్యింది. ఈ దుర్ఘటనలో 18 మంది మరణించగా మరో 50 మంది గాయపడ్డారు. దీని తరువాత సిక్కింలోని పాక్యోకింగ్, హిమా చల్ ప్రదేశ్‌లోని సిమ్లాలోనూ టేబుల్ టాప్ రన్ వేలు కలిగిన విమానాశ్రయాలు వున్నాయి. అయితే భారత్‌లో టేబుల్ టాప్ రన్ వేలు కలి గిన విమానాశ్రయాలు ఐదు వుండగా ఇందులో ఒక్క కోజీకోడ్ విమానాశ్రయంలో మాత్రమే అంతర్జాతీయ విమానాల రాకపోకలు ఎక్కువగా సాగుతుండడం గమనార్హం.

# సైన్యంలో చేరేందుకు యువతకు రష్యా బంపర్ ఆఫర్

**మాస్కో, జులై 24:** ఉక్రెయిన్ రష్యా యుద్ధం మొదలయి రెండేళ్లు దాటేసిందని, ఎప్పుడు ముగుస్తుందో తెలియనిపరిస్థితి నెలకొంది. ఉక్రెయిన్‌నుంచి ప్రతిఘటన తీవ్రంగా ఉండటంతో రష్యా పక్షాన కూడా ప్రాణనష్టం తీవ్రంగానే ఉంది. ఈక్రమంలోయువత సైన్యంలో చేరేలాప్రోత్సహించేందుకు క్రెమ్లిన్ కొత్త ఆఫర్ ప్రకటించింది. మాస్కో యువత సైన్యంలో చేరితే 1.9 మిలియన్ రూబుల్స్ సైనింగ్ బోనస్ కింద ఇస్తామని నగర మేయర్ సెర్గీ సోబియానిన్ ప్రకటించారు. భారత కరెన్సీలో ఈ మొత్తం 18 లక్షలరూపాయలుంటుంది. ఈ ఆఫర్ స్వీకరించినవారు ఏటా 5.2 మిలియన్ రూబుల్స్ అంటే 48.8 లక్షలరూపాయలు సంపాదించే అవకాశం లభిస్తుందని సెర్గీసోబియానిన్ తెలిపారు. ఎవరైనా ఉక్రెయిన్‌తో పోరాడుతూ గాయపడితే 5690-11,390 డాలర్లు పొందే అవకాశం ఉంటుంది. మరణించినసైనికుడి కుటుంబీకులకు 3,4150 డాలర్లుప్రభుత్వం చెల్లిస్తుంది. యుద్ధంలో ఇప్పటివరకూ రష్యన్ సైనికుల మరణాల సంఖ్యను గోప్యంగా ఉంచారు. ఒక్క మే,జూన్‌నెలల్లోనే సుమారు 70 వేలమంది సైనికులు చనిపోవడమో గాయపడటమో జరిగిందని యుకె రక్షణశాఖప్రకటించింది ఖర్కీవ్ ప్రాంతంలో రష్యాకు భారీగా ఎదురుదెబ్బలు తగిలాయి. కొన్ని అంచనాలప్రకారం యాక్టివ్‌గ్రౌండ్ డ్యూటీలోని 87 శాతంమందిసేనలను రష్యా ఇప్పటికే నష్టపోయిందన్న అంచనాలున్నాయని అమెరికా ఇంటెలిజెన్స్ తెలిపింది. ఈక్రమంలోనే క్రెమ్లిన్‌లో డిసెంబరులో దళాల సంఖ్యను మరో 1.70 లక్షలుపెంచాలనిన్ణియించింది. దీనితో రష్యా సైన్యం 22 లక్షలకు చేరనుంది.

# నీట్ పరీక్షను వ్యతిరేకిస్తూ బెంగాల్ తీర్మానం!

**కలకత్తా, జులై 24:** నీట్ పరీక్షను వ్యతిరేకిస్తూ ఇప్పటికే తమిళనాడు తీర్మానం చేయగా .. తాజాగా ఆ జాబితాలో మరో రాష్ట్రం వచ్చి చేరింది. దేశవ్యాప్తంగా వైద్య విద్యాకోర్సుల్లో యూజీ ప్రవేశాలకు నిర్వహించే నీట్ పరీక్షను వ్యతిరేకించే రాష్ట్రాల జాబితాలో మరో రాష్ట్రం చేరింది. ఇప్పటికే ఈ అంశంపై తమిళనాడు అసెంబ్లీ తీర్మానం చేయగా.. తాజాగా పశ్చిమ బెంగాల్ సైతం అదే తరహా చర్యలు చేపట్టింది. నీట్ పరీక్ష రుద్ద చేసి అంతకు ముందు ఉన్న పద్ధతిని అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ, అక్రమాలు జరిగాయంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన వేళ.. వీటిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు మళ్లీ ఈ పరీక్ష నిర్వహంచాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పిన మరుసటి రోజే ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం.

దేశంలో సమాఖ్య నిర్మాణాన్ని దెబ్బ తీసేలా ఈ పరీక్షను కేంద్రానికి అప్పగించినప్పుడే నిరసనలు తెలిపామని, నీట్‌ను కేంద్రం నిర్వహించరాదని నాడు గుజరాత్ ముఖ్యమంత్రి ఉన్న నరేంద్ర మోడీ డిమాండ్ చేసిన అంశాన్ని బెంగాల్ విద్యాశాఖ మంత్రి బ్రాత్య బసు గుర్తు చేశారు. ఇదిలా ఉండగా విద్యావ్యవస్థలో పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయిన వారు ఈ తీర్మానం తీసుకొన్తున్నారని బిజెపి మండిపడింది. తృణమూల్ కాంగ్రెస్, పారదర్శకతకు అస్సలు సంబంధమే లేదని బీజేపీ నేత శంకర్ ఘోష్ ధ్వజమెత్తారు. నీట్ పరీక్ష నుంచి తమిళనాడు మినహాయించాలని కేంద్రాన్ని కోరుతూ తమిళనాడు అసెంబ్లీ జూన్ అఖరి వారంతో తీర్మానం చేసిన విషయం తెలిసిందే. నీట్ పరీక్ష రద్దుచేయాలని ఒత్తిడి చేస్తూ శాసనసభలో తీర్మానాలు చేయాలని ఆ రాష్ట్ర సీంఎ ఎంకే స్టాలిన్ ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, కర్ణాటక, కేరళ, పంజాబ్, తెలంగాణ,పశ్చిమ బెంగాల్ శాసనసభల్లోనూ తీర్మానం చేయాలని కోరుతూ లేఖ పంపారు.

25-7Pg6exHMNWJQE.qxd:25-7Pg6exHMNWJQE.qxd 01/01/01 7:23 AM Page 1



# ఉద్యోగులకు టిఏ, డిఏలు కూడా ఇవ్వని వైఎస్సార్సీ

## - వారి పాలనలో రికార్డుస్థాయిలో భూఆక్రమణలు - రెవెన్యూ ఉద్యోగులు సైతం దగా పడ్డారు - రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి, జూలై 24, ప్రభాతవార్త ప్రతినిధి:** వైసిపి ప్రభుత్వ హయాంలో పాలకుల అండదండలతో ఆ పార్టీ నాయకులు భూ ఆక్రమణాలతో చెలరేగిపోయారని రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. భూ ఆక్రమణాలను అడ్డుకోవాల్సిన అన్ని వ్యవస్థలు వైసిపి ప్రభుత్వంలో చతికిలపడ్డాయన్నారు. బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో మంత్రి అనగాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోరతూ ప్రజలు ఇచ్చే ప్రతి వినతిపత్రంపై సంబంధిత అధికారులు స్పందిస్తారని తెలిపారు. వైపిసి ప్రభుత్వ అరాచకాలు, భూఆక్రమణలపై ప్రజల నుంచి వినతిపత్రాలు పెద్దఎత్తున వచ్చాయన్నారు. గత ప్రభుత్వ సాయంతో భూములను 22ఏ లో పెట్టి, భూ యజమానులను బెదిరించి వారి నుంచి భూములను వైసిపి నేతలు అక్రమంగా లాక్కున్నారని తెలిపారు. భూ సర్వేలపేరిట రైతులపై ఒత్తిడి తెచ్చి వారి భూములను



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అనగాని

దోచుకున్న పాపం వైసిపి నాయకులదే అని అన్నారు. భూ ఆక్రమణలపై వచ్చిన వినతి పత్రాల్లో అధికం వైజాగ్ ప్రాంతానివే అని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో వీర్వోలక జీతాలు, టీఏలు అందాయని, కానీ వాటిని రద్దు చేసి ఉద్యోగులను మోసగించిన ఘనత మాత్రం వైసిపి ప్రభుత్వానేదిఅని అన్నారు. ఉద్యోగులకు టిఏ, డిఏలు కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వంగా వైసిపి ప్రభుత్వం నిలిచిందన్నారు. జీతాలు దొరికతే చాలనే దుర్భర స్థితికి ఉద్యోగులను చేర్చిందన్నారు. మీటర్ రీడర్స్‌కు టిడిపి ప్రభుత్వం రూ.3.60 పై.లు ఇస్తే, వైసిపి ప్రభుత్వం కేవలం రూ.3లకే పరిమితం చేసిందన్నారు. ఆ 60 పైసలు ఎవరి జేబుల్లోకి వెళ్లాయో వైసిపి నేతలు చెప్పాలని అన్నారు. భూ సమస్యలతోపాటు ఎలక్ట్రిసిటీ, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించి అనేక సమస్యలను ప్రజలు మా దృష్టికి తెచ్చారన్నారు ప్రజలు ఇస్తున్న వినతిపనరతాలను చూస్తుంటే గత ఐదేళ్ల పాలనలో ప్రజలు, మహిళలు, వృద్ధులు పడిని ఇబ్బందులు కళ్లకు కట్టినట్టు కన్పిస్తున్నాయని అన్నారు. ప్రజలు ఇచ్చే ప్రతి వినతిపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖలకు పంపి ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవటం జరగుతుందని మంత్రి అనగాని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీర రవిచంద్రయాదవ్ తదితరులు ఉన్నారు.



నృత్యాభినయంతో దుర్గమ్మకు నీరాజనాలర్పిస్తున్న కళాకారులు

# దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా సంకష్టహర చతుర్థి

**ఇంద్రకీలాద్రి, జూలై 24, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ గణపతి స్వామివార్లకు సంకటహర చతుర్థి సందర్భంగా వేదోక్తంగా పూజాదికాలు నిర్వహించారు. బుధవారం శ్రీ గణపతి స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, చూడముచ్చటగా పట్టువస్త్రాలతో, దివ్యాభరణాలతో, పలు వర్ణమయ పుష్పాలంకరణతో అలంకరించారు. అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**- భద్రతాపరమైన పనులకు శంకుస్థాపన:** దుర్గమ్మ ఆలయంలో కొండచరియలు విరిగిపడకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలకు సంబంధించిన పనులకు ఇఒ కెఎస్ రామారావు శంకుస్థాపన పూజలు చేశారు. బుధవారం ఈ మేరకు వైదిక సిబ్బంది పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, వైదిక సిబ్బంది, కాంట్రాక్టర్ మరియు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- అభివృద్ధిపనులు త్వరగా పూర్తి చేయాలి:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఇఒ కెఎస్ రామారావు ఆదేశించారు. బుధవారం ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్‌తో కలిసి అభివృద్ధి పనులు పరిశీలించారు. అనంతరం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు త్వరితంగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆలయ వైదిక సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

**- నృత్యాభినయంతో దుర్గమ్మకు నీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా బుధవారం కతార్ కు చెందిన ఆంధ్ర కళావేదిక నాట్యాచార్యులు ఎస్ విక్రమ్ నేతృత్వంలో కళాకారులు పుష్పాంజలి, దైవశ్లోకం, గురుశ్లోకం, సరస్వతి శ్లోకం, అలరింపు, కృతిహారతి, నటేశకౌతురం, ఆత్మారామ, నమశ్శివాయ, అమ్మాశాంభవి, అయిగిరి నందిని, విష్ణుశ్లోకం లకు తగిన రీతిలో నృత్యాభినయం ప్రదర్శించి దుర్గమ్మకు నీరాజనాలందించారు.

# కనకదుర్గమ్మకు ఆషాఢమాసం సారె..

## - విజయవాడ తరలివెళ్లిన అంబాజీపేట భవాని సేవా సమితి సభ్యులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 24, (ప్రభాతవార్త) :** విజయవాడ నగరంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతూ కృష్ణానది ఒడ్డున ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి అంబాజీపేట భవానీ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఆషాడమాసం సారెను తీసుకుని వెళ్లారు. గురు భవానీలు దంగేటి మల్లేశ్వరి సాయిబాబు దంపతులు, మట్టపర్తి ఏసు, కేతా దొర, మట్టపర్తి దుర్గాప్రసాద్‌లతో పాటు సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి పసుపు-కుంకుమ, చలిమిడి, సుమారు 75 కిలోల 27 రకాల మిఠాయిలు (స్వీట్లు), వివిధ రకాల పండ్లు, చీరలను సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్థిల్లాలని, పాడి-పంటలు వృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు అందజేయాలని కోరుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతీ ఏటా భవానీ మాలాధారణ చేపట్టి మండల దీక్షను బూని, నియమ నిష్టలతో దీక్షా కాలమును పూర్తి చేసుకుని అమ్మవారి కొండకు వచ్చి ఇరుముడిని సమర్పిస్తామని భవానీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట కట్టప్ప, కడలి సుబ్రహ్మణ్యం, పాటి శేఖర్, కాండ్రేగుల వెంకటేశ్వరరావు, పితాని శ్రీనివాసరావు, పెచ్చెట్టి సుబ్రహ్మణ్యం, మట్టపర్తి మధు, మట్టపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసిన బొబ్బిలి ఎమ్మెల్యే



బుధవారం డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసిన బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన

**అమరావతి, జూలై 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర డిప్యూటీ సిఎం, పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్‌కళ్యాణ్‌తో బుధవారం బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా స్వతహాగా ప్రకృతి ప్రేమికులు, వన్యప్రాణి ఛాయాగ్రాహకుడు అయిన బేబినాయన పలు జాతీయ పార్కుల్లో తాను బంధించిన వన్యప్రాణుల ఫొటోలను డిప్యూటీ సిఎం పవన్‌కు బహూకరించారు. బాంధవగఢ్ జాతీయ పార్కు, తడోబా జాతీయ పార్కు, కన్హా జాతీయ పార్కుల్లో తీసిన పెద్దపులులు, ఇతర వన్యప్రాణుల ఫొటోలున్నాయి. రాష్ట్రానికి వన్యప్రాణి పర్యాటకాన్ని పరిచయంచేయాలని, పెద్దపులుల సంరక్షణ చేపట్టాలని ఈసందర్భంగా బేబినాయన కోరారు. ఈ సూచనపట్ల డిప్యూటీ సిఎం పవన్ సానుకూలంగా స్పందించారు. త్వరలో నిర్వహించే అంతర్జాతీయ పులుల దినోత్సవ కార్యక్రమానికి బేబినాయనను ఆహ్వానించారు.

# వైఎస్సార్సీ అరాచకాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి



మీడియాతో మాట్లాడుతున్న పాలేటిమహేశ్వరరావు

**విజయవాడ, జూలై 24, ప్రభాత'వార్త' :** గత వైసిపి ప్రభుత్వ పాలనలో జరిగిన దళిత నరమేథంపై, కబ్జాలపై, దాడులపై, సహజ వనరుల దోపిడీలపై సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపించాలని, సమతా సైనిక్‌దళ్ రాష్ట్రాధ్యక్షుడు పాలేటి మహేశ్వరరావు, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడలో ర్యాలీగా వచ్చిన అనంతరం ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ వైసిపి పాలనలో దళితులు పెద్దఎత్తున హింసకు గురయ్యారని, అనేకమంది హత్యకు గురయ్యారని, 5000 ఎకరాల ఎసైన్డ్ భూములు దొంగ జీవోతో రెగ్యులర్‌చేసి దోచుకున్నారని, లక్షలాది ఎకరాల ఎస్సీ, ఎస్టీ భూములను లాక్కున్నారని, వేలమంది దళితులపై అక్రమ కేసులు పెట్టి హింసించి రాక్షస పాలన చేసిన జగన్ దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు.

# కేతిరెడ్డి పెద్దారెడ్డి అక్రమాలను వదిలేదే లేదు

## - అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేశాను - పెద్దారెడ్డి ఆయన కుమారులను జిల్లా నుంచి బహిష్కరించాలి!: జేసి ప్రభాకర్‌రెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

**అనంతపురం, జులై 24 ప్రభాతవార్త బ్యూరో** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని వదిలేదే లేదని, వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో అవినీతి అక్రమాలు చేశారని, అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేశానని, తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇంటిని త్వరలో పగలగొడతారని 5.6 సెంట్ల స్థలాన్ని ఆక్రమించారని, టిడిపినేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం జేసి ప్రభాకర్‌రెడ్డి తన అనుచరులతో భారీ వాహనాల్లో తాడిపత్రి నుంచి అనంతపురం వన్‌టౌన్‌పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకుని జేసి దివాకర్ ట్రావెల్స్ కేసుల విషయంలో తమపై తప్పుడు కేసులు బనాయించిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. తదనంతరం లక్ష్మినగర్‌లోని తన నివాసంలో విలేకర్లతో జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. మేము ప్రభుత్వంలో ఉన్నాం.. ఐదేళ్లు పోరాడిన వ్యక్తిని నేను. టిడిపిలో అందరికీ నా కష్టం తెలుసు అన్నారు. నాపై పెట్టిన దొంగ కేసులపై సాక్షాదారాలతో ఈ రోజు వచ్చి అధికారులకు వివరించానన్నారు. బిఎస్-3 వాహనాలు, బిఎస్-4 కింద అమ్మరాదు, రిజిస్ట్రేషన్ చేయరాదు అని ఉంది. నా వాహనాలు నాగాలాండ్‌లో రిజిస్ట్రేషన్ చేశా, ఇక్కడ అరెస్టు చేసేందుకు వీళ్లేదు. వైసీపీ ప్రభుత్వంలో అధికారం ఉందని ఇష్టానుసారం కేసులు పెట్టారని జేసి ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. అప్పట్లో పెద్దపప్పూరు మండలం పెద్దపొలమడలోని ప్రబోదానంద ఆశ్రమం వద్దకు నేను పొట్టిరవి పోలేదని, మాజీ ఎంపి జేసి దివాకర్‌రెడ్డి వెళ్లారన్నారు. అయినప్పటికీ నాపైన పొట్టి రవిపైన కేసులు కట్టారనిపొట్టి రవిని జిల్లా నుంచి బహిష్కరించారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని రకాల కేసులు ఉన్నా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని, ఆయన కుమారులను ప్రస్తుతం జిల్లా నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిపై డీజిల్, సారా అమ్మకాలపై ఎన్నో కేసులు ఉన్నాయని, అన్ని ఆధారాలతో ప్రస్తుతం ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. చిన్నపొలమడలో 67 ఎకరాల భూమిలో అన్యాయంగా అక్రమంగా వెంచర్ వేశారని ఆయన విమర్శించారు. సజ్జల దిన్నె వద్ద వేరే వాళ్ల భూమి 7.5 ఎకరాల భూమిని కొట్టేసే ప్రయత్నం చేస్తే అడ్డుకున్నట్లు జేసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. పెట్రోల్ బంక్‌ను స్వాధీనం చేసుకుని కర్ణాటక నుంచి రోజు 40వేల డీజిల్ తెచ్చి అమ్మాడని,

ఆయన ఆరోపించారు. క్రిస్టియన్ మిషనరీ భూములు ఆయన భార్య చెల్లెలు పేరుతో రాయించుకున్నారని ఆరోపించారు. మున్సిపల్ ఎంప్లాయిస్‌కు మేమిచ్చన ఇళ్లను బెదిరించి వేరే వాళ్ల పేరుతో తాను చేసు కున్నాడని, ఆయన ఆరోపించారు. ఫ్యాక్టరీలు, లారీల వ్యవస్థను నాశనం చేశాడని, సోలార్ కంపెనీ వారిని బెదిరించి కొడుకు కోడలు పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని, పక్కనే ఉన్న కొండను 200 ఎకరాలు ఆక్రమించుకున్నాడని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిపై విమర్శలు గుప్పించారు. ఈ విధంగా పలు ఆరోపణలు ఉన్న మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని వదిలేదే లేదన్నారు.

# ఆతృత కొద్దీ తప్పులు చేస్తున్నారు

## హోం మంత్రి అనిత

**సచివాలయం,జూలై 24,ప్రభాతవార్త :** సిద్ధాంత రీత్యా రాజకీయ పార్టీలు ఉంటాయి, వైసీపీ సిద్దాంతం ఒక్కటే తప్పులు చేయడం.ఈరోజు కూడా ఆతృత కొద్దితప్పులు చేస్తున్నారని రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు.ఎందుకంటే వైనాట్ 175 అన్న పార్టీని ఈరోజు 11సీట్లకు ప్రజలు పరిమితం చేశారు.అసెంబ్లీ సమావేశాలు ఎగ్గొట్టడానికి ఒక పులివెందుల సామాన్య ఎమ్మెల్యేగా సభలో ఉండలేక తుగ్లక్ రెడ్డి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తారట.వైసీపీ కార్యకర్తలు,నేతలు భయపడుతున్నారో లేదోగానీ నిద్రలో కూడా రెడ్ బుక్ అని జగన్ కలవరిస్తున్నారు. రాష్ట్రానికి కేంద్రం రూ.15వేల కోట్లు ఇస్తుంటే ప్రతిపక్ష హోదా లేకపోయినా ఢిల్లీకి వెళ్ళి ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞత చెప్పకుండా, చంద్రబాబుకు మంచిపేరు రాకుండా చేసేందుకు, పెట్టుబడులు రాకుండా చేసేందుకు ఢిల్లీలో తన బృందంతో ఫోటో ఎగ్జిబిషన్ పెట్టారు.ఎమ్మెల్సీ అనంతబాబు,తోట త్రిమూర్తులు,దువ్వాడ శ్రీనివాసరావు వంటివారు టీంలో ఉన్నారు.వీరు ప్లకార్డులు పట్టుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని నినాదాలు చేయడం సిగ్గుచేటు. 36హత్యలు జరిగాయన్నావు 45రోజుల్లో 4మాత్రమే జరిగాయి హోంమంత్రిగా నేను అంటున్నా..ఆ 36మంది పేర్లు వెల్లడించే ధైర్యం ఉందా అని ఆమె జగన్‌ను ప్రశ్నించారు.జగన్ ఢిల్లీకి వెళ్ళింది ఎందుకో అందరికీ తెలుసు,కేసులు మాఫీ కోసం కాదా? రాష్ట్ర ప్రజలు కాదు స్వంత తల్లి,చెల్లీ నిన్ను నమ్మే పరిస్థితి లేదు.వినుకొండలో జరిగింది రాజకీయ హత్యకాదని నీ చెల్లి షర్మిల చెప్పింది నిజం కాదా..అసెంబ్లీ ఎగ్గొట్టడానికి ధర్నా ఓ డ్రామా.. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు ఒక గొప్ప నిర్ణయం : ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వైసిపి భూదాహానికి అంతు లేకుండా పోయిందని టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు.

# కుప్పంకు ప్రత్యేక మేనిఫెస్టో .. వైఎస్సార్సీ పాలనలో దొరికినంతా దోచేశారు !

## - నారా భువనేశ్వరి

**కుప్పంక్రుప్పంరూరల్, జూలై 24 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ప్రజల మనిషి అని ఆయనకు కుటుంబం కంటే ప్రజలే ఎక్కువ అని సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. బుధవారం కుప్పం మండలంలోని ఎన్. కొత్తపల్లి, నడిమూరు, పైపాళ్యం, ఉర్ల ఓబనపల్లి, గుడ్లనాయనపల్లి గ్రామాల్లో ఆమె విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా పైపాళ్యం గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ప్రజలు, మహిళలనుద్దేశించి నారా భువనేశ్వరి మాట్లాడారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రజాసంక్షేమం, అభివృద్ధి గాలికి వదిలేసి దొరికినంతా దోచుకున్నారన్నారు. నేడు వైకాపా చేసిన దోపిడీ ఫైళ్లు బయటపడుతున్నాయని వీటిని సరిదిద్ది చంద్రబాబు అభివృద్ధి తీసుకువచ్చేందుకు కొంత సమయం పడుతుందన్నారు. చంద్రబాబు చివరి నిమిషం వరకు ప్రజల కోసం కష్టపడతారన్నారు. గత వైకాపా పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలంతా బాధితులేనన్నారు. వైకాపా పాలనలో ప్రజలు నష్టపోవడం తప్ప వచ్చిందేమీ లేదన్నారు. పేదల ఆస్తులను కబ్జాలు చేశారన్నారు. ఒక్క గ్రామం కూడా వైకాపా పాలనలో అభివృద్ధి చెందలేదన్నారు. బంగారుపాళ్యంలో కొళాయిలో నీరు రాలేదని చెప్పినందుకు వైకాపా పాలనలో ఆమె కళ్లు పీకేశారన్నారు. ఇలాంటి దుర్మార్గపు పనులకు పాల్పడ్డారన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో 83శాతం ఓట్లు పోలయ్యాయని ఇది వైకాపా ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమం, రక్షణ, అభివృద్ధి తప్పక అందిస్తుందని పేర్కొన్నారు. కుప్పం అభివృద్ధికి సిఎం చంద్రబాబు ప్రత్యేక మేనిఫెస్టో అమలు చేస్తారన్నారు. కుప్పంలో తమకు అన్ని ప్రాంతాలు సమానమేనని అన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. దివంగత ఎన్టీఆర్ తెదేపాను స్థాపించిన సమయంలో కార్యకర్తలు ఎలా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారో నేడు చంద్రబాబు టిడిపిని నడిపిస్తున్నప్పుడు అదే స్ఫూర్తిని కార్యకర్తలు చాటుకుంటున్నారన్నారు. చంద్రబాబు సిఎం అయ్యాక వెంటనే ఎన్నికల హామీల్లో భాగంగా ఐదు ముఖ్యమైన అంశాలపై సంతకాలు చేశారన్నారు. వీటితో పాటు మిగిలిన హామీలను ముందు అమలు చేస్తారన్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో కార్యకర్తల కష్టాలు తాను చూశానని ప్రజలకు సైతం చేతనైన సాయం చేయాలని రెండు గ్రామాలను దత్తత తీసుకున్నట్లు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేలు చేసేవి ఆరోపణలు కాదు,వాస్తవాలు: స్పీకర్ అయ్యన్న పాత్రుడు

## - ఇసుక అక్రమార్కులపై కఠినంగా స్పందించే దిశలో ఆలోచన చేయాలని మంత్రి కొల్లుకు స్పీకరు సూచన

## - బిజెపి శాసనసభ ఫ్లోర్ లీడరుగా విష్ణుకుమార్‌రాజు,విప్‌గా ఆదినారాయణరెడ్డి



**విజయవాడ. జూలై 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక అక్రమ రవాణా, గత ప్రభుత్వ సాండ్ పాలసీ మాటున జరిగిన అవినీతి అంశాల విషయాన్ని తీవ్రంగానే పరిగణించి తీసుకోవాలని ఏపీ శాసనసభ స్పీకరు అయ్యన్నపాత్రుడు స్పష్టం చేసారు.శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయం బుధవారం ఇసుక పాలసీపై రసవత్తర చర్చ జరిగింది.ఎంఎల్ఏలు నక్కా ఆనందబాబు,ముత్తుముల అశోక్‌రెడ్డి, తెనాలి శ్రావణ్‌కుమార్ గత ప్రభుత్వంలో ఇసుక రవాణా విషయంలో జరిగిన అక్రమాల గురించి ప్రశ్నించారు. రాష్ట్రంలోని 13జిల్లాల్లో మెస్సర్ జెపి వవర్‌వెంచర్స్ లిమిటెడ్ అశాస్త్రీయ ఇసుక తవ్వకాలు,పర్యావరణ అనుమతులు యొక్క షరతులను ఉల్లంఘించిన అంశం,2016 మార్గదర్శకాలను ఈ సంస్థ విస్మరించి యాంత్రిక పద్దతులను ఉపయోగిస్తూ,నదీ తీరాల్లో భారీ పర్యావరణ క్షీణతకు కారణమవుతున్న విషయంపై ప్రశ్నించారు.ఇందుకు స్పందిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ఎంఓఇఎఫ్‌సీ ద్వారా నియమించబడిన డిఎంజీఓలు,.జాయింట్ కమిటీలు సమర్పించిన నివేదికల ఆధారంగా రాష్ట్రంలోని అనేక రీచల్‌లో లీజు సరిహద్దులు వెలుపల త్రవ్వకాలు, అనుమతించిన లోతుకు మించి త్రవ్వకాలు,భారీ మిషనరీ వినియోగం, సరిహద్దు స్తంభాలను నిర్వహించకపోవడం వంటి పర్యావరణ క్లియరెన్సుల యొక్క అనుమతులు,.షరతులను 2021 నుండి మెసర్స్ జెపివిఎల్ ఉల్లంఘించిందన్నారు.వారిపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రకాశం జిల్లాలో రూ.13,6 కోట్లు,అనంతపురం జిల్లా రూ.5.34 కోట్లు డీఎంజీఎస్‌ల ద్వారా రూ.19 కోట్లుకు డిమాండ్ నోటీసులను జెపివిఎల్ సంస్థకు జారీ చేసామన్నారు.చెన్నైఇ.ఎన్‌జిటీ, సుప్రీం కోర్టుల అక్రమమైనింగ్ కేసులు నిర్వహించినందుకు జెపివిఎల్ పై పెండింగ్ కేసులున్నాయి.శాటిలైట్ ఇమేజరి టెక్నిక్‌లను వినియోగించి జెపివిఎల్ చేపట్టిన అక్రమ మైనింగ్‌పై అంచనా వేయాలన్నారు.ఇందుకు ఎన్ఆర్ఎస్‌సీ.ఏపీఎస్ఏసీ వంటి ప్రముఖ ఏజెన్సీలను సంప్రదిస్తున్నట్లు తెలిపారు.అక్రమ మైనింగ్‌దారులను వదిలి పెట్టమన్నారు. రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ ఈ నెల8 నుంచి అమలులోకి వచ్చిందన్నారు. వర్షాలు,వరదలు కారణంగా ఇసుక తవ్వకాలు జరుగడంటేదన్నారు.స్టాక్ పాయింట్లులో దగ్గర,దగ్గర కోటి టన్నుల ఇసుక ఉందని,వాటిని డిస్పోజ్ చేస్తామన్నారు.ఈ సందర్భంలో స్పీకరు అయ్యన్న పాత్రుడు మంత్రిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రశ్నోత్తరాల సమయంలో ఎంఎల్ఏలు అడిగినవి ఆరోపణలు కాదని, నిజాలను ఆ దిశలో మంత్రి స్పందించాలని ఆదేశించారు. విశాఖలో కెజిహెచ్‌లో పడకలు, సిబ్బంది కొరతపై పెన్నెత్స విష్ణుకుమార్ రాజు అడిగిన ప్రశ్నకు మంత్రి సత్యకుమార్ యాదవ్ బదులిస్తూ ఆస్పత్రి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ధాన్యం రైతుల సమస్యలు పై ఎంఎల్ఏలు బండారు సత్యా నందరావు, తెనాలి శ్రావణ్‌కుమార్, వి.జోగేశ్వర రావు,బోడే ప్రసాద్,కాగిత కృష్ణప్రసాద్‌లకు పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ ధాన్యం కొనుగోలుదారులకు తమ ప్రభుత్వం రూ.1000కోట్లు కేటాయించిందన్నారు.

# రాష్ట్రంలో 12 లక్షల మంది పేదరికంలోఉన్నారు వారికి అండగా నిలుద్దాం : సిఎం చంద్రబాబు

## - కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి నిధులు రాబట్టే అంశాలపై అధికారులు, మంత్రులు,హెచ్‌వోడీలు, కార్యదర్శులతో ముఖ్యమంత్రి



అధికారులు,మంత్రులు,హెచ్‌వోడీలు,కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో సీఎం చంద్రబాబు

**విజయవాడ.జూలై 24,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ఆలోచనా విధానాలకు అనుగుణంగా ఉన్నతాధికారులు,మంత్రులు,హెచ్‌వోడీలు,కార్యదర్శులు సహకరించాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కోరారు.పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు.రాష్ట్రంలో 12లక్షల మంది దుర్భరమైన పేదరికంలో ఉన్నారు.వారికి మనం అండగా నిలవాలన్నారు,కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి నిధులు రాబట్టే అంశాలపై సచివాలయంలోని ఐదో బ్లాక్‌లో మంత్రులతోను, హెచ్‌వోడీలు,కార్యదర్శులు సీఎం చంద్రబాబు బుధవారం సమీక్షా సమావేశం నిర్వ హించారు. సమావేశంలో ఆయ న ఆయా అంశాలపై వారికి మార్గదర్శనం చేసారు.మనం గుర్తించిన పేదవారినందరిని దారిద్ర్యం నుంచి బయటపడేసేలా 4పీని అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ సమీక్షలన్ని నిర్దేశిత సమయంలోగానే పూర్తయ్యేలా చూడాలన్నారు.ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు వినూత్న ఆలోచనలు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పరిపాలనపై దృష్టిపెట్టాలన్నారు.కేంద్రం నుంచి తెచ్చె ఏ ఒక్క రూపాయిని వదలకుండా పూర్తి స్థాయిలో కేంద్ర పథకాలను అధ్యయనం చేయాలని వెల్లడించారు. మూస ధోరణిలో కాకుండా వినూత్నంగా ఆలోచన చేయాలన్నారు.,పరిపాలనలోఓ భాగంగా అధికారులకు తన వైపు నుంచి అధికారులకు 100శాతం మద్దతు ఉంటుందన్నారు. అధికారులకు వీలైనంత వరకు హ్యాండ్ హోల్డింగ్ అందిస్తామన్నారు.విధ నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తాను కఠినంగా ఉంటానన్నారు.గంటల తరబడి అధికారులతో సమీక్షలకు తాను సమీక్షలకు స్వస్తి పలికానన్నారు.అధికారులు కువా రిజల్ట్ ఒరియేంటెడ్ పద్ధతిలో సమీక్షలు చేపట్టాలన్నారు.నేను మీకు పూర్తి భరోసా ఇస్తున్నప్పటికి,మీ పనితీరులో మార్పు రావడంలేదనే విమర్శలున్నాయి.కొన్ని ఘటనలు ప్రత్యక్షంగా చెబుతున్నాయి.మదనపల్లె సంఘటనతో ప్రభుత్వ యంత్రాంగంలో లోపాలు బయటపడ్డాయన్నారు.అధికారులకు ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించడానికే ఈ సమావేశం నేను నిర్వహించాను. నాలుగవ సారి ముఖ్యమంత్రిగా ఉన్నాను,ఎప్పుడులేనన్ని సమస్యలు ,భిన్నమైన పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు.తెలుగువాళ్ళు ప్రపంచంలో ,దేశంలో ముందుకు వెళ్తున్నారు.ఏపీలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితి ఉందన్నారు.1978లో తాను తొలిసారి ఎమ్మెల్యే అయ్యాను.మొన్న ఎన్నికలో స్ట్రైక్‌రేట్ 93శాతం వచ్చింది.57శాతం ఓట్‌షేర్ వచ్చింది.గత అయిదేళ్ళు ప్రజలు పడిన కష్టాలకు ఫలితం ఇది అన్నారు.2014లో లోటు బడ్జెట్‌తో పాలన ప్రారంభించినా 43శాతం పీఆర్సీ ఇచ్చి ఉద్యోగులకు అండగా నిలిచాం అన్నారు.రూ.లక్షకోట్లు వరకు బిల్లు.బకాయిలు ఇప్పుడు గత ప్రభుత్వ విధానాల వలన ఉన్నాయి.మనం ప్రభుత్వ కాలంలో 13.5శాతం వృద్ది రేటు ఉంది.ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.మనం అందరం కలిసి వృద్ధిరేటు పెంచుకుందామన్నారు.

# అక్రమ కేసులు పెట్టిన వారిపై కేసు నమోదుకు పోలీసులు అంగీకారం

## - ధర్నా చేయకుండానే వెను తిరిగిన జెసి ప్రభాకర్‌రెడ్డి - ఎస్పీకి పలు రికార్డులు అందజేత

**అనంతపురం, జులై 24 ప్రభాతవార్త బ్యూరో** జిల్లాలో ఉత్కంఠ రేపిన తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డి ధర్నా వివాదం టీ కప్పులో తుఫాను మాదిరి సర్దుమణిగింది. తనపై అక్రమ కేసులు బనాయించిన ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ సీతారామాంజినేయులు, మాజీ రవాణా శాఖ మంత్రి పేర్ని నాని, డిటిసి శివ ప్రసాద్‌పై కేసు నమోదు చేయాలని జేసి ప్రభాకర్‌రెరడ్డి స్వతహాగా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా చేయడానికి ఉపక్రమించారు. ఇందులో భాగంగా తాడిపత్రి నుంచి దాదాపు 200 వాహనాల్లో అనంతపురం వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌ఎదుట ధర్నా చేయడానికి జేసి ప్రభాకర్‌రెడ్డి మంది మార్బలంతో బయల్దేరారు. జిల్లా ఎస్పీ సూచనల మేరకు జేసిని పాత ఊర్లో అడ్డగించిన పోలీసులు జేసి ప్రభాకర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు తనపై అభియోగాలు మోపిన ప్రముఖులపై కేసు నమోదుకు జిల్లా ఎస్పీ అంగీకరించారు. దీంతో ధర్నా ఆలోచనను జేసి ప్రభాకర్‌రెడ్డి విరమించారు. ఇందులోభాగంగా మాజీ రవాణా శాఖ మంత్రి నాని, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ సీతారామాంజినేయులు, డిటిసి శివ ప్రసాద్‌తోపాటు పలువురిపై కేసులు నమోదు చేశారు. ప్రభాకర్‌రెడ్డి ధర్నా విరమించడంతో అనంతపురం జిల్లా పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఏపికి ప్రత్యేకహోదా ఇస్తే తెలంగాణ ఎడారే!

అమృత్ నిధులు రూ.3500కోట్లు దుర్వినియోగంపై సిబిఐ విచారణకు సిద్ధమా?

కేంద్రం నుంచి పదేళ్లుగా తెలంగాణకు రూ.9.5లక్షల కోట్లు

తెలంగాణలో కేంద్ర నిధులతో 80వేల కోట్ల పనులు జరుగుతున్నాయి

కాళేశ్వరం తరహాలో మూసీ ప్రాజెక్టు ఎటిఎం కోసమే కాంగ్రెస్ ప్రయత్నం

బిజెపి శాసన సభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్, జూలై 24,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తే తెలంగాణ ఎడారి అవుతుందని అందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేవలం రూ.15వేల కోట్ల నిధులుమాత్రమే ఇచ్చారని కాంగ్రెస్,బిఆర్ఎస్ నేతలు పదేపదే చెప్పడం సరికాదని బిజెపి శాసనసభపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు.కేంద్ర బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రికి సమాఖ్యస్ఫూర్తి లేదని నిందించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంకు నాలుగువేల కోట్లు కేటాయించుకున్నారని అయితే మిగతా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా కేటాయింపులకు వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలా అని మహేశ్వర్‌రెడ్డి సవాల్ చేశారు. తెలంగాణకు గత పదేళ్ళుగా రూ.9.5లక్షలకోట్లు నిధులు భారతీయజనతాపార్టీ ఇచ్చిందని అన్నారు. ఇప్పటికి 80వేల కోట్ల పనులు నడుస్తున్నాయని ఆయన తెలిపారు. కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి విడుదల చేసిన అమృత్‌నిధులు రూ.3500కోట్లు టెండర్‌పెట్టకుండా పంచుకుని దుర్వినియోగం చేశారని దీనిపై తెలంగాణ ప్రభుత్వం సిబిఐ విచారణకు సిద్దమా అని మహేశ్వర్‌రెడ్డి నిలదీశారు.ట్రిపుల్ ఆర్ రోడ్డుకు 26వేల కోట్లు ఇచ్చారని నితిన్‌గడ్కరి బాగా చూసుకుంటాడని మీ ఆర్ అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారే అది వాస్తవంకాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్‌తో ఆర్థికంగా అభివృద్ధి జరుగుతుందని దాని కోసం 36వేల కోట్లు కూడా వ్యయం చేయాలని కేంద్రం భావిస్తున్నదని చివరకు భూసేకరణ కూడా కేంద్రం చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. . కాంగ్రెస్ పార్టీవాళ్ళ బాధంతా మూసి ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తే కాళేశ్వరం ప్రాజెక్టును గతంలో బిఆర్ఎస్ ఏటిఎంగా మార్చుకున్నట్లు మేం మార్చుకొందామని చూస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వంను టార్గెట్ చేసి కుర్చీని కాపాడుకొనేందుకు ముఖ్యమంత్రి ఎత్తులు వేస్తున్నాడని అందుకే ఈ బడ్జెట్ చర్చ పెట్టారని ఎద్దేవా చేశారు. ఆర్ఆర్ ట్యాక్ గురించి ఇప్పటికే అదిష్ఠానం వద్ద ఫిర్యాదులు వెళ్ళడంతో తన పదవికి ఎసరు రాకుండా మోడీకి బండిసంజయ్, కిషన్‌రెడ్డిలను బానిసలుగా రేవంత్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారని ఔను వారు జీవితాంతం ఒకే మతం, ఒకే పార్టీలో ఉంటూ ప్రజలకు సేవలు చేసే నిజమైన ప్రజాబానిసలు అని ఆయన సమర్థించు కున్నారు. మీరు రాహుల్‌గాంధీకి బానిసలు అంటూ విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ స్టేట్‌కు భారతదేశంలో విలీనం అయిననాటి నుంచి అన్యాయం చేస్తూనే ఉందని ఆయన దుయ్యబట్టారు. కేంద్రం విద్యాసంస్థలు కూడా ఇవ్వలేదని మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు కానీమేం ఇచ్చిన స్కూళ్ళకు కనీసం లాండ్‌కూడా చూపడంలేదని ఇక్కడే మా ఇంచార్జీ మంత్రి సీతక్క ఉంది అంటూ ఆమెను చూపారు.

# వాయిదా తీర్మానాలను తిరస్కరించిన స్పీకర్

**హైదరాబాద్, జూలై 24 ప్రభాతవార్త:** నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటనతో పాటు నిరుద్యోగుల ఇతర న్యాయపరమైన డిమాండ్‌లపై అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు వాయిదా తీర్మానం ఇచ్చారు. ఈ వాయిదా తీర్మానాలను స్పీకర్ తిరస్కరించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, ఎమ్మెల్యే కెటిఆర్ ప్రతిపాదించిన ఈ వాయిదా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించారు. స్పీకర్ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం స్పీకర్ టీ విరామం ఇచ్చారు.

# మాజీ ఎమ్మెల్యేల మృతికి అసెంబ్లీలో సంతాపం

**హైదరాబాద్, జూలై 24 ప్రభాతవార్త:** ఇటీవల మృతి చెందిన మాజీ ఎమ్మెల్యేలకు బుధవారం శాసనసభ తీవ్ర సంతాపం వ్యక్తంచేసింది. మాజీ ఎమ్మెల్యేలు నెమరుగొమ్మల సుధాకర్‌రావు, విరాసత్ రసూల్‌ఖాన్, డి.శ్రీనివాస్, రమేష్‌రాథోడ్ మృతికి సంతాపం తెలిపారు. ప్రజాప్రతినిధులుగా రాష్ట్రానికి వారు అందించిన సేవలను స్పీకర్ సభలో సంతాప ప్రతిపాదనను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చదవి వినిపించారు. వారి కుటుంబ సభ్యులకు సభ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యేల ఆత్మకు శాంతి చేకూరాలని సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# రాహుల్ హిందూ ద్వేషి.. దేశంపై ఆయనకు ద్వేషం

ఆదిశ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డిల మధ్య వాగ్వాదం

**హైదారాబాద్, జూలై 24,ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శాసనసభలో వివాదస్పద వాఖ్యలు రాహుల్ గాంధీని ఉద్దేశించి చేయడంతో విప్ ఆది శ్రీనివాస్ కూడా అయోధ్య ఎంపి ఓటమి, నరేంద్రమోడీ వారణాసిలో తగ్గిన మెజార్టీతో విమర్శలు చేయడంతో పరస్పరం వాగ్వాదం చేసుకున్నారు. కేంద్రబడ్జెట్‌పై ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంపై కాంగ్రెస్ విషయం చిమ్ముతుందని మోడీ దేశంలోని అన్ని ప్రాంతాలకు సమాన న్యాయం చేస్తున్నారని రాహుల్‌గాంధీ హిందూ ద్వేషిఅని దేశంపై ఆయ నకు ద్వేషం ప్రజాసమస్యలు ఆయనకు పట్టవని వ్యాఖ్యానించడంతో విప్ ఆది శ్రీనివాస్ అడ్డుకొని అయోధ్యలోనే బిజెపి ఓడిపోయిందని మోడీకి వారణాసిలో మెజార్టీ తగ్గిందని ఆయన మొదట ఓట్లలెక్కింపులో వెనుకబడినారని ఎద్దేవాచేశారు. దీనికి ప్రతిగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మీ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం ఉండే పార్లమెంట్ స్థానంలోనే కాంగ్రెస్ ఓడిందని ఆయన ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్‌గిరిలో కూడా ఓడిందని గుర్తు చేశారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కల్పించుకొని ఎపి పునర్వ్యవస్థీకరణ బిల్లుపై బడ్జెట్‌పై మాట్లాడాలని ఆయను కోరారు.డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మాట్లడుతూ బిజెపి ఫ్లోర్ లీడర్‌కు రాష్ట్ర ప్రయోజనాలు పట్టనట్లు ఉన్నవి ఆయన సభను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. విప్‌రామ్‌చంద్రనాయక్ కూడా మహేశ్వర్‌రెడ్డి ప్రసంగంను అడ్డుకొన్నారు. కాంగ్రెస్‌పార్టీని విమర్శిస్తూ ఉపాధిహామీపథకం వంటిపథకాలతో నిధులు ఇస్తున్నామని అయినా విషం చిమ్ముతున్నారని మహేశ్వర్‌రెడ్డి అనడంతో మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండసురేఖలు అడ్డుకొని సమాధానం చెప్పారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలి

బుధవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మేధావులు




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగం అభివృద్ధి కోసం రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలని పలువురు మేధావులు, ప్రజా సంఘాలు, ఉపాధ్యా సంఘాలతో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బషీర్‌బాగ్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ కె.చక్రధర్‌రావు, జి.హరగోపాల్, కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ, కె.రవీందర్, వై.అశోక్‌కుమార్, ఎం.సోమయ్య, కె. నారాయణ, ఎం.ఎన్.కిష్టప్ప, పి.మహేష్ తదితరులు మాట్లాడారు. ప్రభుత్వ విధానాలు ప్రజలకు అనుకూలంగా ఉంటే విద్య అనేది ఉద్యోగ అవకాశాలను పెంచుతుందని, సామాజిక చైతన్యం పెంచి సామాజిక అభివృద్ధికి తోడ్పడుతుందని, అట్టడుగు వర్గాల సామాజిక హోదాను కూడా పెంచుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, 2014లో విద్యకు బడ్జెట్‌లో 10.89 శాతం నిధులు కేటాయించగా 2023-24 నాటికి 6.6 శాతంకు తగ్గించిందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం విద్యకు 20 శాతం నిధులు కేటాయిస్తే తప్ప ఇంతవరకు విద్యకు జరిగిన విధ్వంసాన్ని అరికట్టలేమని, అందువల్ల ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.



విద్యార్థులను అరెస్టు చేస్తున్న పోలీసులు

# 'చలో అసెంబ్లీ ముట్టడి'కి వచ్చిన పిడిఎస్‌యు విద్యార్థులు అరెస్టు

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 24 ప్రభాతవార్త:** బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిదులు కేటాయించాలని, నీట్ బాధ్యులకు న్యాయం చేయాలని, నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రానికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం 'చలో అసెంబ్లీ ముట్టడి'కి వచ్చిన ఆనేక మంది పిడిఎస్‌యు విద్యార్థులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. విద్యార్థులు గన్‌పార్క్, ఆల్ ఇండియా రెడియో నుంచి ర్యాలీగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అసెంబ్లీ ముట్టడికి బయలు దేరారు. పోలీసులు అడ్డుకుని బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్టు సందర్భంగా పోలీసులకు, విద్యార్థులకు వాగ్వివాదం జరిగింది. దీంతో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. కొంత సేపు ఉద్రిక్తత ఏర్పడింది. ఎట్టెకేలకు పోలీసులు విద్యార్థులను అరెస్టు చేశారు. అంతకు ముందు పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపింగి నాగరాజు మాట్లాడుతూ బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రానికి ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడీ తీసుకురావాలని, అన్ని విశ్వవిద్యాలయాలకు విసిలను నియమించాలని, అన్ని రకాల పెండింగ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రిని నియ నియమించాలనికోరారు. గత అర్ధరాత్రి నుంచి ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి పోలీసులు పలు జిల్లాల నుంచి నగరానికి వస్తున్న విద్యార్థులను ముందస్తుగా అరెస్టు చేయడం అన్యాయమని వారు విమర్శించారు. అరెస్టుయిన వారిలో పిడిఎస్‌యు నాయకులు సైదులు, సురేష్, నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# పది సంవత్సరాల తరువాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూలై 24 ప్రభాతవార్త:** పది సంవత్సరాల తరువాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం కనిపిస్తుందని మంత్రి సీతక్క అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రొటెస్ట్ చేస్తే బిఆర్ఎస్ హయాంలో సస్పెండ్ చేసే వారు అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయడం లేదన్నారు. గతంలో నిరసనతలను అణగదొక్కి ఇప్పుడు నిరసనకు దిగడం ఆశ్చర్యంగా ఉందన్నారు. బిఆర్ఎస్ నిరసనలతో రాష్ట్రంలో ఎంత ప్రజాస్వామ్యం ఉందో అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 30వేల ఉద్యోగాలతో పాటు జాబ్ నోఫికేషన్లు ఇచ్చామన్నారు. పదేండ్లుగా ఉద్యోగాల భర్తీని పట్టించుకోని బిఆర్ఎస్ జాబ్ క్యాలెండర్ కోసం డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందని, భర్తీలో ఉన్న చిక్కు ముడులను విప్పి నియామకాలు చేపట్టాలన్నారు.త్వరలో జాబ్ కాలెండర్ విడుదల చేస్తామని సీతక్క తెలిపారు.

# కెటిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై24:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవ చేస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటు పడాలని కోరుకున్నారు. కెటిఆర్‌కు భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలన్నారు. తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రికి కెటిఆర్ కృతజ్ఞతలు తెలిపారు. కెటిఆర్ జన్మదిన సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి,బిఆర్ఎస్ నేతలు పటోళ్ల కార్తీక్‌రెడ్డి, క్రిషాంక్ తదితరులు ఆయనకు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.శాసనసభ ఆవరణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆయనను స్వయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో ఫోటోలు దిగారు. వారందరికీ కెటిఆర్ థాంక్స్ చెప్పారు.

# అంగవైకల్యరహిత సమాజం కోసం భాగస్వాములు కండి

పైలెట్ ప్రాజెక్టుగా బొంరాస్‌పేట్ మండలం ఎంపిక

స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకిటి కరుణ



వీడియో కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్, అంగన్‌వాడీలు తదితరులు

**బొంరాస్‌పేట్,జూలై 24ప్రభాతవార్త:** అంగ వైకల్య రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్త్రీ శిశు సంక్షేమశాఖ కార్యదర్శి వాకిటి కరుణ తెఎలిపారు.బుధవారం వికారాబాద్‌జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపికచేసి శారీరక వైకల్యంపై చేపట్టాల్సిన సర్వేపై ఏఎన్ఎంలు,ఆశా వర్కర్‌లు,అంగన్‌వాడీ, ఎంఎల్‌హెచ్‌పీ సూపర్‌వైజర్‌లకు జిల్లా వైద్య ఆరోగ్య ఆధ్వర్యంలో రైతు వేదిక భవనంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమానికి విచ్చేసిన సిబ్బందిని ఉద్దేశించి అన్‌లైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యదర్శి వాకిటి కరుణ మాట్లాడుతూ గ్రామాల్లో శారీరక వైకల్యంపై ఇంటింటి సర్వే చేసే క్రమంలో క్షేత్ర స్దాయిలో ప్రతి బిడ్డను క్షుణ్ణంగా పరిశీలించి వైకల్యాలను గుర్తించాలన్నారు.ఆరు సంవత్సరాల లోపు ఉన్న పిల్లల్లో వైకల్యాన్ని త్వరలో గుర్తించి మెరుగైన వైద్యాన్ని అందించినట్లయితే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని అమె అన్నారు. అంగవైకల్యంతో పాటు శారీరక,మానసిక రుగ్మతలను కూడా గుర్తించి అవసరమైన చికిత్సలను చేయించడం జరుగుతుందని అమె అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ పేదరికంతో ఉండే కుటుంబాలను ఇలాంటి సర్వే మూలంగా ఎంతో లబ్ది పొందుతారని ఆయన అన్నారు. ఆశా,అంగన్‌వాడీ వర్కర్‌లు సర్వే నిర్వహణపై ప్రత్యేక శ్రద్ద చూపాలని కలెక్టర్ సూచించారు.అంగన్‌వాడీ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కావాల్సిన వసతులపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతు వేదిక అవరణలో వన మహోత్సవంలో చెట్లను నాటారు. ఈ అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, డిఎం అండ్‌హెచ్ఓ పల్వాన్‌కుమార్,డైఓ బుచ్చిబాబు, డాక్టర్ రవీంద్రయాదవ్, డాక్టర్ శివరాజ్,డాక్టర్ హేమంత్‌లు పాల్గొన్నారు.

# రాజకీయాలు పక్కనబెట్టి రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడాలి

అసెంబ్లీలో సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని



**హైదరాబాద్, జులై 24, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపు విషయంలో తెలంగాణపై వివక్ష ధోరణి ప్రదర్శిస్తోందని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శిం చారు. ఎమ్మెల్యేలంతా రాజీకీయాలు పక్కనబెట్టి రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పోరాడాలని సూచించారు. బుధవారం తెలంగాణ అసెంబ్లీలో కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయంపై జరిగిన చర్చ సందర్భంగా కూనంనేని మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి చెందిన ఒక్క ప్రాజెక్టుకూ నిధులు కేటాయించకుండా ప్రధాని మోదీ కక్షపూరితంగా వ్యవహరించారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్రం పట్టించుకోలేదనీ, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా దిల్లీకి వెళ్లి ప్రధాని మోదీకి వినతిపత్రం ఇచ్చి నప్పటికీ ప్రధాన ప్రాజెక్టులకు నిధులు కేటాయిం చకుండా వివక్ష ప్రదర్శించారని విమర్శించారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఎక్కువ నిధులు రావాల్సి ఉండగా, కేంద్రం వాటన్నింటినీ పక్కనబెట్టిందని ఆరోపిం చారు. రాష్ట్రాలు లేకపోతే కేంద్రం లేదని గతంలో దివంగత సీఎం ఎన్టీయార్ అన్న మాటలను ఈ సందర్భంగా కూనంనేని గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రాజె క్టులు సంస్థల కోసం కేంద్రం నిధులేమీ పెద్దగా కేటాయించలేదన్నారు. అయితే, ప్రభు త్వం కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై అసెం బ్లీలో జరిగిన చర్చలో సభ్యులు రాజకీ యాలను దృష్టిలో ఉంచుకుని మాట్లాడుతు న్నట్లుగా అనిపి స్తోందని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేల వైఖరిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నా రనీ, ఇది మంచి పద్దతి కాదని వ్యాఖ్యానించారు. తెలంగాణకు నిధుల కేటాయింపు అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి ఎమ్మెల్యేలంతా కలసి రావా లని ఈ సందర్భంగా కూనంనేని వ్యాఖ్యానిం చారు. కాగా, ఈ చర్చలో పాల్గొన్న ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ తెలం గాణకు నిధుల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం చేసే పోరాటానికి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

# ఆర్టీసీపై అసెంబ్లీలో వాడివేడి చర్చ

అధికార, ప్రతిపక్ష బిఆర్ఎస్ మధ్య మాటల తూటాలు

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** ఆర్టీసీపై శాసనసభలో వాడీ వేడీ చర్చ జరిగింది. ప్రధానంగా అధికార, ప్రతిపక్షా బిఆర్ఎస్ మధ్య మాటల తూటాలు పేలాయి. శాసనసభలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్టీసీపై బిఆర్ఎస్ సభ్యుడు హరీష్‌రావు పలు ప్రశ్నలు సంధించారు. వాటికి సూటిగా సమాధానం చెప్పాలంటూ డిమాండ్ చేశారు. సంస్థల్లో కార్మికులపై పని వత్తిడి, పిఆర్సీ, ప్రభుత్వంలో విలీనం, పెండింగ్ బకాయిల విడుదల, కార్మిక సంఘాల పునరుద్ధరణ తదితర అంశాలను గూర్చి లేవనెత్తారు. దీనిపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన శైలిలో సమాధానం చెప్పారు. ఇదే సమయంలో గత ప్రభుత్వం, బిఆర్ఎస్ నేతలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. దీనిపై హరీష్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని ఆందోళన వ్యక్తం చేశారు. శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కలుగచేసుకుని ప్రశ్నోత్తరాల సమయంలో సుదీర్ఘంగా చర్చించడం సరికాదన్నారు. సభ్యుల సమయం వృధా చేయద్దని, పలు ప్రశ్నలకు చర్చ జరగాలని, మిగిలిన సభ్యులకు మాట్లాడే వీలు కల్పించాలని తెలిపారు. తదుపరి స్పీకర్ గడ్డం సాయికుమార్ సిపిఐ సభ్యులు కె సాంబశివరావుకు మాట్లాడే అవకాశం ఇచ్చారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం 52 రోజుల పాటు ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఆర్టీసీపై మాట్లాడే హక్కులేకుండా, కార్మికుల అడ్డును తొలగించే పరిస్థితి కల్పించారని విమర్శించారు. హుజూర్‌నగర్ ఎన్నికల సమయంలో తాము బిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చినా తదుపరి ఉపసంహరించుకున్నామని వెల్లడించారు. ఆనాడు చేసిన తప్పులను సరిచేయాలని కోరారు. పెండింగ్ డిఏ బకాయిలు, ప్రభు త్వంలో విలీనం, వేతన సవరణ ఒప్పందం అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ గత ప్రభుత్వ హయంలో జరిగిన కార్మిక వ్యతిరేక విధానాలను గూర్చి మాట్లాడారు. ఇందుకు హరీష్‌రావు అభ్యంతరం చెప్పారు. మంత్రి శ్రీధర్‌బాబు కౌంటరిస్తూ బిఆర్ఎస్ నాయకులు సభ రూల్స్ తెలుసుకోవాలన్నారు. క్వశ్చన్ అవర్‌లో ఏమి అడగాలో తెలియదా అంటూ ఈ ఉపన్యాసం ఏమిటని ప్రశ్నించారు. ఉపన్యాసాలు వద్దని, ప్రశ్నలు మాత్రమే అడగాలని, సభకు సహకరించాలని సూచించారు. దీనికి హరీష్‌రావు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో సరైన సమాధానాలు రాక గతంలో కాంగ్రెస్ చాలాసార్లు వాకౌట్ చేసిందని చెప్పారు. సభ్యుల ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తాము మాట్లాడతామంటే సమయం వృధా అవుతుందని అంటూనే ప్రశ్నతో సబంధం లేని వారికి మాట్లాడే అవకాశం ఇస్తే అప్పుడు సమయం వృధాకాదా అని ప్రశ్నించారు. దీనిపై సీఎం జోక్యం చేసకుని అందుకు దారి తీసిన పర్థితులను గూర్చి వివరించారు. తదుపరి స్పీకర్ ప్రశ్నోత్తరాల కార్యక్రమం ముగిసినట్లు ప్రకటించారు.

# ఆర్టీసీని చంపేందుకు బిఆర్ఎస్ కుట్ర: రవాణా మంత్రి ప్రభాకర్

కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధే ధ్యేయం

**హైదరాబాద్, జూలై 24, ప్రభాతవార్త:** ఆర్టీసీని చంపేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేసిందని రవణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ప్రజా రవాణా, ఆర్టీసీ అభివృద్ధి, కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని చెప్పారు. శాసనసభలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్టీసీపై బిఆర్ఎస్ సభ్యులు తన్నీరు హరీష్‌రావు అడిని ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ మహాలక్ష్మి పథకం కారణంగా కార్మికులపై పని వత్తిడి పెరిగిన మాట వాస్తవమేనని, అయితే అదనపు సమయానికి అదనపు వేతనం ఇస్తున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ యూనియన్లను రద్దు చేసిందని చెప్పారు. ఆర్టీసీ కార్మికులపై ఆ పార్టీ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. కార్మికులు 52 రోజుల పాటు సమ్మె చేసినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సమ్మె సమయంలో ఖమ్మంలో కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడని, అయినా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఆదరాబాదరాగా ప్రభుత్వంలో విలీనం చేశారని ఆరోపించారు. సంస్థ 7 వేల కోట్ల రూపాయల అప్పులతో బిఆర్ఎస్ ప్రభత్వం తమకు అప్పగించిందన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరక్టర్‌ను ఎండిగా పట్టి సంస్థను గత ప్రభుత్వం నడిపించిందని విమర్శించారు. రిటైర్డ్ ఇడిని ఎండిగా ఎందుకు పెట్టిందో చెప్పాలన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఆర్టీసీ గూర్చి మాట్లాడే అర్హత లేదని చెప్పారు. ఆర్టీసీకి 2013 నుండి ఇవ్వాల్సిన బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం



నిమిత్తం ఆర్టీసీకి ఇప్పటికే 2వేల కోట్ల రూపాయలు ఇచ్చామని వివరించారు. తమ ప్రభుత్వం ఆర్టీసీకి నెలకు 300కోట్ల రూపాయలు ఇస్తోందన్నారు. సంస్థకు కొత్త బస్సులు కొంటున్నామని, 3,035 మంది ఉద్యోగులను నియమిస్తున్నామని వెల్లడించారు. గత మూడు నెలల నుండి ఆర్టీసీ లాభాల్లో నడుస్తోందని తెలిపారు.

**అన్నీ సవ్యంగా ఉంటేనే ఫిట్ నెస్:** రాష్ట్రంలో 24 వేల స్కూలు బస్సులు ఉన్నాయని, వాటన్నింటిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్టీసీస్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై సభ్యులు రాజ్ ఠాగూర్, ఆది శ్రీనివాస్, వాకాడి శ్రీహరి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకుని, అన్నీ సవ్యంగా ఉంటేనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇస్తున్నామని స్పష్టం చేశారు. 15 సంవత్సరాలు దాటిని బస్సులను స్క్రాప్ చేస్తున్నామని తెలిపారు. మెడికల్ కిట్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. సూళ్లకు వెళ్లే విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడుపుతామని వెల్లడించారు. నిర్లక్ష్యం లేకుండా విద్యార్థులకు రవాణా సౌకార్యలు కల్పిస్తామన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం..

రైతులకు 2పంటలకు సాగునీరు

గుడిపల్లి రిజర్వాయర్ నుంచి కల్వకుర్తి ఎస్ఐఎస్ ఆయకట్టుకు సాగునీరు విడుదల

రాష్ట్ర ఎక్షైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 24 ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు 2 పంటలకు సాగునీరు అందించడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యంగా పని చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బుధవారం గుడిపల్లిగట్టు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి ఆయాకట్టుకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు మోటార్లకు ప్రత్యేక పూజలు చేసి నీటిని విడుదల చేశారు. కల్వకుర్తి ప్రాజెక్టు పరిధిలోని 3.65లక్షల ఎకరాల ఆయకట్టులో మూడింట రెండువంతులకు పైగా గుడిపల్లి గట్టు రిజర్వాయర్ నుంచి నీరు అందుతుందని, రిజర్వాయర్ నుంచి నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట ప్రధాన కాల్వలకు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యేలు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, మెఘారెడ్డిలతో కలిసి మంత్రి నీటిని విడుదల చేశారు. ఒక పంపు ద్వారా ప్రతి రోజు 650 క్యూసెక్యులనీటిని విడుదల చేయనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలోని కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల రైతులకు వానదేవుడి దయతో 2 పంటలకు సాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవలే ఉమ్మడి ప్రాజెక్టుల సమీక్ష సమావేశంలో పనుల పురోగతిపై వేగవంతం చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ద వహించిందని, అందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. జిల్లాలోని వివిధ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ఎమ్మెల్యేలంతా రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. అనంతరం కృష్ణమ్మకు పూలతో స్వాగతం పలికారు. అంతకు మందు ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి సమావేశమై నీటి లభ్యత, విద్యుత్ వినియోగం తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ఎస్సీ సత్యనారాయణరెడ్డి, ఈఈ రవీందర్, ఎస్వీఎస్ కంపెనీ ఎండీ. శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



# ఛాంపియన్ ట్రోఫీకి భారత్‌పైనే చూపు



## పాక్‌లో పర్యటన కోసం ఒప్పించేందుకు ఐసిసి రెడీ
## బిసిసిఐపై ఒత్తిడి తెచ్చేలా పాక్ బోర్డు యత్నం
## అదనపు నిధులు కేటాయించిన క్రికెట్ కౌన్సిల్

**ఢిల్లీ:** ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ టోర్నీలో భరత్ ఆడేలా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) తీవ్ర యత్నాలు చేస్తోంది. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా పాల్గొనడంపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ఇదే సమయంలో ఛాంపియన్ ట్రోఫీకై పాకిస్థాన్ పర్యటనకు రావడం లేదనే సంకేతాలు వెలువడడంతో పాక్‌తో పాటు, అన్ని దేశాలు ఆతృతగా ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికే ఈ మెగా టోర్నీ ప్రతిపాదిత షెడ్యూల్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కు పిసిబి సమర్పించింది. భద్రతా, రవాణాపరమైన కారణాల దృష్ట్యా భారత్‌జట్టు లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో ఆడేలా షెడ్యూల్ ఏర్పాటు చేశారు. కానీ పాకిస్థాన్‌కు వెళ్లేందుకు భారత్ సుముఖంగా లేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఛాంపియన్ ట్రోఫీ కోసం టీమిండియాను పాకిస్థాన్‌క పంపేలా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ)ను ఒప్పించే బాధ్యతను ఐసీసీకి పాక్ బోర్డు అప్పగించినట్లు తెలుస్తోంది. తాజాగా కొలంబోలో జరిగిన ఐసీసీ వార్షిక సమావేశంలో ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన బడ్జెట్, షెడ్యూల్‌ను ఐసీసీకి సమర్పించింది. పన్ను విధివిధానాలు, వేదికల ఎంపిక, భారత్ జట్టుకు ఆతిధ్యం ఇచ్చేందుకు పాకిస్థాన్ ప్రభుత్వం నుండి అనుమతికి సంబంధించిన వివరాలు సైతం ఇందులో ఉన్నాయి. అంతేకాకుండా ఏదో విధంగా టీమిండియాను పాక్ వచ్చేలా చేసే బాధ్యతను క్రికెట్ కౌన్సిల్‌కు అప్పగించినట్లు తెలియవచ్చింది. దీంతో ఇక ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌ను ఖరారు చేయడం ఇప్పుడు ఐసీసీ పరిధిలో ఉంది. మరోపక్క భారత్ పాకిస్థాన్‌కు వెళ్లేలా ఒప్పించేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుతో సంప్రదింపులు జరిపేందుకు ఐసీసీ యత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లక పోయినట్లయితే ప్రత్యమ్నాయ మార్గాలను సైతం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లోనే మరో దేశంలో నిర్వహించాల్సిన అవకాశాలపై క్రికెట్ కౌన్సిల్ దృష్టిసారించింది. టీమిండియా ఆడే మ్యాచ్‌లు మరో దేశంలో నిర్వహించాల్సిన పరిస్థితి తప్పనిసరి అయినట్లయితే అందుకు అవసరమైన అదనపు నిధులను సైతం బడ్జెట్‌లో కేటాయించడం విశేషం.



# మేజర్ లీగ్‌లో సూపర్ కింగ్స్ మరో విజయం
## డూప్లెసిస్ మెరుపు ఇన్నింగ్స్.. 37 పరుగుల తేడాతో ఓర్కాస్ ఓటమి

**ఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2024 ఎడిషనల్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్ తన ఖాతాలో మరో విజయాన్ని నమోదు చేసుకుంది. సియాటిల్ ఓర్కాస్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో 37 పరుగుల తేడాతో సూపర్ కింగ్స్ ఘన విజయం సాధించింది. ప్లే ఆఫ్ బెర్తులు ఇప్పటికే ఖరారు కావడంతో ఈ మ్యాచ్ నామమాత్రంగానే సాగింది. సూపర్ కింగ్స్ తొలుత బ్యాటింగ్ చేస్తూ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. అనంతరం ఓర్కాస్‌ను 140 పరుగులకే పరిమితం చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సూపర్ కింగ్స్ జట్టులోని డుప్లెసిస్ 17 బంతుల్లో 39 పరుగులు, 6 ఫోర్లు, ఒకసిక్స్, సావేజ్ 27 బంతుల్లో 45 పరుగులు, 6 ఫోర్లు, 2 సిక్సర్లతో నాటౌట్‌గా మ ఎరుపు ఇన్నింగ్స్‌లతో సత్తా చాటడంతో ఓమోస్తరు స్కోరు చేసింది. విధ్వంసకర బ్యాటర్లు డెవాన్ కాన్వే ఒక్క పరుగు కూడా ఘోర వైఫల్యం చెందాడు. దీనికి తగినట్లుగా స్టోయినిస్ సైతం 11 పరుగులకే పరిమితమై నిరాశపరిచాడు. ఓర్కాస్ బౌలర్లలో అయాన్ దేశాయ్, డిమో పాల్ చెరో రెండు వికెట్లు పడగొట్టగా, గానస్, సంద్రే బర్గర్, బ్రేస్‌వెల్ తలో వికెట్ దక్కించుకున్నారు. కాగా 178 పరుగులు లక్ష్య ఛేదనలో ఓర్కాస్ దారుణంగా విఫలమైంది. ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 140 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఒట్నీల్ బార్టమన్ (4-0-20-3) నూర్ అహ్మద్ (4-0-19-2) అద్భుతంగా బౌలింగ్ చేశారు. బ్యాటింగ్‌లో చెలరేగిన సావేజ్ బౌలింగ్‌లోనూ (3-0-23-2) సత్తా చాటాడు. మిచెల్ సాంట్నర్ ఓ వికెట్ దక్కింది. ఓర్కాస్ ఇన్నింగ్స్‌లో డికాక్ 26 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కాగా ఈ గెలుపుతో సంబంధం లేకుండానే సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అయింది. ఈ మ్యాచ్‌తో లీగ్ పూర్తయ్యాయి. వాషింగ్టన్ ఫ్రీడం, శాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్, టెక్సాస్ సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ న్యూయార్క్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. భారత కాలమానం ప్రకారం ఈ నెల 25న జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ పోటీపడతాయి.

# విశ్వ క్రీడలకు 117 మంది భారత్ అథ్లెట్లు
## పూర్తి షెడ్యూల్ విడుదల

**ఢిల్లీ:** పారిస్ వేదికగా ఈ నెల 26వ తేదీ నుండి ఒలిపిక్స్ ప్రారంభమవుతున్నాయి. ఈ క్రీడల్లో భారత్ దేశం తరపున 117 మంది అథ్లెట్లు పాల్గొంటున్నారు. వీరి జాబితాను భారత్ ఒలిపిక్ సంఘం (ఐఓఏ)



బుధవారం విడుదల చేసింది. ఒలిపిక్స్‌లో భారత్ నుండి 20 క్రీడా విభాగాల్లో అథ్లెట్లు పాల్గొంటున్నారు. ఈక్వెస్ట్రియన్, జూడో, రోయింగ్, వెయిట్ లిఫ్టింగ్‌లో ఒక్కొక్కరు పోటీ పడుతుండగా, టేబ్బుల్ టెన్నిస్‌లో 8 మంది, బ్యాడ్మింటన్‌లో 7 గురు, రెజ్లింగ్‌లో 6 గురు, ఆర్చరీలో 6 గురు, బాక్సింగ్‌లో 6 గురురు, గోల్ఫ్‌లో 4 గురు, టెన్నిస్‌లో ముగ్గురు, స్విమ్మింగ్స్‌లో ఇద్దరు, సెయిలింగ్‌లో ఇద్దరు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ నెల 25 నుండి అగస్టు 4వ తేదీ వరకూ ఆర్చరీలోను, అగస్టు 1 నుండి 10వ తేదీ వరకూ అథ్లెటిక్స్‌లో, ఈ నెల 27 నుండి అగస్టు 5వ తేదీ వరకూ బ్యాడ్మింటన్, ఈ నెల 27 నుండి అగస్టు 10వ తేదీ వరకూ బాక్సింగ్, ఈ నెల 30 నుండి అగస్టు 4వ తేదీ వరకూ గుర్రపు స్వారీ, అగస్టు 1 నుండి 10వ తేదీ వరకూ గోల్ఫ్, ఈ నెల 27 నుండి అగస్టు 8వ తేదీ వరకూ హాకీ, అగస్టు 2వ తేదీన జూడో, ఈ నెల 27 నుండి అగస్టు 3వ తేదీ వరకూ రోయింగ్, అగస్టు 1 నుండి 6వ తేదీ వరకూ సెయిలింగ్, ఈ నెల 27 నుండి అగస్టు 5వ తేదీ వరకూ షూటింగ్, ఈ నెల 28,29వ తేదీల్లో స్విమ్మింగ్, ఈ నెల 27 నుండి అగస్టు 10వ తేదీ వరకూ టేబుల్ టెన్నిస్, ఈ నెల 27 నుండి అగస్టు 4వ తేదీ వరకూ టెన్నిస్, అగస్టు 5 నుండి 11వ తేదీ వరకూ రెజ్లింగ్, అగస్టు 7వ తేదీన వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో జరిగే పోటీల్లో భారత్ పాల్గొంటోంది. కాగా వీరితో పాటు ఒలిపిక్స్ క్రీడకు 140 మంది సహాయ సిబ్బంది కూడా వెళుతున్నట్లు వెల్లడించింది. అథ్లెట్లతో పాటు, పారిస్ వెళుతున్న సహాయక సిబ్బందిలో 72 మంది ఖర్చులు మాత్రమే కేంద్ర ప్రభుత్వం భరించనుంది. నిబంధనల ప్రకారం సహాయక సిబ్బంది సంఖ్య 67కు మించకూడదు. దీంతో ఐదుగురు వైద్య బృందం, సహాయక సిబ్బంది కలిపి మొత్తం 72 మందికి ప్రభుత్వం ఖర్చులు భరించనుంది.



# గౌతమ్ గంభీర్ శిక్షణ షురూ

**ఢిల్లీ:** భారత్ కొత్త కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గౌతం గంభీర్ శిక్షణ మొదలుపెట్టాడు. శ్రీలంకతో ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌కు టీమిండియా ప్లేయర్లకు శిక్షణ ఇచ్చే పనిలో నిమగ్నమయ్యాడు. టీ 20 సిరీస్ కోసం ఇప్పటికే శ్రీలంక చేరుకున్న టీమిండియా ప్రాక్రీస్ సెషన్‌లో పాల్గొంది. చీఫ్ కోచ్ గౌతమ్ ప్రాక్టీసులో సంజు శాంసన్‌కు బ్యాటింగ్‌లో చిట్కాలు చెప్పాడు. అలాగే ఆలౌరౌండర్ శివమ్ దూబేతో మెళుకువల గూర్చి ముచ్చటించాడు.

గంభీర్ కోచింగ్ టీమ్‌లో ప్రస్తుతం అభిషేక్ నాయర్, ర్యాన్‌టెన్ డస్కటె, దిలీప్, సాయిరాజ్ బహుతులే ఉన్నా రు. ఈ నెల 27వ తేదీన శ్రీలంకతో టీమిం డియా తొలి టీ 20 పోరులో తలపడనుంది.


# టీమిండియా భవిష్యత్ కెప్టెన్‌గా గిల్!



**ఢిల్లీ:** భారత జట్టుకు గత కొన్నేళ్లుగా చాలా మంది కెప్టెన్లు మారారు. తాజాగా ప్రధాన కెప్టెన్ రోహిత్ శర్మ రెస్ట్ తీసుకోవడంతో కెప్టెన్ల విషయంలో గందరగోళం నెలకొంది. ముఖ్యంగా పరిమితి ఓవర్ల క్రికెట్‌లో దాదాపు అరడజను మంది భారత్ జట్టుకు నాయకత్వం వహించారు. హార్ధిక్ పాండ్యా, కేఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రిత్ బుమ్రా, శుభమాన్ గిల్ ఈ జాబితాలో ఉన్నారు. ఇప్పటికే రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ 20 క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు మరో రెండు, మూడేళ్లలో వన్డే, టెస్ట్ ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పడం ఖాయం. ఈ నేపథ్యంలో భారత్ జట్టుకు భవిష్యత్ కెప్టెన్ ఎవరనే విషయంలో చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ హింట్ ఇచ్చాడు. అద్భుత ప్రతిభ కలిగిన యువ ఆటగాడు శుభమాన్ గిల్‌ను భవిష్యత్ కెప్టెన్‌గా కితాబునిచ్చాడు. గిల్ ఎంతో ప్రతిభ గల ఆటగాడని, అతను మూడు ఫార్మాట్లలో ఆడతాడని వ్యాఖ్యానించాడు. డ్రెస్సింగ్ రూం నుండి వచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా గత సంవత్సరంలో మంచి ఆటను కనపరిచాడని చెప్పాడు. సూర్య, రోహిత్ వంటి సీనియర్ ఆటగాళ్ల నుండి మెళుకువలను నేర్చుకోవాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నాడు. గిల్‌లో మంచి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అతను తన ఆటను కెప్టెన్సీను మెరుగు పరుచుకోవడానికి తాము అతనికి అనుభవాన్ని అందించాలని భావిస్తున్నట్లు అగార్కర్ అన్నాడు. కాగా రెండేళ్ల నుండి గిల్ తన బ్యాటింగ్‌తో జట్టులో స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. మూడు ఫార్మాట్‌లలో రెగ్యులర్ ప్లేయర్‌గా మారాడు. దీంతో అతన్ని ఇటీవలే ముగిసిన జింబాబ్వే టూర్‌కు యువ భారత్ జట్టుకు కెప్టెన్‌గా ప్రకటించారు ఈ సిరీస్‌లో భారత్ 4-1 తేడాతో సిరీస్ గెలిచింది. ఇక తాజాగా శ్రీలంకతో జరగబోయే సిరీస్‌కు గిల్‌ను టీ 20, వన్డే జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. వన్డేల్లో రోహిత్ శర్మ, టీ 20ల్లో సూర్యకుమార్ యాదవ్ భారత్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు.

# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జులై 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. బడ్జెట్‌లో ప్రతిపాదించిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక పన్ను ప్రభావం బుధవారమూ కొనసాగింది. హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు వంటి ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై ప్రభావం చూపింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతి కూల సంకేతాలు దీనికి తోడయ్యాయి. దీంతో ఓ దశలో 650 పాయింట్లకుపైగా సెన్సెక్స్ నష్టపోగా, చివరికి కాస్త కోలుకుంది. సెన్సెక్స్ ఉదయం 80,343.38 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. దాదాపు రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 79,750.51 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది, చివరికి 280.16 పాయింట్ల నష్టంతో 80,148.88 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 65.55 పాయింట్ల నష్టంతో 24,413.50 పాయింట్ల నష్టంతో 24,413.50పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువరూ.83.64గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అదానీ పోర్ట్స్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోగా, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 81.65 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2,414 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. అంతర్జాతీయంగా బంగారం గరిష్టాల వద్ద కొనసాగుతున్నా, కస్టమ్స్ డ్యూటీ తగ్గించడంతో దేశీయంగా బంగారం ధర తగ్గడం విశేషం.

## కటారియా ఇండస్ట్రీస్ లిస్టింగ్ భేష్

**ముంబై, జులై 24:** స్మాల్ క్యాప్ కంపెనీ కటారియా ఇండస్ట్రీస్ స్టాక్ మార్కెట్లో బుధవారం బలమైన లిస్టింగ్ నమోదు చేసింది. కంపెనీ షేర్లు తొలిరోజే ఇన్వెస్టర్ల సొమ్మును డబుల్ చేశాయి. బుధవారం కటారియా ఇండస్ట్రీస్ షేర్లు మార్కెట్లో 90శాతం ప్రీమియంతో రూ.182.40వద్ద ఒక్కోటి లిస్ట్ అయ్యాయి. అయితే వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయం లో షేరు గరిష్ట ధరను రూ.96గా నిర్ణయిం చింది. వాస్తవానికి కటారియా ఐపిఒ జులై 16 నుంచి 19వరకు రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవ బడింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.54.58 కోట్లను సమీకరించింది. విజయ వంతంగా లిస్టింగ్ జరిగిన తర్వాత కటా రియా ఇండస్ట్రీస్‌షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూ ట్‌కు చేరాయి. దీంతో స్టాక్ ధర రూ.191.50 కి చేరాయి. ఇష్యూ ధర రూ.96 తో పోలిస్తే కటారియా ఇండస్ట్రీస్ షేర్లు దాదాపు 100 శాతం పెరిగాయి. ఎన్‌ఎస్‌ఇ ఎస్‌ఎమ్‌ఇ కేట గిరీలో లిస్టింగ్ రోజునే కంపెనీ షేర్లు ఇన్వెస్టర్ల సొమ్మును రెట్టింపు చేశాయి. కంపెనీ ఐపిఒ ద్వారా వచ్చిన మొత్తాన్ని యంత్రాల కొనుగోలు కు, రుణాల చెల్లింపు లకు, సాధారణ కార్పొరేట్ ప్రయోజ నాలకు వినియోగించాలని నిర్ణయిం చింది. ప్రస్తుతం కంపెనీ ప్రమోటర్లుగా సునీలన కటారియా, అరుణ్ కటారియా, అనుప్ కటారి యా



ఉన్నారు. కటారియా ఇండస్ట్రీస్ ఐపిఒ మొత్తం 393.87 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 274.61 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీలో ఐపిఒలో 970.17 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోటా 171.04 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఈ క్రమంలో ఐపిఒ లో కంపెనీ లాట్ పరిమాణాన్ని 1200 షేర్లు గా ఉంచింది. దీంతో రిటైల్ ఇన్వెస్టర్లు పాల్గొనేందుకు కనీసం రూ.1,15,200 ఇన్వెస్ట్ చేయాల్సి వచ్చింది.

## బడ్జెట్‌తో లాభపడ్డ, నష్టపోయిన కంపెనీలివే..

**ముంబై, జులై 24:** బడ్జెట్ రోజున దేశీయ స్టాక్ మార్కెట్ల లో భారీ హెచ్చుతగ్గులు భారతీయ బిలియనీర్ల సంపద పై కూడా ప్రభావం చూపాయి. సెన్సెక్స్ లిస్టెడ్ కంపెనీల్లో లార్సెన్ అండ్ టూబ్రో, బజాజ్ ఫైనాన్స్, పవర్ గ్రిడ్‌కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బజాజ్ ఫిన్ సర్వ్ వంటి షేర్లు బడ్జెట్ రోజున నష్టపోయాయి. మార్కెట్లలో లాభపడిన షేర్ల యజమానులపై కాసుల పంట కురియగా, నష్టపోయిన స్టాక్స్ తమ యజమానుల విలువను తగ్గించాయి. బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం టాప్-10 బిలియనీర్లలో కేవలం ముగ్గురు మాత్రమే తమ సంపదలో క్షీణతను చూశారని వెల్లడైంది. ఈ క్రమంలో ముందుగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ సందప 1.10 బిలియన్ డాలర్లు తుడిచిపెట్టుకుపోయి అంబానీ విలువ 112 బిలియన్ డాలర్లకు తగ్గింది. ఇక నష్టాల్లో రెండవ స్థానంలో అజీమ్ ప్రేమ్‌జీ నిలిచారు. ఈయనకు చెందిన విప్రో షేర్లలో పతనం నికర విలువలో 123 మిలియన్ డాలర్ల పతనాన్ని కలిగించి 28.4 బిలియన్ డాలర్లకు చేరుకునేలా చేసింది. ఇక నష్టపోయిన వారిలో చివరి స్థానంలో కుమార మంగళం బిర్లా 200 మిలియన్ డాలర్ల సంపద కోల్పోయి 22.2 బిలియన్ డాలర్ల సందపతో మిగిలారు. ఇక నిర్మలమ్మ బడ్జెట్ ప్రధానంగా గౌతమ్ అదానీని సంతోషంలో ముంచేసిందని చెప్పుకోవచ్చు. అదానీ సందప 751 మిలియన్ డాలర్లు పెరిగి నికర విలువ 102 బిలియన్ డాలర్లకు చేరింది. అలాగే షాపూర్ మిస్త్రీ సంపద 219 మిలియన్‌డాలర్లు పెరిగి 40.50 బిలియన్ డాలర్లకు చేరుకుంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్‌కుచెందిన శివ్ నాడార్ బడ్జెట్ రోజున 409 మిలియన్ డాలర్లు సంపాదించి నికర విలువను 37.2 బిలియన్ డాలర్లకు పెంచుకున్నారు. జెఎస్‌డబ్ల్యూ స్టీల్ యజమాని సావిత్రి జిందాల్ సంపద 10.5 మిలియన్ డాలర్లు పెరిగి 33.7 బిలియన్ డాలర్లుగా మారింది. దిలీప్ షాంఘ్వీ నికర విలువ 264 మిలియన్ డాలర్లు పెరిగి 26.1 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇక డీమార్ట్ రిటైల్ స్టోర్ల అధినేత రాధాకిషన్ దమానీ సంపద బడ్జెట్ ఒక్కరోజు 234 మిలియన్ డాలర్లు పెరిగి 24 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇక లిస్టులో చివరిగా ఉన్న సునీల్ మిట్టల్ సందప స్వలనపంగా 4 మిలియన్ డాలర్లు మాత్రమే పెరగడంతో మొత్తం సంపద 23.2 డాలర్లకు చేరుకుంది.



## వడ్డీరేట్లు సవరించిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు



**ముంబై, జులై 24:** దేశీయ ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన ఖాతాదారులకు శుభవార్త చెప్పింది. రూ.3 కోట్ల కంటే తక్కువ మొత్తం గత ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 20 బేసిస్ పాయింట్ల మేర వడ్డీరేటును పెంచింది. పెరిగిన ఈ కొత్త వడ్డీరేట్లు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయని బ్యాంకు ఒక ప్రకటనలో తెలిపింది. పెంపు తర్వాత, సాధారణ పౌరులకు గరిష్టంగా 7.40 శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.90 శాతం గరిష్ట వడ్డీరేటు లభిస్తుంది. బ్యాంకు తన అధికారిక సైట్‌లో పేర్కొన్నదాని ప్రకారం, వడ్డీరేట్లు ఇలా ఉన్నాయి. 7 నుంచి 29 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3శాతం వడ్డీరేటు లభిస్తుంది. 30-45 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 3.50శాతం, 46 రోజుల నుంచి ఆరు నెలలలోపు ఎఫ్‌డిలపై 4.50శాతం, ఒక సంవత్సరం-15 నెలలలోపు 6.60శాతం, 15 నెలల నుంచి 18 నెలలలోపు 7.10శాతం వడ్డీరేటు లభిస్తుంది. 18 నెలలనుంచి 21 నెలలకు 7.25 శాతం, 21 నెలల నుంచి రెండు యేళ్ల పదకొండు నెలలలోపు 7శాతం వడ్డీరేటు లభిస్తుంది. అయితే సీనియర్ సిటిజన్లకు మరింత ఎక్కువ వడ్డీ ఉంది.

## డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహకాలు తగ్గింపు

**న్యూఢిల్లీ, జులై 24:** రూపే డెబిట్ కార్డులు, యుపిఐ ద్వారా చేసే డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహానికి బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించారు. ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌లో ప్రతిపాదించిన రూ.3,500 కోట్లతో పోలిస్తే ఇటీవల ప్రవేశపెట్టిన పూర్తికాల బడ్జెట్‌లో కేటాయింపులను రూ.1,441 కోట్లకు తగ్గిస్తున్నట్లు చెప్పారు. గత యేడాది బడ్జెట్‌లో రూపే డెబిట్ కార్డులు, తక్కువ మొత్తంలో జరిగే బిహెచ్‌ఐఎం-యుపిఐ లావాదేవీలను ప్రోత్సహించేందుకు యూనియన్ రూ.2,485 కోట్లకు కేటాయించారు. ఫిబ్రవరి, 2024లో విడుదల చేసిన మధ్యంతర బడ్జెట్‌లోనూ ఇందు కోసం రూ.3,500 కోట్లను ప్రతిపాదించారు. కానీ తాజా కేంద్ర పద్దుల లెక్కల్లో మాత్రం ఈ ప్రోత్సాహకాలను రూ.1,441 కోట్లకు తగ్గించారు. బడ్జెట్‌లో కేంద్రం విడుదల చేసే డిజిటల్ పేమెంట్ ప్రోత్సాహక నిధులు ఫిన్‌టెక్, బ్యాంకింగ్ పరిశ్రమపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే కొన్ని థర్డ్‌పార్టీ పేమెంట్ యాప్‌లు ఈ విభాగంలో ఆధిపత్యం సాగిస్తున్నాయని ఆర్‌బిఐ హెచ్చరించింది. ఆ సంస్థలు అందించే సేవల్లో ఏదైనా అంతరాయం ఏర్పడినప్పుడు వినియోగదారులు ఇబ్బందులుపడాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. భారతీయ వ్యాపార లావాదేవీలు 69 శాతం డిజిటల్ చెల్లింపుల ద్వారానే జరుగుతున్నట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయి. పాన్ షాపులు, పండ్లు, పూల విక్రయ



దారులు, ఫుడ్ స్టాల్స్, కిరాణా దుకాణాలు వంటి వీధి వ్యాపారులు కూడా డిజిటల్ పేమెంట్స్ మీద ఆసక్తి చూపుతున్నారు. రాబోయే రోజుల్లో డిజిటల్ లావాదేవీలు మరింత పెరుగుతాయని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

## చమురు దిగుమతికి అమెరికా ఓకే!

**న్యూఢిల్లీ, జులై 24:** వెనిజువెలా నుంచి ముడిచమురు దిగుమతికి దేశీయ అతిపెద్ద చమురుశుద్ధి సంస్థ 'రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్'కు మార్గం సుగమమైనట్లు తెలిసింది. అందుకు అమెరికా అనుమతించినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఓ కీలక వ్యక్తి వెల్లడించారు. ఆ దేశం నుంచి చమురు దిగుమతిపై అగ్రరాజ్యం ఆంక్షలు విధించిన విషయం విదితమే. అనుమతి లభించినట్లు ఇటు



రిలయన్స్ గానీ, అటు అమెరికా గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. గత యేడాది వెనిజువెలా నుంచి భారత్ దిగుమతి చేసుకున్న చమురులో 90శాతం వాటా రిలయన్స్‌దే కావడం విశేషం. అమెరికా తాత్కాలికంగా ఆంక్షలు ఎత్తివేయడంతో భారత్ మళ్లీ అక్కడి నుంచి దిగుమతులు పునరుద్ధరించింది. అధ్యక్షుడు నికోలస్ మదురో, ప్రతిపక్షాల మధ్య నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఒప్పందం కుదరటంతో అమెరికా ఆంక్షలు ఎత్తివేసింది. కానీ, దీన్ని అమలు చేయడంలో విఫలమవడంతో ఏప్రిల్‌లో తిరిగి విధించింది. అప్పటి నుంచి రిలయన్స్ సహా కొన్ని చమురు సంస్థలు చమురు దిగుమతి కోసం అమెరికా ట్రేజరీ విభాగానికి దరఖాస్తు చేసుకున్నాయి. వీటిలో ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జిసి అనుబంధ కంపెనీ ఓఎన్‌జిసి విదేశ్ కూడా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14